بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 9

సంచిక : 19-20

వార్షిక చందా 600/-రూ॥

09-16 మే 2024 క్రీ, శ. 09-16 హిజ్రత్ 1403 హి, శ.

29 షవ్వాల్ - 07 జుల్ ఖాయిద 1445 హి,ఖ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَعَدَ اللّٰہُ الَّذِیۡنَ اٰمَنُوۡا مِنۡکُمۡ وَعَمِلُوا الصّٰلِحٰتِ لَیَسۡتَخۡلِفَنَّہُمۡ فِی الۡاَرۡضِ کَمَا اسۡتَخۡلَفَ الَّذِیۡنَ مِنۡ قَبۡلِہِمۡ

**అనువాదం:** మీలో విశ్వాసమును అవలంభించి సత్కర్మలు చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృడ వాగ్దానము చేసియున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధికారులుగా (ఖలీఫా) చేసినట్లు వారికి తప్పక భూమిపై అతడు ఉత్తరాధికారులుగా చేయును.

**( అన్నూర్: 56)**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*


اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ۔

**ప్రపంచములో శాంతిని నెలకొల్పు కార్యక్రమములు కేవలం ఖిలాఫత్ వ్యవస్థతో ముడిపడి ఉండడం వలనే పూర్తిగా వించబడుతాయి.**

**ఉపదేశము: హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్.**

**“ నేను మీకు చేయుమరొక హితబోధ ఏమిటనగా, అహ్మదియ్య ఖిలాఫత్ యొక్క శుభప్రదమైన వ్యవస్థతో ఎల్లప్పుడు అనుసంధానమై ఉండండి!. విధేయత భరితమైన అనుబంధాన్ని కొనసాగించండి!. ఎందుకనగా ఇస్లాంను పునరుద్ధరించు కార్యక్రమము మరియు ప్రపంచములో శాంతిని నెలకొల్పు కార్యక్రమములు కేవలం ఖిలాఫత్ వ్యవస్థతో ముడిపడి ఉండడం వలనే పూర్తిగావించబడుతాయి. అందువలనే ఈ శుభప్రదమైన అనుగ్రహమును ఎల్లప్పుడు గౌరవించుము. అదే విధముగా మీరు మరియు మీ రాబోవు తరాలు ఎల్లప్పుడు ఖిలాఫత్ యొక్క మార్గదర్శకములు మరియు సూచనల మేరకు నడుచుకుంటామనే నమ్మకాన్ని కల్గించవలెను.”**

**(జల్సా సాలాన హిండోరస్ 2020 ను పురస్కరించుకొని హుజూర్ అన్వర్ గారి సందేశము. సేకరణ: బదర్ వార పత్రిక 18 ఫిబ్రవరి 2021 పేజి 13)**





జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం

وَعَدَ اللّٰهُ الَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَعَمِلُوا الصّٰلِحٰتِ لَيَسْتَخْلِفَنَّهُمْ فِي الْاَرْضِ كَمَا اسْتَخْلَفَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۪ وَلَيُمَكِّنَنَّ لَهُمْ دِيْنَهُمُ الَّذِي ارْتَضٰى لَهُمْ وَلَيُبَدِّلَنَّهُمْ مِّنْ بَعْدِ خَوْفِهِمْ اَمْنًا ؕ يَعْبُدُوْنَنِيْ لَا يُشْرِكُوْنَ بِيْ شَيْـًٔا ؕ وَمَنْ كَفَرَ بَعْدَ ذٰلِكَ فَاُولٰٓئِكَ هُمُ الْفٰسِقُوْنَ ۝ وَاَقِيْمُوا الصَّلٰوةَ وَاٰتُوا الزَّكٰوةَ وَاَطِيْعُوا الرَّسُوْلَ لَعَلَّكُمْ تُرْحَمُوْنَ ۝

ఈ సూక్తుల అనువాదం ఈ విధముగా గలదు. అనగా మీలో విశ్వాసమునవలంభించి సత్కర్మలు చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృడ వాగ్దానము చేసియున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధికారులుగా (ఖలీఫా) చేసినట్లు వారిని తప్పక భూమిపై అతడు ఉత్తరాధికారులుగా చేయును. వారి కొరకు అల్లాహ్ వారి ధర్మముగా ఎన్నుకొనిన దానికి తప్పక వైభవము నొసంగెను. వారి భయస్థితి తరువాత తప్పక వారిని శాంతియుత స్థితిలో మార్చివేయును. వారు నన్ను ఆరాధింతురు. నాతో ఎవడిని భాగస్వామిగా చేయరు. దీని తరువాత కూడ ఎవడేని కృతఘ్నుత తెలిపినచో వీరే అవిధేయత తెలుపువారు. ప్రార్థన (నమాజ్)ను స్థాపించుము, దానము (జకాత్) చెల్లించుము. మీరు అనుగ్రహించుబడుటకు ప్రవక్తకు విధేయులగుము.

అల్లాహ్ తఆలా మిమ్ములను ఒక బహుమానముతో సత్కరించునని ఈ సూక్తులలో ఒక వాగ్దానము ప్రస్తావించబడెను. ఒకవేళ మీరు ఇలా ఉన్నచో అల్లాహ్ తాలా మీకు ఒక బహుమానమును అనుగ్రహించునని తెలుపడమైనది. ఖిలాఫతే ఆ బహుమానము. దాని ఫలితముగా మీకు వైభవము లభించును. భయస్థితి తరువాత శాంతియుత స్థితి కూడ ఏర్పడును. ఇదొక వాగ్దానము మాత్రమే. తప్పక ఇచ్చుననే భవిష్యవాణి కాదు. అవును ఇస్తానని అనక దీని నియమములను పాటించిన వారికి తప్పక ఇస్తానని సూచించెను. ఆ నియమములు ఏమిటి? అల్లాహ్ తఆలా ఇట్లనెను. వారు నన్ను ఆరాధింతురు. అన్యారాధన నుండి పూర్తిగా దూరముందురు. వారు ఆరాధన చేయనప్పుడు, పూర్తిగా అన్యారాధన నుండి దూరముండకపోయినచో వారీ వాగ్దానము నుండి సంపూర్ణ రీతిలో లబ్ది పొంద లేరు. ఖిలాఫత్ ఉన్నప్పటికి వారు ఖిలాఫత్ నుండి ఎలాంటి ప్రయోజనమును పొందలేరు. నియమములు పాటించనివారు, నిబంధనలను పాటించనివారు కూడ ప్రయోజనంను పొందలేరు. చివరి కాలములో ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్ ఏర్పడునని పవిత్ర ఖుర్ఆన్ ద్వారా కూడ స్పష్టమగును. ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్ ఏర్పడునని హదీసుల ద్వారా కూడ తెలియును. ఇది శాశ్వత ఖిలాఫత్. నా తరువాత ఖిలాఫత్ ఏర్పడును, అది శాశ్వతముగా వుండునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ చాలా స్పష్టముగా తెలియజేసిరి. కాని ఖిలాఫత్ వాగ్దానము నుండి లబ్ది పొందుటకు, ఈ బహుమానము నుండి భాగ్యము పొందుటకు తమ పరిస్థితులను మార్చుకోవాలని అల్లాహ్ తఆలా వెంటనే సూచించెను. కేవలం ముస్లిం అనబడుట, బాహ్యముగా విశ్వాసమును ప్రకటించుట ఖిలాఫత్ బహుమానమును పొందుటకు అర్హత కాదు. ఆరాధన హక్కు చెల్లించుటకు, అన్యారాధన నుండి దూరముండుటకు నమాజ్ సలుపుము, జకాత్ చెల్లించుము, ప్రవక్తకు విధేయులైనప్పుడే మీరు అల్లాహ్ తఆలా కరుణను పొందగలరని అల్లాహ్ తఆలా బోధించెను.

ప్రవక్త విధేయత గురించి మరో విషయమును కూడ గుర్తుంచు కోవలెను. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను నియమించిన అధికారి విధేయత వహించిన వ్యక్తి నా విధేయత వహించెను. నేను నియమించిన అధికారి అవిధేయత వహించిన వ్యక్తి నా అవిధేయత వహించెను. ఖిలాఫత్ వ్యవస్థ వలన ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నియమించిన అతి పెద్ద అధికారి ఖలీఫాయే అగును. కావున ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల విధేయత చూపినట్లుగానే ఖిలాఫత్ పట్ల కూడ విధేయత చూపవలెను. కాని ఇక్కడ ప్రపంచపు నాయకుల సహాయముతో బలవంతముగా ఇతరులనుండి లాగుకొని ఏర్పడిన ఖిలాఫత్‌కు ఇది వర్తించదు. ప్రవక్తృత్వ విధానములో ఏర్పడిన ఖిలాఫత్ చర్చయే ఇచట గలదు. మసీహ్ మౌవూద్ అవతరించిన తరువాతయే ఈ ఖిలాఫత్ ఏర్పడునని ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో స్పష్టముగా తెలియజేయడం జరిగింది. వారి నుండే ఖిలాఫత్ పరంపర ప్రారంభము కావలసి ఉండెను. ఎందుకనగా వారు కాతముల్ ఖుల్ఫా. మసీహ్ మౌవూద్ మరియు ఖిలాఫత్ యుద్ధాలు చేయరు. దౌర్జన్యం చేయరు. నమాజ్‌లను సల్పుమని సూచించును. ధార్మిక వ్యాప్తి కొరకు దేవుని దాసుల హక్కులను చెల్లించటకు జకాత్‌తో పాటు ఇతర ఆర్థిక త్యాగాలను చేయుమని సూచించును. ఇటువంటి ఖిలాఫత్ నేడు అహ్మదియ్య జమాఅత్‌లో మాత్రమే కొనసాగుచున్నది.

### విషయ సూచిక


| | |
|---|---|
| సంపాదకీయం. | 02 |
| జుమా ప్రసంగం . | 03 |
| హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఉపన్యాసములు మరియు ప్రసంగాల నుండి ప్రయోజనాన్ని పొందు ప్రాధాన్యత మరియు శుభములు. | 10 |
| ఖిలాఫత్‌తో ఎందుకు ముడిబడి ఉండాలి?. | 14 |
| పవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్‌తోనే ముస్లిముల ఐక్యత, ప్రపంచ శాంతి స్థాపన సాధ్యమగును. | 15 |
| ఖిలాఫత్ వ్యవస్థ పట్ల విధేయత, దాని శుభములు . | 20 |


ప్రవక్తపట్ల విధేయత చూపడంలో గల ఉద్దేశం అందరిని ఒకే త్రాటిలో సమకూర్చడం. ఈ లక్ష్యము కూడ ఖిలాఫత్ లేకుండా పూర్తి కాజాలదు. ఇతర ముసల్మానులు నమాజ్‌లు సల్పుతుంటారు. కాని వారిలో ఐక్యమత్యం లేకపోవడం వలన వారి హృదయాలు ఇతరుల పట్ల పగిలిపోయి ఉన్నవి. ఒకే సిద్ధాంతమును కల్గి ఉన్నప్పటికి కూడ చిన్న చిన్న విషయాలలో విభేదాలు ఏర్పర్చుకున్నారు. ఉలమాలు గద్దెలను స్వాధీనపర్చుకోవడం కోసం, వారి స్వప్రయోజనాలను పొందడం కోసం ...పరస్పరం తగాదపడుతుంటారు. ఈ పరిస్థితియే వారిని అనుసరించే వారిలో నెలకొంటుంది. ఎందుకనగా వీరే స్వయముగా భ్రష్టులైపోయారు.

.... హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో ఎవరో ఒకరు ఇట్లడిగిరి. ఖలీఫా ఎందుకు ఏర్పడతారు, ఉద్దేశమేమిటి? హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇచ్చిన సమాధానము సదా మన ముందుండవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంస్కరణ అని సమాధాన మిచ్చిరి. ఈ లక్ష్యమును గూర్చి వివరిస్తూ మరల వారిట్లు తెల్పిరి: ఆదమ్ నుండి మానవ పరంపర ప్రారంభమైనది. కొత్త కాలనికి వారి ఆచరణాత్మక స్థితి బలహీన పడినప్పుడు మానవుడు తన జీవిత లక్ష్యపు ఉద్దేశమును, దైవ గ్రంథలక్ష్యమును విస్మరించి సన్మార్గమును వీడినందున అల్లాహ్ తాలా తన అనుగ్రహమును కురిపిస్తూ అవతారుల పరంపరను కొనసాగించి వారికి సన్మార్గమును చూపుతూ అంధాకారము నుండి దూరం చేసెను. మరల వారిట్లు తెల్పిరి: వైభవపోతమైన గొప్పదనపు కిరణాలను ప్రదర్శించెను. ఒక జ్యోతి వలే ప్రపంచములో విజ్ఞానంను మరల స్థిరపర్చేను. విశ్వాసమును తేజస్సుతో కూడిన విశ్వాసముగా మార్చెను. మొత్తానికి అల్లాహ్ తఆలా పద్ధతి ఈ విధముగనే కొనసాగుచున్నది. ఒక కాలము గడిచిన తరువాత గత ప్రవక్త బోధనను ప్రజలు మరచిపోయినప్పుడు సన్మార్గము, విశ్వాస సామాగ్రి, విజ్ఞాన కాంతిని ప్రజలు కోల్పోతారు. ప్రపంచములో అంధకారము, దుర్మార్గము, నేరము, పాపములు రాజ్యమేలినప్పుడు అల్లాహ్ తఆలా లక్షణములు ఉప్పొంగును. ఒక మహా గొప్ప వ్యక్తిచే క్రొత్తగా ప్రపంచములో అల్లాహ్ తఆలా విజ్ఞానమును స్థాపించి దైవ ఉనికి పట్ల స్పష్టమైన వేలాది సాక్ష్యములు సంకేతముల రూపంలో చూపబడును. కనుమరుగైన విజ్ఞానం, తప్పిపోయిన ధార్మికత, పవిత్రతను మరల ప్రపంచములో స్థిరపర్చును. ముస్లిమేతరులతో పాటు ముస్లిములలో కూడ విశ్వాసము అంతమైనది, ధార్మికత అంతమైనది. అందుకే ఈ కాలములో ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము ఖాతముల్ ఖులఫాను పంపెను. వారు దానిని స్థిరపర్చిరి. మరల వారిట్లు తెల్పిరి: ఒక గొప్ప విప్లవం సంభవించును. ఆ దైవ సాంప్రదాయం ప్రకారమే ఈ పరంపర ప్రారంభమైనది. ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలి.

దైవ ఉనికి గొప్ప నిదర్శనములు చూపుటకు, దైవ ఏకత్వమును మరల స్థాపించుటకు, సద్గుణములను నూతనంగా ఏర్పాటు చేయుటకు అల్లాహ్ తఆలా ప్రాచీన పద్ధతి ప్రకారము మన సంస్థ ఏర్పాటు చేయబడెను. ముస్లిములలోని అధికుల ఆచరణ స్థితి చేడిపోయినట్లు, సమాధులను పూజించుచున్నట్లు, అన్యారాధన, దురాచారములలో నిమగ్నమైనట్లు మనము చూస్తున్నాము. నేరములు, పాపములు సాధారణమైపోయినవి. **(23వ పేజిలో చదువుము)**

# జుమా ప్రసంగము

ఉహద్ యుద్ధం ఆధారముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర గురించి ప్రస్తావించబడింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలలో శత్రువులకు అత్యంత సమీపంలో ఉన్నారు. హుజూర్ (స) పక్కన 15 మంది వ్యక్తులు స్థిరంగా ఉన్నారు. మరొక కథనంలో ఇలా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద 11 మంది ఇతర అనుచరులతో పాటు తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి ఉన్నారు.

ఉహుద్ యుద్ధం రోజున, హజ్రత్ జుబైర్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు స్థిరంగా ఉండిపోయారని మరియు ఆ సమయంలో వారు రజి హుజూర్ (స)తో తన మరణంపు బైఅత్ చేసారని అల్లామా జిమాఖ్షారీ యొక్క పుస్తకం ఖాసాయిసే -అష్రాలో వ్రాయబడింది.

సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధంలో ఒంటిరిగా తళతళాడుతున్న ఖడ్గాల మధ్యలో నిలబడి ఉన్నా కూడ నేను ముహమ్మద్‌ను, నేను దేవుని ప్రవక్తను, అబ్దుల్ ముత్తలిబ్ వారసుడిని అని ప్రకటించుకున్నారు. కాని మరొకవైపు చూసినచో మీ యేసు గజగజ వణుకుతూ తమ శిష్యులతోనే తమ బోధనలకు విరుద్ధముగా నేనే యేసు మసీహ్ అని ఎవరికి చెప్పకండి అని అంటారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధంలో నిత్యం మారుతున్న పరిస్థితులను నిశితంగా గమనిస్తూ ఉండేవారు. వారు (స) తన చెదరగొట్టబడిన, బలహీనమైన సైన్యాన్ని ఏకం చేసి తమ కన్న నాలుగు రెట్లు పెద్ద సైన్యాన్ని ఎదుర్కొని తన సైన్యాన్ని రక్షించగలిగారు. అంతేగాకా ముస్లిం సైన్యాన్ని పూర్తిగా అణిచివేసేందుకు శత్రువు యొక్క దుష్ట ఉద్దేశాలను నెరవేర్చకుండా నిరోధించగలిగారు.

ఈ యుద్ధంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ధరించిన శిరస్త్రాణం కూడా విరిగిపోయింది మరియు శత్రువుల నుండి నిరంతర దాడుల కారణంగా హుజూర్ (స) ముఖానికి గాయాలు అయినాయి మరియు చర్మంపై కోతలు పడ్డాయి. హుజూర్ (స) శుభప్రదమైన ముఖంపై దాడి చేసిన వ్యక్తులలో ఒకరు అబ్దుల్లా బిన్ షహబ్ జుహ్రీ కూడ ఉన్నాడు. అతడు తరువాత ఇస్లాం స్వీకరించాడు.

ప్రస్తుతం నేను మరణించిన కొంతమంది సభ్యుల గురించి ప్రస్తావించాలను కుంటున్నాను. మొదటి ప్రస్తావన పాలస్తీనాకు చెందిన గౌరవనీయమైన అబూ హిల్మీ ముహమ్మద్ ఉకాషా సాహిబ్ గారిది. వీరు "కొన్ని రోజుల క్రితం, గాజాలో క్రూరంగా అమరుడయ్యారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఫూన్. తదుపరి ప్రస్తావన ఘట్యాలియన్‌కు చెందిన హబీబ్ ఉల్లా ఖలోన్ సాహిబ్ భార్య నాసిమ్ అక్తర్ సాహిబా గారిది. ఆమె ఇటీవల మరణించింది. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఫూన్.

తదుపరి ప్రస్తావన బషీరాబాద్ రాష్ట్రానికి చెందిన రషీద్ అహ్మద్ జమీర్ సాహిబ్ భార్య అయినా ముబారక బేగం సాహిబా గారిది. వారు కూడ కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఫూన్.

**"సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 12 జనవరి 2024 ( 12 సులహ్ 1403) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టెలిఫోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం" ను (అల్ ఫజల్ ఇంటర్నేషనల్ లండన్ పత్రిక సౌజన్యంతో బదర్ పత్రిక ప్రచురిస్తుంది.)**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

ఉహద్ యుద్ధం ఆధారముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత చరిత్ర గురించి ప్రస్తావించబడింది. మరిన్ని వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలలో శత్రువులకు అత్యంత సమీపంలో ఉన్నారు. హుజూర్ (స) పక్కన 15 మంది వ్యక్తులు స్థిరంగా ఉన్నారు. వీరిలో 8 మంది ముహాజిర్లు. హజ్రత్ అబూ బకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ తల్హా రజి, హజ్రత్ జుబైర్ రజి, హజ్రత్ 'అబ్దుర్-రహ్మాన్ బిన్ 'ఔఫ్ రజి, హజ్రత్ సాద్ బిన్ అబీ వక్కాస్ రజి మరియు హజ్రత్ అబూ ఉబైదా బిన్ జర్రాహ్ రజి. అన్సార్‌లకు చెందిన వారు 7గురు. హజ్రత్ హుబాబ్ బిన్ ముంజిర్ రజి, అబూ దుజానా రజి, అసిమ్ బిన్ సాబిత్ రజి, హరిత్ బిన్ సిమా రజి , సహల్ బిన్ హునైఫా రజి మరియు సాద్ బిన్ ముఆజ్ రజి లు. మరికొందరు మాత్రం సాద్ బిన్ ఉబాదహ్ రజి అని మరియు వారిలో ముహమ్మద్ బిన్ మస్లమ రజి కూడా ఉన్నారని అభిప్రాయపడ్డారు. మరికొందరు మాత్రం హుజూర్ సల్లల్లాహు అలైహివ సల్లం ముందు 30 మంది వ్యక్తులు స్థిరంగా ఉన్నారని పేర్కొన్నారు. వారిలో ప్రతి ఒక్కరు "నా ముఖం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముఖానికి ఎదురుగా ఉన్నదని, మరియు నా ప్రాణాలు హుజూర్ (స) ప్రాణాలకు ఎదురుగా ఉన్నాయని, హుజూర్ (స) శాంతియుతముగా ఉండాలి "అని అన్నారు. ' **(సుబులుల్-హుదా వ-ర్రషద్, సంపుటి. 4, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్, పేజీలు. 196-197)** హుజూర్ (స) కొరకు మేము అంకితం. హుజూర్ (స) శాంతియుతముగా ఉండాలి. మా ప్రాణాలే అర్పించబడాలి.

మరొక కథనంలో ఇలా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద 11 మంది ఇతర అనుచరులతో పాటు తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి ఉన్నారు. మరొక కథనంలో, విగ్రహారాధకులు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను చుట్టుముట్టినప్పుడు, హుజూర్ (స) చుట్టూ ఏడుగురు అన్సారీ సహచరులు మరియు ఒక ఖురైషీ సహచరుడు ఉన్నట్లు నమోదు చేయబడింది. మరొక కథనంలో, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం 9 మంది అనుచరుల మధ్య ఒంటరిగా ఉన్నారని నమోదు చేయబడింది. అన్సార్ల నుండి ఏడుగురు, ఖురైషుల నుండి ఇద్దరు మరియు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పదవవారు. **(సుబులుల్-హుదా వర్రషద్, సంపుటి. 4, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బెహ్రూత్ పేజీలు. 202-203)**

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తోడుగా స్థిరముగా ఉన్నటు వంటి అనుచరులు రిజ్వానుల్లాహి అజ్మాయీనీయుల సంఖ్య ఒక్కొక్క కథనములో ఒక్కొక్క విధముగా ఉన్నది. రీసెర్చ్ సెల్ అందించిన నోట్‌లో 30 మంది సహచరులు ఉన్నారని ప్రస్తావించబడింది. దీనిని ఎలా అర్థం చేసుకోవచ్చు అని అంటే, సహచరుల సంఖ్య సమయానుకూలంగా మారుతూ ఉండవచ్చును. 15 మందిని చూసిన వ్యక్తి, 15 మంది అని పేర్కొన్నారు. అలా ఎవరు ఎంత మందిని చూశారో అంత మందిని గూర్చి పేర్కొన్నారు. దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఉన్న చోటుకు సహచరులు వచ్చి పోతూ ఉండవచ్చును. ఆ కారణం వలన సంఖ్యలో తేడాను కలిగి ఉండవచ్చు.

ఏది ఏమైనప్పటికీ, ఇది సరైనదనిపిస్తుంది, ఎందుకంటే మునుపటి ఉపన్యాసాలలో పేర్కొన్న కొన్ని వివరాలలో – సహచరులు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సమీపంనకు వచ్చేవారు. కానీ శత్రువుల దాడుల వలన వారి వరుస క్రమాలు విచ్ఛిన్నం చేయబడేవి. తత్ఫలితంగా, వారు చెదిరిపోయేవారు. మరల వారు ఏకీకృతం అయ్యేవారు.

ఏది ఏమైనప్పటికీ, సహచరులు నిరంతరం తమ దృఢత్వాన్ని ప్రదర్శించారు మరియు వారిలో ఎవరూ మరణానికి భయపడలేదు. ఉహద్ యుద్ధం రోజున, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు చెందిన ఒక బృందంతో తమ ప్రాణాలను త్యాగం చేస్తామని ప్రమాణం తీసుకున్నట్లు కూడా ప్రస్తావించబడింది. ముస్లింలు తాత్కాలికముగా ఓటమిని చవిచూసినప్పుడు, వారు దృఢంగా ఉంటూ, తమ ప్రాణాలను అడ్డువేసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను రక్షించడం ప్రారంభించారు. ఈ క్రమంలో వారిలో కొందరు అమరులయ్యారు.

ఆ రోజు, ఎనిమిది మంది వ్యక్తులు తమ ప్రాణాలను త్యాగం చేయడానికి సిద్ధంగా ఉంటామని హుజూర్ (స) గారి శుభప్రదమైన హస్తాలపై బైఅత్ చేశారు. ఈ ప్రమాణం చేసిన అదృష్టవంతుల పేర్లు ఈ క్రింద పేర్కొనబడ్డాయి: హజ్రత్ అబూ బకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ అలీ రజి, హజ్రత్ తల్హా రజి, హజ్రత్ జుబైర్ రజి, హజ్రత్ సఅద్ రజి, హజ్రత్ సహల్ బిన్ హునైఫా రజి, హజ్రత్ అబూ దుజనా రజి, హజ్రత్ హారిస్ బిన్ సిమ్మహ్ రజి, హజ్రత్ ఖుబాబ్ బిన్ ముంజిర్ రజి, మరియు బిన్ హజ్రత్ ఆసిమ్ రజి . ఈ సహచరులెవరూ యుద్ధంలో వీరమరణం పొందలేదు. **(అసాబా, భాగం 3, పేజి. 431, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా,బేరూత్ 1995) ( సుబులుల్-హుదా వా అల్-రషద్, సంపుటి 4, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బేహరూత్, పేజీలు. 198)**

ఉహుద్ యుద్ధం రోజున, హజ్రత్ జుబైర్ రజి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు స్థిరంగా ఉండిపోయారని మరియు ఆ సమయంలో వారు రజి హుజూర్ (స)తో తన మరణంపు బైఅత్ చేసారని అల్లామా జిమాఖ్షరీ యొక్క పుస్తకం ఖాసాయిసే –అష్రాలో వ్రాయబడింది. అనగా హుజూర్ (స) రక్షించడానికి తన ప్రాణాలను అర్పిస్తాము కాని హుజూర్ (స)ను విడిచి పెట్టమని అతను వాగ్దానం చేసాడు. **(సిరత్ అల్-హలబియా, సంపుటి 2, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బేహరూత్ పేజి. 321)**

సహచరుల దృఢత్వం మరియు అభిమానంను గురించి, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ తన పుస్తకం సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఇలా వ్రాశారు:

"ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టూ గుమిగూడిన సహచరులు ప్రదర్శించిన శౌర్య విన్యాసాలకు చరిత్ర అలాంటి వాటికి ఉదాహరణలను తీసుకరాలేక పోయింది. ఈ వ్యక్తులు మిరుగుడు పురుగుల వలే హుజూర్ (స) చుట్టూ తిరుగుతుండేవారు. హుజూర్ (స) కోసత నిరంతరం తమ ప్రాణాలను పణంగా పెట్టేవారు. సహచరులు ప్రతి దాడిని తమపైకి తీసుకునేవారు. అలా హుజూర్ (స) రక్షించడంతో పాటు వారు శత్రువులపై కూడ దాడి చేసేవారు. **(సీరత్ ఖాతమున్నబియ్యీన్, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి. ఎం.ఏ పుట 495)**

మరల వారు ఇలా వ్రాసారు: "అయితే ఈ కొద్దిమందిఅభిమానులు ఎంత సమయం వరకు ఆ భారీ సైన్యాన్ని ఎదుర్కొగలరు. ఇది భయంకరమైన అలలతో అన్ని వైపుల నుండి క్షణ క్షణం ముందుకు దూసుకుపోతుంది. శత్రువులు చేసే ప్రతి దాడికి ముస్లింలు పక్క నుండి పక్కకు ఊగిపోసాగారు. కానీ దాని బలం కొంత తగ్గిన వెంటనే, ఈ నిస్సహాయ ముస్లింలు తమ ప్రియమైన ప్రవక్త (స) చుట్టూ చేరి పోరాడుతూ ఉండేవారు. కొన్నిసార్లు, దాడి చాలా తీవ్రముగా ఉండేది. ఫలితముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటరిగా మిగిలిపోయేవారు. ఒకానొక సమయంలో హుజూర్ (స) చుట్టూ కేవలం పన్నెండు మంది మాత్రమే నిలబడి ఉన్నారు. మరొక సందర్భములో హుజూర్ (స) దగ్గర ఇద్దరు వ్యక్తులు మాత్రమే నిలబడి ఉన్నారు. అట్టి అభిమానులలో హజ్రత్ అబూ బకర్ రజి, అలీ రజి, తల్హా రజి, జుబైర్ రజి, సాద్ బిన్ వకాస్ రజి, అబూ దుజానా అన్సారీ రజి, సాద్ బిన్ ముఆజ్ రజి మరియు తల్హా అన్సారీ రజి పేర్లు నమోదు చేయబడ్డాయి. **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 495-496)** ఈ ఆధారం ద్వారా హుజూర్ (స) చుట్టు ప్రక్కల అనుచరులు ఉండే సంఖ్యాను గూర్చి స్పష్టముగా తెలుస్తుంది. వివిధ కథనాలలో వివిధముగా ఉన్నాయి. నేను ముందుగా తెల్పినట్లు దాడుల తీవ్రత వలన తక్కువగా మరియు ఎక్కువగా ఉండేవారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై క్రైస్తవులు మోపిన ఆరోపణకు సమాధానమిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. " అబద్ధం ఆడడం, అసత్యం పలకడంను హుజూర్ (స) ధర్మబద్ధమైనదిగా ప్రకటించారని క్రైస్తవులు ఆరోపణలు చేస్తూంటారు. హుజూర్ (అ) ఇలా తెలిపారు. మన ప్రియతమ నాయకుడు, పవిత్ర ప్రవక్త గారి బోధనలు ఒక అద్భుతమైన ఆదర్శప్రాయమైన బోధనలని ఇక్కడ నిరూపించబడుతున్నాయి. అవి ఏమనగా, ఏ అస్పష్ట భాషను మీ యేసు తల్లి పాలను త్రాగినట్లుగా తన జీవితాంతం ఉపయోగిస్తు వచ్చాడో అట్టి భాష నుండి కూడ దూరం ఉండాలని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. ఈ అస్పష్ట భాష (తౌరియా) అనగా నోటితో ఒక ఉద్దేశంను వ్యక్తపర్చుతూ మనస్సులో మరొక ఉద్దేశాన్ని కల్గి యుండడం. లేదా ద్వంద్వ భావాలను వ్యక్తపర్చు భాష. (ఎదుటివారికి అర్థం కాని, త్రప్పుద్రోవ పట్టించు భాష) ఈ భాషను గూర్చి ఇంకా విడమర్చుతూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తౌరియా అనే పద అర్థాన్ని ఇలా విపులీకరించారు. పదం యొక్క నిఘంటవు అర్థంను నేను మీకు తెలిపాను. వివరణ ఇలా గలదు. "ఆపద సమయంలో, భయంతో ఉన్నప్పుడు లేదా మరేదైనా కారణంతో ఒక రహస్యాన్ని దాచాలనే ఉద్దేశ్యంతో ఒక విషయాన్ని సులువుగా అర్థం కాకుండా , తెలివైన వ్యక్తియే దానిని అర్థం చేసుకునే విధంగా తో మరియు అలాంటి మూర్ఖుడు దానిని అర్థం చేసుకోకుండా ఉదాహరణల రూపంలో చెప్పడం. అనగా అబద్ధం చెప్పకుండా తెలివిగా మాట్లాడడం. కానీ దాని విభిన్న అర్థాలను తెలివైన వ్యక్తి విషయం యొక్క వాస్తవాన్ని అర్థం చేసుకునే విధముగా మరియు తెలివిలేని వ్యక్తి దానిని అర్థం చేసుకోలేని విధముగా మాట్లాడడం. బదులుగా, అతని దృష్టి మరోకవైపు మళ్ళించబడడం. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. ఇలాంటి విధానపు సంభాషణలు అత్యున్నత స్థాయి ధార్మికతకు విరుద్ధమని హదీసుల ద్వారా రుజువు చేయబడింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ అంశంపై వివరణాత్మకముగా బోధించారు. అందువలన, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలాంటి భాషను ఉపయోగించినట్లు ఎక్కడ నిరూపించబడలేదు. మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. సారాంశమేమనగా, క్రైస్తవులు ఎవరినైతే దేవుడిగా భావిస్తారో అతడే చిన్న చిన్న విషయాలలో వక్రీకరించే భాషను ఉచ్చరించేవాడు.

మొత్తానికి ఈ అంశంను గూర్చి వివరిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. సాధ్యమైనంత వరకు ఇలాంటి సంభాషణల దూరంగా ఉండమని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. తద్వారా మన మాట యొక్క ఉద్దేశ్యం దాని బాహ్య రూపంలో కూడా అబద్ధాన్ని పోలి ఉండకూడదు. అయితే సత్యసంధతలో ఇంత పట్టుదలను నిలబెట్టుకోలేని మీ యేసు' గురించి నేనేం చెప్పగలను?, ఏం వ్రాయగలను?. దైవత్వపు వాగ్దానం చేయు వ్యక్తి గర్జించే సింహంలా ఈ ప్రపంచంలోకి అడుగు పెట్టాలి కాని, తన జీవితాంతం అస్పష్టమైన భావజాలంతో సంభాషించే విధముగా రాకూడదు. అతని ప్రకటనలన్నీ అబద్ధాలను పోలిఉన్నాయి. దీని ద్వారా వారు సంపూర్ణ మానవులు కాదని నిరూపించ బడుతున్నది. సంపూర్ణ మానవులు మరణానికి భయపడకుండా శత్రువులకు ఎదురునిలిచి తనను తాను నిరూపించుపించు కుంటారు. వారు దేవునిపై పూర్తి విశ్వాసాన్ని కల్గియుంటారు. (మీరు దేవునిగా భావించే వ్యక్తి జీవితాంతం అస్పష్టమైన సంభాషణ విధానాన్ని అనుసరించాడు. నిజానికి దేవుడు మరొక విధముగా చెప్పదలచినచో దేవుని ప్రవక్తలు కూడ ఇలాంటి విధానాన్ని అనుసరించరు.) మరల ఇలా తెలిపారు. దేవునిపై విశ్వాసం కల్గియున్నవారు ఎలాంటి స్థితిలో కూడ పిరికితనంను ప్రదర్శించరు. ఇటువంటి బలహీన మనస్తత్వం గల యేసు యొక్క దీన స్థితి మరియు అసత్య రూపమైన తౌరియా పట్ల ఎవరైనా అభ్యంతరం వ్యక్తం చేస్తే మేము ఏమని సమాధానం ఇవ్వగలము?. అందుకు భిన్నముగా చూసినచో ప్రవక్తలందరి నాయకుడు సల్లల్లాహు అలైహి వసల్లం ఉహద్ యుద్ధంలో ఒంటరిగా తళతళాడుతున్న ఖడ్గాల మధ్యలో నిలబడి ఉన్నా కూడ నేను ముహమ్మద్‌ను, నేను దేవుని ప్రవక్తను, అబ్దుల్ ముత్తలిబ్ వారసుడిని అని ప్రకటించుకున్నారు. కాని మరొకవైపు చూసినచో మీ యేసు గజగజ వణుకుతూ తమ శిష్యులతోనే తమ బోధనలకు విరుద్ధముగా నేనే యేసు మసీహ్ అని ఎవరికి చెప్పకండి అని అంటారు. నిజానికి ఈ వాక్య ప్రకటన వలన ఎవరు కూడ వారిని హత్య చేయరు. ఇలాంటి స్థితిని చూసినచో నేను ఆశ్చర్యమనే సముద్రంలో మునిగిపోతాను. మరల ఇలా తెలిపారు. ఓ అల్లాహ్! వీరు కూడ ఒక ప్రవక్త అయినపట్టికి దైవ మార్గంలో వీరి ధైర్యస్థితి ఇదా? అని నేను ఆశ్చర్యపు నదిలో మునిగిపోతాను. **(నూరుల్ ఖురాన్ నంబర్ 2, రుహానీ ఖజాయిన్ సంపుటి 9,**

**పేజీలు. 405-407) ( ఉర్దూ దాయిరా మఆరిఫ్ నుండి తీసుకోబడింది. , వాల్యూం 9, పేజి 737, తౌరియా అనే పదం కింద)**

హ(జత్ ఈసా అలైహిస్సలాం విషయంలో హుజూర్ అలైహిస్సలాం (ప్రత్యారోపణ రూపంలో వ్యక్తపర్చిన ఆశ్చర్యం ఇది. అంతేగాని హ(జత్ ఈసా (అ) (ప్రవక్త కాదని హుజూర్ (అ) ఉద్దేశం ఏ మా(త్రం కాదు. వారు (అ) తెల్పునదేమనగా మీరుఆదర్శముగా చూపెడుతున్న (ప్రవక్త మరియు మీరు వారినే దేవుడని అంటున్నారు. మీ (గ్రంథాలలో వారిని గూర్చి ఈ విధముగా పేర్కొన్నారు. అలాంటిది మీరు మరల ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై వారు (స) అబద్ధము ఆడడం, పరికితనం చూపడం సబబే అని తెల్పినట్లుగా ఆరోపణలు చేస్తున్నారా?.

ఇబ్న్ ఇషాక్ ఇలా (వ్రాశాడు: అవిశ్వాసులు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను చుట్టుముట్టినప్పుడు, హుజూర్ (స) ఇలా అన్నారు: మన్ రజులున్ యష్రీ లనా నఫ్సహు? అనగా "నా కోసం ఎవరు తమను తాము వదులుకుంటారు?" అందుకు జియాద్ బిన్ సకాన్ రజి ఐదుగురు అన్సారీ సహచరులతో ముందుకు వచ్చాడు. కొన్ని కథనాల (ప్రకారం, అతను ఉమారా బిన్ యజీద్ బిన్ సకాన్ రజి అని గలదు.

వీరందరు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు గొప్ప ధైర్యాన్ని (ప్రదర్శిస్తూ, ఒకరి తర్వాత ఒకరు తమ (ప్రాణాలను అర్పించారు. జియాద్ లేదా ఉమరా మా(త్రమే చివరి వరకు పోరాడారు. ఫలితముగా వారికి కూడా అనేక గాయాలు తగిలాయి. తదనంతరం, ముస్లింల ఒక బృందం తిరిగి వచ్చింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు (ప్రక్కల ఉన్న వి(గ్రహారాధకులను తరిమికొట్టారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం "జియాద్ బిన్ సకాన్‌ను నా వద్దకు తీసుకురండి" అని అన్నారు. తుదిశ్వాస విడిచే స్థితిలో ఉన్న జియాద్ రజిను పవక్త (స) వద్దకు తీసుకు వచ్చారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని ఇంకా నా దగ్గరికి తీసుకురావాలని చెప్పారు . కావున సహచరులు అలానే దైవ (ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అతి సమీపంలోకి తీసుకవచ్చారు. (ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తన పాదాలను వారి వైపుకు మళ్ళించారు. వారి తలను పవి(త్ర (ప్రవక్త యొక్క పాదాలపై ఉంచారు. హ(జత్ జియాద్ రజి మరణించినప్పుడు, అతని చెంప మహా (ప్రవక్త (స) యొక్క పాదాలపై ఉన్నది. వారి శరీరంపై 14 గాయాలు ఉన్నాయి. **(సుబీలుల్-హుదా వ(రిషాద్, వాల్యూం. 4, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బేహరూత్, పేజి. 203)**

హ(జత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి ఇలా పేర్కొన్నారు: "ఒకానొక సందర్భంలో, ఖురైష్‌లచే అసాధారణమైన దాడి జరిగినప్పుడు, మహా (ప్రవక్త (స) ఇలా అన్నారు, 'ఈ సమయంలో, అల్లాహ్ మార్గంలో తన జీవితాన్ని ఎవరు త్యాగం చేస్తారు?' , ఒక అన్సార్ చెవిలో ఆ మాట పడగానే అతడు మరో ఆరుగురు సహచరులతో కలిసి ముందుకు వచ్చారు, వారిలో (ప్రతి ఒక్కరు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం చుట్టు పోరాడుదూ తమ (ప్రాణాలను అర్పించారు. ఈ బృందానికి అధినేత జియాద్ బిన్ సకం రజి. ఈ దాడి తరువాత, ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం జియాద్ రజిను తన వద్దకు తీసుకురావాలని ఆజ్ఞాపించారు. " అనగా, అవిశ్వాసుల నుండి దాడి తీ(వత తగ్గినప్పుడు మరియు ఇతర సహచరులు ముందుకు వచ్చినప్పుడు ఆ (ప్రాంతాన్ని కొంచెం రద్దీ తగ్గినప్పుడు (ప్రవక్త జియాద్ రజి ను తన వద్దకు తీసుకురావాలని ఆదేశించారు. (జియాద్ గాయపడి నేలపై పడి ఉన్నాడు) (ప్రజలు అతనిని తీసుకువచ్చి (ప్రవక్త (స) ముందు పడుకోబెట్టారు. అయితే ఆ సమయంలో వారు రజి తన చివరి శ్వాసలో ఉన్నారు. అలాంటి పరిస్థితిలో కూడ వారు రజి అపారమైన కృషితో తన తల పైకి ఎత్తి తమ ముఖమును ఆం హ(జత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాళ్ళపై పెట్టారు. మరియు ఆ ఈ స్థితిలోనే వారు రజి తమ (ప్రాణాలను విడిచారు. " **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హ(జత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 496)**

హ(జత్ ముసాబ్ బిన్ ఉమైర్ రజి యొక్క బలిదానం గురించి, ఇలా (వ్రాయబడింది. హ(జత్ ముసాబ్ బిన్ ఉమైర్ రజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు పోరాడుచుండెను. అలా పోరాడుతూనే వీరమరణం పొందాడు. వారి రజి ని ఇబ్నే ఖమిఅ హతమార్చినాడు. **(సిరత్ ఇబ్న్ హిషామ్, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బేహరూత్, 2001, పేజి 529)**

ఉహుద్ యుద్ధంలో హ(జత్ ముసాబ్ బిన్ ఉమైర్ రజి జెండాను మోసేవారని మరియు చాలా (శద్ధతో తన బాధ్యతలను నిర్వర్తించాడని చరి(త్రలో పేర్కొనబడింది. ఉహుద్ యుద్ధం రోజున, హ(జత్ ముసాబ్ బిన్ ఉమైర్ చేతిలో జెండా ఉంది, గు(ర్రంపై ఎక్కిన ఇబ్న్ ఖమిఅ వారి రజిపై దాడి చేశాడు, దాని ఫలితంగా జెండాను పట్టుకున్న వారి రజి కుడి చేయి తెగిపోయింది. అప్పుడు ఎడమచేత్తో జెండాను పట్టుకున్నాడు. ఇబ్న్ ఖుమ్'ఆ వారి రజిపై మళ్లీ దాడి చేసి వారి రజి ఎడమ చేతిని కూడా నరికాడు. తదనంతరం, వారు రజి తన ఛాతీతో ముస్లిం జెండాను నొక్కి పట్టుకున్నాడు. ఇబ్న్ ఖుమ్'అహ్ మూడవసారి దాడి చేసి హ(జత్ ముస్అబ్ రజి యొక్క ఛాతీపై తన ఈటెతో ఘోరమైన దెబ్బ కొట్టాడు. ఈటె విరిగి హ(జత్ ముసబ్ రజి నేలమీద పడ్డాడు. దీని తర్వాత బను అబ్ద్ అల్-దార్ నుండి ఇద్దరు వ్యక్తులు, సువైత్ బిన్ సాద్ బిన్ హర్మలా మరియు అబూ రమ్ బిన్ ఉమైర్ జెండా వైపుకు వెళ్లారు మరియు అబూ రమ్ బిన్ ఉమైర్ జెండాను కైవసం చేసుకున్నారు. ముస్లింలు మదీనాకు తిరిగి వచ్చే వరకు అది వారి ఆధీనంలోనే ఉంది. **(అత్తాబ్ఖాతుల్ కు(బ్రా, సంపుటి 3, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, బేహరూత్ పేజి. 89)**

ఇది ఒక చరి(త్ర పుస్తకంలో (ప్రస్తావించబడింది, అయితే కొన్ని ఇతర కథనాలలో మహా (ప్రవక్త హ(జత్ అలీ రజికు జెండాను ఇచ్చారని పేర్కొనబడింది. ఈ సంఘటనను (ప్రస్తావిస్తూ, హ(జత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి ఇలా (వ్రాశారు: "ఖురైష్ సైన్యం నాలుగు వైపుల నుండి వారిని చుట్టుముట్టింది మరియు పదేపదే దాడుల ద్వారా ముస్లింలను క్షణ క్షణం అణిచివేయడం కొనసాగించింది. అయినప్పటికీ, వీటన్నిటి తర్వాత కూడా, ముస్లింలు బహుశా కొంతసమయం తర్వాత తమను తాము తిరిగి (క్రమబద్దీ కరించు కున్నారు. కానీ ఆ(గ్రహం ఏమిటంటే, ఖురైష్‌లలోని 'అబ్దుల్లా బిన్ కుమా' అనే ఒక సాహసోపేత యోధుడు ముసాబ్ బిన్ ఉమైర్ రజి ముస్లింలా జెండా మోస్తున్న వ్యక్తిపై దాడి చేశాడు. తన ఖడ్గంతో దెబ్బతో ముస్అబ్ రజి చేతిని కత్తిరించాడు. ముస్అబ్ రజి వెంటనే తన మరో చేత్తో జెండాను పట్టుకుని ఇబ్న్ కుమాహ్‌ను ఎదుర్కోవడానికి ముందుకు వచ్చాడు, కానీ అతని రెండవ దెబ్బలో మరో చెయ్యి కూడా తెగిపోయింది. దీని తరువాత, ఇస్లామిక్ జెండా పడిపోకుండా ఉంచే (ప్రయత్నంలో ముస్అబ్ రజి తన రెండు తెగిపోయిన చేతులను జోడించి, దానిని తన ఛాతీతో పట్టుకున్నాడు, దానిపై ఇబ్న్ కుమా అతనిని మూడవసారి కొట్టాడు మరియు ఈసారి ముసాబ్ రజి (ప్రాణత్యాగం చేసి నేలపై పడిపోయాడు. జెండా విషయానికొస్తే, మరొక ముస్లిం వెంటనే ముందుకు వచ్చి దానిని పట్టుకున్నాడు, అయితే ముసాబ్ రజి రూపు రేఖలు ఆం హ(జత్ం సల్లల్లాహు అలైహి వసల్లంను పోలి ఉన్నందున, ఇబ్న్ ఖుమ్'హ్ హుజూర్ (స)ను చంపినట్లు భావించాడు. అతడు ఈ పథకంను కేవలం అల్లర్లు మరియు మోసం చేయాలనే ఉద్దేశ్యాలతో కూడి ఉండవచ్చు. ఏది ఏమైనప్పటికీ, ముస్అబ్ రజి అమరవీరుడై పడిపోయినప్పుడు, ఇబ్న్ ఖుమ్'అతను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను చంపేశాడని ఉద్ఘాటించాడు. ఈ వార్త వలన, ముస్లింలు తమ మనోధైర్యాన్ని కోల్పోయారు మరియు వారి బలం పూర్తిగా చెదిరిపోయింది. **(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హ(జత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 493)**

నేను ఇంతకుముందే చెప్పినట్లుగా, ముస్లింల కొన్ని క్షణాల నిర్లక్ష్యం ముస్లిం సైన్యం యొక్క విజయాన్ని తాత్కాలిక ఓటమిగా మార్చింది. ఏదేమైనా, యుద్ధ చరి(త్రలో, మహా (ప్రవక్త (స) గొప్ప కమాండర్ మరియు తెలివైన మరియు నిర్ణయాత్మక ఆదేశాలు చేయడంలో నిపుణుడిగా పరిగణించబడ్డారు.

యుద్ధంలో నిత్యం మారుతున్న పరిస్థితులను నిశితంగా గమనిస్తూ ఉండేవారు. వారు (స) తన చెదరగొట్టబడిన, బలహీనమైన సైన్యాన్ని ఏకం చేసి తమ కన్న నాలుగు రెట్లు పెద్ద సైన్యాన్ని ఎదుర్కొని తన సైన్యాన్ని రక్షించగలిగారు. అంతేగాకా ముస్లిం సైన్యాన్ని పూర్తిగా అణిచివేసేందుకు శ(త్రువు యొక్క దుష్ట ఉద్దేశాలను నెరవేర్చకుండా నిరోధించగలిగారు. హ(జత్ ముసాబ్ బిన్ ఉమైర్ రజి బలిదానం తరువాత, మహా(ప్రవక్త (స) హ(జత్ అలీ రజి కు ముస్లింల జెండాను ఇచ్చారు. జెండాను చేతిలోకి తీసుకుని విజయ కాంక్షతో శ(త్రు పక్షాన నిలబడ్డాడు. ఈ (క్రమంలో వారి ఖడ్గం ఒకదాని తర్వాత దాడి చేస్తుపోయింది. అలా చెల్లాచెదురైన ముస్లిం సైన్యం మనోధైర్యాన్ని తిరిగి తీసుకరాగలిగారు. హ(జత్ అలీ రజి మహా (ప్రవక్త (స) చుట్టూ ముస్లిం సైన్యం యొక్క చిన్న సమూహంతో సమావేశమయ్యారు మరియు వారు వి(గ్రహారాధకుల ముట్టడి నుండి బయటపడే వరకు పోరాడారు. ఈ విధంగా,మహా (ప్రవక్త (స) నాయకత్వంలో, ఈ చిన్న బృందం ఒక మార్గాన్ని కనుగొని, మహా (ప్రవక్త (స) అమరవీరుడయ్యారనే వార్త విని తన స్థైర్యాన్ని కోల్పోతున్న చెదరగొట్టబడిన ముస్లిం సైన్యానికి దారితీసింది. తత్ఫలితంగా, మక్కా అవిశ్వాసులు తాము తప్పించుకునేలా చేయడానికి , ఇస్లామీయ సైన్యం తిరిగి ఏకం కాకుండా ఉండడం కోసం ముస్లిం సైన్యంపై నిరంతర దాడులను (ప్రారంభించారు. ఏది ఏమైనప్పటికీ, మహా (ప్రవక్త (స) సల్లల్లాహు అలైహివ సల్లం వెనుకకు వెళ్ళే వ్యూహం చాలా విజయవంతమైంది, ఈ కొద్దిమంది (ప్రజలు

అర్ధవృత్తంలో భుజం భుజం కలిపి నిలబడగలిగారు మరియు శత్రువుల దాడులన్నింటినీ అణిచివేసారు, తమను తాము లోయ వైపు వెళ్ళడానికి మార్గంను ఏర్పర్చుకున్నారు. శత్రువులు వారిని చుట్టుముట్టడానికి చాలా ప్రయత్నించారు, కానీ మహా ప్రవక్త (స)వారి దాడుల సమూహాలను ఓడించి ముందుకు సాగారు. (ఘజ్వత్-వ-సరయా, ఫరిదియా ప్రింటింగ్ ప్రెస్, సాహివాల్, పేజీలు. 199-201)

ఉహుద్ యుద్ధంలో సహచరులు పోరాడినప్పుడు వారికి ఆవలింపులు మరియు నిద్ర వచ్చిన స్థితి గురించి కూడా ప్రస్తావించబడింది. సర్వశక్తిమంతుడైన అల్లా వారికి నిద్రపోయేలా పరిస్థితులను తెచ్చాడు. దీని వివరాలు హజ్రత్ జుబైర్ బిన్ అల్-అవ్వమ్ రజి ఇలా వివరిస్తారు, "ఉహుద్ యుద్ధంలో ఆటుపోట్లు మారినప్పుడు, నేను మహా ప్రవక్త (స)కి దగ్గరగా ఉన్నాను.

మేమందరం అయోమయంలో ఉన్నప్పుడు మరియు భయపడినప్పుడు, ఒక విధమైన నిద్ర వంటి స్థితి మాపైకి దిగింది. నిద్ర మత్తులో కూరుకుపోయిందా అన్నట్లుగా పరిస్థితులు ఏర్పడ్డాయి. కాబట్టి, మనలో ఒక్కరి గడ్డం కూడ వారి ఛాతీపై లేదు. అంటే అలసట వల్ల తలలు జారిపోతున్నాయి.

మరల ఇలా తెలిపాడు. "అల్లాహ్ ప్రమాణం!. నాకు కలలో ముఅత్తిబ్ బిన్ ఖుషైర్ అన్సారీ స్వరం వినిపిస్తున్నట్లు అనిపించింది. అతను ఇలా చెప్పాడు, 'మనకు నిర్ణయం తీసుకునే అధికారం ఉంటే, మనము ఎన్నడు ఈ విధంగా ఇక్కడ చంపబడము.' ముఅత్తిబ్ బిన్ ఖుషైర్ అన్సారి కూడ ఒక అనుచరుడు. వీరు బైఅత్ ఉక్బా, బదర్ మరియు ఉహద్ యుద్ధంలో పాల్గొన్నారు. నేను వారిని కలలో చూసిన ఈ స్థితిలో ఆయన చెప్పిన ఈ మాటలు నాకు గుర్తుకు వచ్చాయి: ఈ సందర్భమును గూర్చియే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. **సుమ్మ అన్‌జల అలైకుం మ్మిమ్ బఅదిల్ ఘమ్మి అమనతన్ న్నుఆసన్ య్యఘ్‌షా తాయిఫతన్ మ్మిన్‌కుం. వ తాయిఫతున్ ఖద్ అ హమ్మత్‌హుం అన్‌ఫుసుహుం యజున్నూన బిల్లాహి ఘైయిరల్ హఖ్ఖి జన్నల్ జాహిలియ్యతి యఖూలూన హల్ ల్లనా మినల్ అమ్‌రి మ్మిన్ షైయిన్. ఖుల్ ఇన్నలల్ అమ్‌ర కుల్లహు లిల్లాహి** (ఆలే ఇమ్రాన్: 155)అనగా 'అప్పుడు, దుఃఖం తర్వాత, అతను మీపై శాంతిని అందించడం కోసం నిద్రలోకి తీసుకువెళ్ళాడు. -మీలోని ఒక పక్షాన్ని అది ఆ ఆవహించింది. ఆ సమయంలో ఇతర పక్షం తమ ప్రాణాలను గురించి ఆందోళన చెందుతుంది. వారు అల్లాహ్ గురించి అజ్ఞానం వలన తప్పుగా ఆలోచించసాగారు. వారు అన్నారు, 'ముఖ్య వ్యవహారాలలో మాకు ఏదైనా భాగం ఉందా?' నీవిట్లనుము. నిశ్చయముగా తీర్మాణం చేయు అధికారం అల్లాహ్‌కే గలదు.

హజ్రత్ కాబ్ బిన్ అమర్ అన్సారీ రజి ఇలా తెలియజేసారు, "ఒక సందర్భంలో, ఉహద్ యుద్ధం రోజున, నేను నా ప్రజలలో 14 మందితో కలిసి మహా ప్రవక్తతో పాటు ఉన్నాను. ఆ సమయంలో మాకు నిద్రపట్టింది. అది మాకు మనశ్శాంతిని ఇచ్చింది. (అనగా, ఇది ఓదార్పునిచ్చే నిద్ర). యుద్ధ స్థితిలో ఉన్నాము. కాని అలాంటి నిద్రలే మనకు ప్రశాంతతను ప్రసాదిస్తున్నాయి. గురక వినబడని వారు మాలో ఒక్కరు కూడా లేరు." మరల ఇలా తెలిపారు. "బిషర్ బిన్ బరా' బిన్ మరూర్ రజి ఖడ్గం అతనికి తెలియకుండానే అతని చేతిలో నుండి జారిపోతున్నట్లు నేను చూశాను, నిజానికి విగ్రహారాధకులు మాపై దాడులు చేస్తున్నారు." **(సీరతుల్ హలబియ్యతు, సంపుటి 2, పేజి 310, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (ఉసదుల్ ఘాబా, సంపుటి 5, పేజి 216, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)**

ఈ సూక్తిని విశ్లేషిస్తూ హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్(రాబేహ్ రహ్మా గారు ఇలా పేర్కొన్నారు: "ఆ సమయంలో వారి ఖడ్గాలు క్రింద పడిపోయినట్లు వారు భావించి ఉండవచ్చును. ఎందుకనగా వారు నిద్రలో ఉన్నారు. నిజానికి వారి చేతిలో ఉన్న ఆయుధాలు పిడికిలితో గట్టిగా పట్టుకున్నట్లు ఉన్నాయి. ఒకవేళ అవి క్రిందపడి పోయినచో వారికి మేలుకవ వచ్చేది. ఏది ఏమైనప్పటికీ, 'నుఆస్' అనే పదం ఉపయోగించ బడింది మరియు '**అమానతన్ నుఅస్**' అనే పదం యొక్క అర్థాల యొక్క వివిధ కోణాల వెలుగులో అనువాదాన్ని ఇలా సంగ్రహించవచ్చు:

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)***

'అప్పుడు దుఃఖం తర్వాత, అతను శాంతిని పంపాడు. మీపై - నిద్ర లేదా నిద్ర యొక్క మూలకాన్ని కలిగి ఉన్న శాంతిని అందించిన లేదా మీకు శాంతి స్థితిని అందించిన ఒక రూపం నిద్ర లేదా నిద్రావస్థ.' ఇది నిద్రావస్థ ద్వారా అధిగమించబడుతుంది మరియు తల ముందుకు వస్తుంది. అయితే, ఇక్కడ ఉపయోగించబడిన 'ను'అస్' అనే పదం ఈ రకమైన నిద్రను సూచించదు, బదులుగా ఇది మేల్కొలుపు మరియు నిద్ర మధ్య ఉన్న స్థితి. నిద్రపోవడానికి ముందు, ఒకరు నిద్ర యొక్క మధ్యవర్తిత్వ దశలోకి ప్రవేశిస్తారు, దీని ద్వారా ఒకరి మొత్తం శరీరం రిలాక్స్ అవుతుంది మరియు ఇది స్వయంగా శాంతి స్థితిని తెస్తుంది. ఈ సడలింపు స్థితి కొనసాగితే, అది నిద్ర స్థితికి దారితీస్తుంది. అలాంటి స్థితిలో ఒకరు నడుస్తున్నప్పటికీ, వారు పడరు. వాస్తవానికి, వారు పడిపోయే ముందు అకస్మాత్తుగా కుదుపును అనుభవిస్తారు మరియు వారు ఉన్న స్థితిని వారు తెలుసుకుంటారు. అయినప్పటికీ, వారు నిద్ర స్థితిలోకి ప్రవేశిస్తే, వారి శరీరంపై వారికి నియంత్రణ ఉండదు. ఏది ఏమైనప్పటికీ, బిషర్ బిన్ బరాఅ రజి కూడా గాఢ నిద్రలో ఉన్న స్థితిని పొంది ఉండవచ్చు, అయితే అది యుద్ధ స్థితి అయినప్పటికీ, అది శాంతి స్థితి మరియు అటువంటి స్థితిలో కూడా పడిపోవచ్చు. ఆ విధంగా, ఇది అలా భావించినప్పటికీ, అతని చేతి పట్టు సడలించి, కత్తి పడిపోయేలా చేస్తుంది. అయినప్పటికీ, ఇది అటువంటి స్థితి, వారు గాఢ నిద్రలోకి ప్రవేశించబోతున్నారని వెంటనే గ్రహించారు మరియు ఒక వ్యక్తికి అకస్మాత్తుగా కుదుపు వచ్చినచో మేల్కొంటాడు. అందువల్ల, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి శాంతి స్థితిని ప్రసాదించాడని పేర్కొన్నాడు, అది నిద్రపోయే స్థితిని పోలి ఉంటుంది, కానీ నిద్ర స్థితి అంత లోతైనది కాదు, తద్వారా వారి శరీరంపై నియంత్రణ ఉండదు. ఇది వారిని పూర్తిగా క్రియారహితంగా మార్చకుండా శాంతి అనుభూతిని అందించింది."

అదేవిధంగా, హజ్రత్ అబూ తల్హా రజి ఇలా తెలిపారు. ఇది సహీహ్ అల్-బుఖారీ యొక్క హదీసులో గలదు. ఉహుద్ యుద్ధం మధ్యలో, వారు నిద్రపోయే స్థితిలోకి జారుకున్నారు. ఈ కునుకు స్థితి గురించి ఇదివరకే చెప్పబడినది. హజ్రత్ తల్హా రజి ఇలా తెలిపారు. నా ఖడ్గం క్రింద పడిపోతున్నట్లుగా అనిపించేది, వెంటనే నేను దానిని గట్టిగా పట్టుకునేవాడినని. కావున ఈ హదీస్ ద్వారా తెలియునదేమనగా, వారి చేతుల నుండి వస్తువులు పడిపోయే లేదా నడుస్తున్నప్పుడు వారు పడిపోయే అటువంటి నిద్ర స్థితి వారిని ఆవహించలేదు. ఇది ప్రశాంతమైన స్థితి అయినప్పటికీ వారు తమ శరీరాలపై నియంత్రణను కలిగి ఉన్నారు. వారి ఆయుధాలు పడిపోతున్నట్లు వారికి అనిపించసాగాయి కానీ వారు దానిని మళ్లీ పట్టుకునేవారు. ఈ నిద్రావస్థ వారిపై వచ్చి వెంటనే వెళ్ళిపోలేదు. కొంత సమయం వరకు ఆ స్థితియే వారిపై నెలకొన్నది.

తిర్మిజి అబువాబు తఫాసీర్‌లో హజ్రత్ అబూ తల్హా రజి గారి ఒక కథనం ఉంది, "ఉహుద్ రోజున, నేను నా తలను పైకి ఎత్తి చూసాను ప్రతి ఒక్కరూ నిద్రావస్థలోకి చేరుకొంటున్నారు. ఆస్థితిలో వారు వారి ఢాలుల క్రిందికి మ్రొగ్గుతున్నారు. " మెలకువగా ఉండటం లేదా తీవ్ర అలసట కారణంగా, సహచరులు చాలా ఇబ్బందికర స్థితిలో ఉన్నారు. ఇలాంటి స్థితి వలన సర్వశక్తిమంతుడైన అల్లా వారికి ఓదార్పు మరియు శాంతిని ప్రసాదిస్తున్నాడు. మరల ఇలా తెలిపారు. ఇది సర్వసాధారణమైన దృశ్యం. ఇది కేవలం ఒక అలసిపోయిన సైనికులకే జరుగలేదు. వాస్తవానికి ప్రవక్తతో పాటు శత్రువులతో పోరాడుతున్న సహచరులందరిపై అకస్మాత్తుగా ఈ స్థితి స్వర్గం నుండి దిగివచ్చినట్లు మరియు అందరిని ఆవహించినట్లు తెలుస్తుంది. ఆ సమయంలో, వారికి శాంతియుత స్థితి మరియు తమను తాము రిఫ్రెష్ చేసుకునే అవకాశం చాలా అవసరం. పైగా ఇది నిద్రించే సమయం కాదు. ఒక వ్యక్తి చాలా అలసటతో ఉన్నటువంటి పరిస్థితులలో, అటువంటి స్థితి ద్వారా వాటిని అధిగమించవచ్చు. ఏది ఏమైనప్పటికీ, యుద్ధం జరుగుతున్నప్పుడు మరియు శత్రువుల నుండి గొప్ప ప్రమాదం ఉన్న సమయంలో ఒక సమూహమంతా ఒకేసారి నిద్రపోయే స్థితికి చేరుకోవడం నిజంగా ఒక అద్భుతం మరియు కేవలం ఒక అద్భుతం మాత్రమే. అంతేగాని యాదృచ్ఛికం కాదు. ఇది ఒక వ్యక్తికి

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)***

సంభవించవచ్చు, అయితే ఇది కేవలం యాదృచ్ఛికం కాదు. బదులుగా అది ఒక అద్భుతం మరియు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ద్వారా వారికి ఆ సమయంలో ఒక ప్రత్యేక శాంతిని అందించబడింది. **(దర్సుల్ ఖురాన్, హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ, 6 రంజాన్, 17 ఫిబ్రవరి 1994 నుండి తీసుకోబడింది)**

అల్లామా అబ్దుర్ రజాక్ జుహ్రీ ఇలా తెలిపారు. ఉహద్ రోజున, పవిత్ర ప్రవక్తపై కత్తితో 70 సార్లు దాడి చేశారని, అయితే సర్వశక్తిమంతుడైన అల్లాహ్ హుజూర్ (స)ను ప్రతి దాడి నుండి రక్షించాడు. ఇబ్నే హజర్‌ఉస్కాలాని ఇలా తెలిపారు. జుహ్రీ దీనిని అక్షరాలా 70 దాడులుగా భావించి ఉండకపోవచ్చు. దీని ద్వారా పెద్ద సంఖ్యను సూచించడానికి ఇలా పేర్కొని ఉండవచ్చును. **(సుబుల్ అల్-హుదా వా అల్-రషద్, వాల్యూం. 4, దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా,బెహ్‌రూత్ పేజి. 198)**

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. "యుద్ధంలో, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తో ఉన్నవారు ధైర్యవంతులుగా పరిగణించబడ్డారు. ఎందుకనగా హుజూర్ (స) అత్యంత ప్రమాదకరమైన ప్రదేశంలో ఉండేవారు. అల్లాహ్ పవిత్రుడు! ఎంత గొప్ప వైభవం.!

ఉహుద్‌లో చూడండి. ఖడ్గాలపై ఖడ్గాలవర్షం కురిపించబడింది. సహచరులకు భరించడం కష్టంగా అనిపించే విధముగా భీకర యుద్ధ జరుగుతుంది. అయినా కూడ ఈ వీర యోధుడు రాయిలా స్థిరంగా నిలబడి పోరాడుతున్నారు. ఇందుకు సహచరులపై ఎటువంటి నిందలేదు, ఎందుకంటే అల్లాహ్ వారిని క్షమించాడు. ఈ సంఘటనలో అంతర్లీన రహస్యం ఏమిటంటే, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి వీరత్వంను ప్రదర్శించడమే ముఖ్య ఉద్దేశం. "

హుజూర్ (అ) మరల ఇలా తెలిపారు. ""ఒక సందర్భంలో, పదేపదే ఖడ్గాలపై ఖడ్గాలు పడుతున్నాయి. హుజూర్ (స) నేను ముహమ్మద్ రసూలుల్లాహ్ ను అని ప్రవక్తుత్వ వాగ్దానం చేస్తున్నారు. మరల ఇలా తెలిపారు. హజ్రత్ (స) అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నోదటిపై తెలికపాటి 70 గాయాలు అయ్యినాయి. ఇది హుజూర్ (స)గారి ఉన్నతమైన గుణగణాలను ప్రదర్శిస్తుంది. **(మాల్ఫూజాత్ , సంపుటి 1, పేజి 115, ఎడిషన్ 2022)**

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గుంటలో పడిన సంఘటనను గూర్చి ఒక కథనం ఇలా ఉంది. అబూ అమీర్ ఫాసిక్ అనే వ్యక్తి ఉహద్ యుద్ధభూమిలో అనేక గుంతలను అనేక చోట్ల తవ్వాడు. తద్వారా ముస్లింలు వారికి తెలియకుండానే వాటిలో పడి గాయపడ్డారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడా గ్రహించకుండా అందులో పడిపోయారు. ఫలితముగా హుజూర్ (స)స్పృహ తప్పి పడిపోయారు. ఆ గుంతలో పడడం వలన హుజూర్ (స) రెండు మోకాళ్లకు గాయాలైనాయి. హజ్రత్ అలీ రజి వేగంగా హుజూర్ (స) వద్దకు పరిగెత్తారు. మరియు హుజూర్ (స)ను పట్టుకున్నారు. హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ రజి హుజూర్ (స)ను పైకి లేపి బయటికి తీసారు.

దౌర్భాగ్యుడైన ఇబ్న్ ఖుమ్‌హ్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖడ్గంతో దాడి చేసినందున ఆ దాడి కారణంగా హుజూర్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ గుంతలో పడిపోయారు. ఖడ్గపు దాడి హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మెడపై పడింది. నిజానికి ఆ ఖడ్గపు దాడి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఎలాంటి తీవ్ర ప్రభావం చూపనప్పటికి, ఆ దాడి వలన హుజూర్ శుభప్రదమైన మెడ చాలా కుదుపు కారణమైనది. ఫలితముగా ఆ తర్వాత హుజూర్ (స) ఒక నెల లేదా అంతకంటే ఎక్కువ రోజుల పాటు మెడ నోప్పితో బాధపడ్డారు. (దాడి వలన గుంతలో పడినప్పుడు) అదే సమయంలో, ఆ దౌర్భాగ్యుడు హుజూర్ (స)పై రాళ్లు విసరడం ప్రారంభించాడు, అందులో ఒకటి హుజూర్ (స) ప్రక్క భాగంలో పడింది. సాద్ బిన్ అబీ వక్కాస్ సోదరుడు ఉత్బా బిన్ అబీ వక్కాస్ కూడా హుజూర్ (స)పై ఒక రాయి విసిరాడు, అది హుజూర్ (స) నోటికి తగిలి, హుజూర్ (స) దిగువ నాల్గవ భాగం లేదా ముందు మరియు పదునైన దంతాల మధ్య ఉన్న దంతము విరిగింది. అదేవిధంగా, హుజూర్ (స) దిగువ పెదవి కూడా గాయపడింది. ఇమామ్ ఇబ్న్ హజ్‌ర్ అస్కలానీ ఇలా పేర్కొన్నారు. హుజూర్ (స) దంతములోని కొంత భాగమే విరిగిపోయింది. అంతేగాని మొత్తం దంతము విరిగిపోలేదు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడి చేసింది తన సోదరుడే అని ఉత్బా సోదరుడు సాద్ బిన్ అబీ వక్కాస్ తెలుసుకున్నప్పుడు, అతను ప్రతీకారం తీర్చుకోవాలనే ఆవేశంతో తన సోదరుడి కోసం వెతుకుతు శత్రువు సైన్యంలోకి దూసుకపోయాడు. మరల వారు ఇలా తెలిపారు. "ఆ సమయంలో అతడిని చంపాలన్న ఆకాంక్ష కంటే ఎక్కువ ఆకాంక్ష ప్రపంచంలోని మరే వస్తువు మీద నాకు కలుగలేదు. అయితే, ఉత్బా అతన్ని తప్పించుకుని పారిపోయాడు. సాద్‌అతని కోసం వెతుకుతూ మరోసారి తిరిగి సైన్యంలోకి దూసుకపోయాడు. కానీ ప్రతిసారీ అతను అతని నుండి తప్పించుకునే వాడు. మూడవసారి సాఅద్ రజి మరల వెళ్ళబోతున్నప్పుడు, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ రజితో ఇలా అన్నారు. "ఓ దేవుని సేవకుడా, నీ ప్రాణాన్ని ఇవ్వాలనుకుంటున్నావా?" ఈ విధంగా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తనను అడ్డుకున్నందుకే తాను వెళ్ళలేదు అని హజ్రత్ సాఅద్ రజి తెలిపారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్బా బిన్ అబీ వక్కాస్‌కు వ్యతిరేకంగా ఈ క్రింది విధముగా దుఆ చేశారు: **అల్లాహుమ్మ లా యహూలు అలైహిల్ హౌలు ఒహత్తా యమూత కాఫిరన్** అనగా ఓ అల్లాహ్! అతను అవిశ్వాసి స్థితిలో సంవత్సరం కాలం పూర్తి గాక ముందే అతనికి మరణాన్ని ఇవ్వుము. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ హుజూర్ (స) దుఆను ఏ విధముగా అంగీకరించాడు అనగా, అదే రోజున హజ్రత్ హాతీబ్ బిన్ అబీ బల్తాహ్ రజి అతనిని చంపాడు. హజ్రత్ హతిబ్ రజి ఇలా తెలిపారు. "నేను ఉత్బా బిన్ అబీ వక్కాస్ యొక్క దౌర్భాగ్యమైన పనిని చూసినప్పుడు, నేను వెంటనే హుజూర్ (స)ను ఉత్బా ఎక్కడ అని అడిగాను. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్బా వెళ్ళిన దిశను నాకు చూపించారు. నేను వెంటనే అతనిని వెంబడించాను. ఒకచోట అతనిని చూశాను. నేను వెంటనే అతనిపై ఖడ్గంతో దాడి చేశాను. ఫలితముగా అతని తల అతని మొండం నుండి వేరుచేశాను. అది దూరంగా పడిపోయింది. నేను అతని ఖడ్గాన్ని మరియు గుర్రాన్ని స్వాధీనం చేసుకున్నాను మరియు వాటిని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకెళ్లాను. ఈ వార్త విన్న ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రెండుసార్లు ఇలా అన్నారు: **రజియల్లాహు అన్‌క రజియల్లాహు అన్‌క** అనగా అల్లాహ్ మీ పట్ల ప్రసన్నంగా ఉన్నాడు. అలాహ్లా మీ పట్ల ప్రసన్నంగా ఉన్నాడు."

ఈ దాడిలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ధరించిన శిరస్త్రాణం కూడా విరిగిపోయింది మరియు శత్రువుల నుండి నిరంతర దాడుల కారణంగా హుజూర్ (స) ముఖానికి గాయాలు అయినాయి మరియు చర్మంపై కోతలు పడ్డాయి. హుజూర్ (స) శుభప్రదమైన ముఖంపై దాడి చేసిన వ్యక్తులలో ఒకరు అబ్దుల్లా బిన్ షహబ్ జుహ్రీ కూడ ఉన్నాడు. అతడు తరువాత ఇస్లాం స్వీకరించాడు. (సీరతుల్ హల్బియా, సంపుటి 2, పేజి 317, దారుల్ కుతుబులంఎ ఇల్మియత్ బేహ్‌రూత్) (ఫతహుల్ బారి సంపుటి 7, పేజి 464, హదీస్ 4070 ఖదీమి కుతుబ్ ఖాన కరాచి).

ఈ వివరాలు ఇక ముందు కూడకొనసాగుతాయి. ఇన్షా అల్లాహ్ తదుపరి జుమా ప్రసంగంలో వివరిస్తాను.

ప్రస్తుతం నేను మరణించిన కొంతమంది సభ్యుల గురించి ప్రస్తావించాలనుకుంటున్నాను. మొదటి ప్రస్తావన పాలస్తీనాకు చెందిన గౌరవనీయమైన అబూ హిల్మీ ముహమ్మద్ ఉకాషా సాహిబ్ గారిది. షరీఫ్ ఒదేహ్ సాహిబ్ అతని గురించి ఇలా వ్రాశాడు, "కొన్ని రోజుల క్రితం, గాజాలో మన అహ్మదీ సోదరుడు ముహమ్మద్ ఉకాషా సాహిబ్ గారు క్రూరంగా అమరుడయ్యారు. వారి మృతదేహం వారి ఇంటికి కొంత దూరంలో లభించింది. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

మృతుడు నిష్కపటమైన అహ్మదీ. ఆయనకు 75 ఏళ్లు. అతను తన గ్రామం నుండి గజాన్ నగరంలోని జబాలియా ప్రాంతానికి వలస వెళ్లి అక్కడ శరణార్థి

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్
SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA

ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

శిబిరంలో నివసించసాగారు. ఆయనకు ఏడుగురు కుమారులు, ఐదుగురు కుమార్తెలు, 35 మంది మనుమలు మనుమరాల్లు ఉన్నారు. చాలా వారాల నుండి వారితో సంప్రదింపులు జరుగడం లేదని అతని మనవడు ఒకరు చెప్పారు. తాత్కాలిక యుద్ధ విరామం సమయంలో అతని కోసం వెదికిన కానీ వారి ఇంటిలో అతను కనిపించలేదు. కాని వారి ఇంటికి వంద మీటర్ల దూరంలో చెల్లా చెదురుగా పడి ఉన్న శవాలలో చూడగా అక్కడ వారి శవం పడి ఉంది. వారి తలపై కాల్చి వారిని హతమార్చినారు.

గాజాకు చెందిన యాసిర్ షాహీన్ సాహిబ్ అనే అహ్మదీ ఇలా తెలిపారు. ‘ మృతుడు పదేళ్ల క్రితం, డిష్ పెట్టించుకున్నప్పుడు ఎం.టి.ఏ చానల్ను సెట్ చేయడంలో సహాయం చేయమని నన్ను అడిగాడు. ఆ సమయంలో ఆయన ద్వారా అహ్మదీయత్ గురించి తెలుసుకున్నాను. కొంతకాలం తర్వాత అతను నాకు జమాత్ గురించి మరిన్ని వివరాలను అందించాడు మరియు నాకు కొన్ని పుస్తకాలు పంపాడు. ఆ తర్వాత కొంత కాలానికి మా మధ్య చర్చలు జరిగాయి. ఆ తరువాత నేను ఇస్తిఖారా ప్రార్థన చేసాను, ఆ తర్వాత నా భార్య మరియు నేను బైఅత్ చేసాము. నేను బైఅత్ చేసినందుకు ముహమ్మద్ ఉకాషా సాహిబ్ చాలా సంతోషించాడు. ఆ తర్వాత మా బంధం మరింత బలపడింది. అతను ఖురాన్ సూక్తుల యొక్క వ్యాఖ్యానాన్ని గంటలు గంటలుగా నాకు వివరించేవారు. . అతను నా కోసం తఫ్సీర్-ఎ-కబీర్ నుండి సారాంశాలను చదివి వినిపించేవారు. సమంజసం, అసమంజసం వంటి అంశాలను కూడ నాకు వివరించేవారు. ఆయన మాట్లాడే విధానం చాలా నచ్చింది. అతను చాలా కాలంగా ఒక పుస్తకాన్ని వ్రాస్తున్నారు.దానిని మెరుగుపరచడానికి మరియు వివిధ విషయాలను చర్చకు తీసుకురావడానికి అతను తన పుస్తకాన్ని వినడానికి నన్ను పిలిచేవాడు. అతను జమాత్ సాహిత్యం యొక్క ఫోటోకాపీలతో కూడిన ఒక లైబ్రరీని ఏర్పాటు చేయడానికి తన ఇంటిని విస్తరించాలనేది అతని ఉద్దేశం, అయినప్పటికీ, అతను అహ్మదీ అయిన కారణంగా అతని బంధువు మిత్రులు అతని పట్ల క్రూరంగా ప్రవర్తించేవారు. కావున అతను తన కోరికను తీర్చలేక పోయాడు. ఆయన ద్వారానే గాజాలోని జమాత్తో నాకు పరిచయం ఏర్పడింది. మేమంతా ఆయన సమావేశ గదిలోనే ఆయనను కలిసేవారం. అతని చివరి సంవత్సరాల్లో, అనారోగ్యం కారణంగా, అతను తరచూ తన ఇంటిలోనే ఉండేవాడు, ఎందుకంటే అతను చాలా కష్టముగా నడుస్తుండేవారు.

గాజా నుండి మరొక అహ్మదీ ఇవజ్ గారు ఇలా తెలిపారు. “మృతుడు పొడవుగా, సన్నగా మరియు తెల్లటి గడ్డంతో ఉండేవారు. అతని దైవభక్తి మరియు ధార్మికత వలన అతను ఎవరితో మాట్లాడినా వారు వెంటనే ప్రభావితం చెందేవారు. వారు ఎల్లప్పుడూ భగవంతుని స్మరణలో మరియు జమాత్ సాహిత్యాన్ని చదవడంలో నిమగ్నమై ఉండేవారు. తన ఇంటి దగ్గరే జమాత్కు మసీదు ఉండాలనేది అతని గొప్ప కోరిక. 2014లో జరిగిన యుద్ధం తరువాత వారు స్వయముగా ఒక వ్యాసాన్ని వ్రాసారు. అందులో “సమాధులపై బాంబులు వేసి, వాటి శిలాఫలకాలు చెల్లాచెదురుగా మారే ఒక రోజు దగ్గర్లోనే ఉందని ” రాశారు. సరిగ్గా అదే జరిగింది. కష్టాల్లో కూరుకుపోయినా చిరునవ్వుతో అందరినీ కలుసుకునేవాడు. అతను చాలా ఉదార స్వభావంను మరియు తెలివిని కల్గియుండేవారు. ఎదుటి వ్యక్తి ఆలోచనలను త్వరగా చదవగలిగేవారు.

డాక్టర్ యూసఫ్ సాహిబ్ ఇలా తెలిపారు, “సోదరుడు హిల్మీ గారు చాలా నిజాయితీ పరుడు మరియు స్వచ్ఛమైనన అహ్మదీ. అతను అహ్మదీ కాకముందు కూడా, అతని మనస్తత్వం మరియు వ్యవహారాలు అహ్మదీల మాదిరిగానే ఉండేవి. అందువల్ల, అతను జమాత్ గురించి తెలుసుకున్న వెంటనే అతను బైఅత్ చేసాడు. బైఅత్ చేసిన తరువాత, అతను అహ్మదీయత్ గురించి ఉలమాలు మరియు ఇతర స్థానికులతో మాట్లాడేవారు. దాని కారణంగా అతను తన కుటుంబం నుండి చాలా వ్యతిరేకత మరియు ఇబ్బందులను ఎదుర్కొన్నారు. తన చివరి రోజుల్లో ప్రత్యర్థుల వల్ల మార్గమధ్యంలో చాలా కష్టాలు, ఆపదలు ఎదురైనా జుమా నమాజ్ లేదా మరేదైనా సమావేశానికి ముందుగా వచ్చేవారు. నిజానికి అతనికి ఇబ్బందులు మరియు మార్గ మధ్యలో వ్యతిరేకుల నుండి ఆపద ఉండేది. ఆర్థిక పరమైన ఇబ్బందులలో ఉన్నప్పటికి కూడ జమాఅత్ యొక్క చందాలను ఇతరుల కంటే ముందు చెల్లించేవారు. జమాత్ మరియు దాని విశ్వాసాలు ప్రపంచమంతటా వ్యాపించాలనేది అతని కోరిక, ఎందుకంటే అవి మానవాళి యొక్క అన్ని సమస్యలకు పరిష్కారాన్ని అందిస్తాయి. అతను తన ఇంటిని మరియు తన భూమిలో కొంత భాగాన్ని జమాత్కు ఇవ్వాలని సంకల్పించారు. తద్వారా అక్కడ ఒక మసీదు మరియు జమాత్ ప్రధాన కార్యాలయాన్ని నిర్మించవచ్చును అని భావించారు. అయితే అతని వ్యతిరేక బంధువులు దీనిని జరగకుండా ఆపారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతని స్థానాన్ని ఉన్నతీకరించి, అతని పిల్లలను అతని ప్రార్థనలకు గ్రహీతలుగా చేయును గాకా!. అతని పిల్లలు మరియు బంధువులు అహ్మదీయత్, నిజమైన ఇస్లాంను అర్థం చేసుకొందురు గాకా!. మరియు శాంతి భద్రతలను వీక్షించుదురు గాకా!. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారి ప్రాంతంలో శాంతిని నెలకొల్పుగాకా!. అణచివేతదారులను అరికట్టుగాకా!. వారిని దౌర్జన్యమును అంతం చేయుగాకా!.

ఇజ్రాయెలీలు కూడా హిజ్బుల్లాను ఎదుర్కోవడానికి లెబనాన్తో తన సరిహద్దులో సైనిక చర్యను ప్రారంభిస్తోంది, దీని ఫలితంగా పరిస్థితులు మరింత దిగజారిపోతాయి. అదేవిధంగా, యెమెన్లోని హౌతీ తెగపై అమెరికా మరియు బ్రిటన్లు సైనిక ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ అంశాలన్నీ యుద్ధాన్ని మరింత విస్తరింపజేస్తున్నట్లుగా, వ్యాపింప జేస్తున్నట్లుగా చాలా ఉంది. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మానవాళికి అవగాహన మరియు జ్ఞానాన్ని ప్రసాదించుగాకా!.

రెండవ ప్రస్తావన జర్మనీలో మిషనరీగా పనిచేస్తున్న హైదర్ అలీ జాఫర్ సాహిబ్ భార్య అమతుల్ నాసిర్ జాఫర్ సాహిబా గారిది. కొద్ది రోజుల క్రితం ఆమె మరణించింది. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. అల్లాహ్ దయ వల్ల ఆమె ఒక మూసియా. ఆమెకు భర్తతో పాటు కొడుకు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. ఆమె తల్లి గారి తండ్రి అయిననా చౌదరి అమీనుల్లా సాహిబ్ గారు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిసలం గారి సహచరుడు. హైదర్ అలీ జాఫర్ సాహిబ్ ఇలా వ్రాశారు. “నేను మిషనరీని. కావున వివిధ సమయాల్లో వివిధ ప్రాంతాలలో సేవ చేశాను. ఈ క్రమంలో ఆమె సుమారు 12 సంవత్సరాలు నా నుండి దూరంగా జీవించింది, కానీ దాని గురించి ఒక్కసారి కూడా నాకు ఫిర్యాదు చేయలేదు. ఒకసారి, ఏదో సమస్య తలెత్తి ఆమెను అది చాలా ఇబ్బందికి గురిచేసింది. అందుకు నేను ఆమెతో “ఇంతకు ముందు ఎందుకు ఈ విషయాన్ని చెప్పలేదని” ఆమెను అడిగాను. అందుకు ఆమె స్పందిస్తూ, ఫీల్డ్లో పనిచేస్తున్నప్పుడు మీకు ఎలాంటి ఆటంకం కలిగించకూడదని చెప్పలేదని సమాధానం ఇచ్చింది. ఫ్రాంక్ఫర్ట్లో, ఆమె బైటస్ సుబూహ్ జమాత్కు లజ్నా ఇమాయిల్లా స్థానిక అధ్యక్షురాలిగా కూడా పనిచేసింది. ఖిలాఫత్ జూబ్లీ జరిగిన సంవత్సరంలో, ఆమె ఫ్రాంక్ఫర్ట్ అధ్యక్షురాలిగా సేవ చేసింది. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఆమే నమాజ్ మరియు ఉపవాసాలను చాలా క్రమబద్ధముగా, నిష్టాపరతతో పూర్తి చేసేవారు. ఆమె తహజ్జుద్ సల్పేవారు. మరియు క్రమం తప్పకుండా పవిత్ర ఖురాన్ పఠించేది. ఆమె చాలా దాతృత్వం మరియు దయాదక్షిణ్యాలు కల్గినవారు. సమయానికి చందాలను చెల్లించేవారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆమెకు తన దయ మరియు క్షమాపణను ప్రసాదించుగాకా!.

తదుపరి ప్రస్తావన ఘట్యాలియన్కు చెందిన హబీబ్ ఉల్లా ఖలోన్ సాహిబ్ భార్య నాసిమ్ అక్తర్ సాహిబా గారిది. ఆమె ఇటీవల మరణించింది. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో, ఆమె ఒక మూసియాగా ఉంది మరియు ఆమె మరణానికి ముందు తన వసీయత్ చందా మొత్తాన్ని చెల్లించింది. ఆమె తన జీవితకాలంలో తన ఆస్తి నుండి రావాల్సిన భాగాన్ని కూడా చెల్లించింది. భర్తతో పాటు ఆమెకు ఆరుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆమె జీవితకాలంలో ఆమె కుమార్తెలలో ఒకరు మరణించారు. ఆమె తన పిల్లలను ఎంతో ప్రేమగా పెంచింది మరియు వారికి విద్యను అందించింది. ఆమె నలుగురు కుమారులు జీవిత సమర్పితులు. ఆమె కుమారులలో ఒకరైన నవీద్ ఆదిల్ సాహిబ్ లైబీరియాలో మిషనరీ-ఇన్చార్జ్గా పనిచేస్తున్నారు. క్షేత్రస్థాయిలో సేవలందించడం వల్ల ఆమె అంత్యక్రియలకు హాజరు కాలేకపోయాడు. అతను ఇలా వ్రాశాడు, “హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి కాలంలో బైఅత్ చేసిన ఆమె తండ్రి మౌలా బక్ష్ సాహిబ్ ద్వారా అహ్మదీయత్ ఆమె కుటుంబంలోకి ప్రవేశించింది. ఆమెకు గణనీయమైన మతపరమైన జ్ఞానం ఉంది. కొన్నిసార్లు, ఆమెను కలిసే వ్యక్తులు ఆమె అధికారిక విద్య గురించి అడిగేవారు, అయినప్పటికీ, ఆమెకు పెద్దగా లౌకిక విద్య లేదు. ఆమె తరచూ ఇలా చెప్పేది, మతపరమైన జ్ఞానం పట్ల ఆమెకు ఆసక్తి తన తండ్రి నుండి వచ్చిందని, ఎందుకంటే అతను మసీదులో దర్సు మరియు ఉపన్యాసాలు విని ఇంటికి వచ్చిన తరువాత వాటిని తప్పకుండా కుటుంబ సభ్యులకు తెలియజేసేవారు. (అందుకే, తల్లిదండ్రులు ఇంట్లో అలాంటి చర్చలు జరిపితే గొప్ప ప్రభావాన్ని చూపుతారు.) జమాత్ మరియు ఖిలాఫత్ పట్ల ఆమెకున్న ప్రేమ అపరిమితమైనది. ఆమె నిర్భయమైనది మరియు ఆమె గొప్ప విశ్వాసం కల్గియున్నది. జమాత్ మరియు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంకు వ్యతిరేకంగా వినడాన్ని ఆమె సహించలేకపోయింది. ఆమె క్రమం తప్పకుండా

నమాజ్‌లను చేసేది. మరియు తహజ్జుద్ ప్రార్థన కూడా చేసేవారు. ఆమె తన జీవితంలోని చివరి కొన్ని సంవత్సరాలలో తప్ప క్రమం తప్పకుండా ఏత్‌కాఫ్‌ను పాటించారు. ఆమె రంజాన్‌లో పవిత్ర ఖురాన్‌ను మూడు నుండి నాలుగు సార్లు పూర్తి చేసేవారు. ఆమె ఎప్పుడూ అల్లాహ్‌ను స్మరించుకుంటూ దురూద్ పఠించేది. ఒకసారి ప్రమాదవశాత్తు కిందపడి కాలు విరిగింది. ఆ సమయంలో, ఇది రాస్తున్న ఆమె కుమారుడు ఆదిల్ సాహిబ్ ఇలా తెలిపారు. నేను , నా సోదరుడు ఆమెతో ఉన్నాము. మేము తిరిగి వెళ్ళే సమయానికి, ఆమె పడిపోయింది మరియు ఆమె కాలు విరిగింది. అప్పుడు కూడ మీరు మీ డ్యూటీలకు వెళ్లిపొండి అని మమ్ము పంపించి, పక్క ఊరి నుంచి అల్లుడిని పిలిపించి అతనితో ఆసుపత్రికి వెళ్లింది. తన కుమారులకు మాత్రం మీరు ధార్మిక సేవ కొరకు వెంటనే వెళ్ళాలి అని పంపించింది.

నవిద్ ఆదిల్ సాహిబ్ మరల ఇలా తెలిపారు. "ఏడేళ్ల తరువాత, నేను సెలవులకు వెళ్ళాను. వారిని కలుసుకున్నాను. ఆ సమయంలో వారు నాతో ఇలా అన్నారు. జీవితం మరియు మరణం దేవుని చేతిలో ఉన్నాయి. ఎవరికీ సమయం ఎప్పుడు వస్తుందో చెప్పలేం. ఒకవేళ ఏదైన జరిగినా కూడ నీవు నీ డ్యూటిని వదిలి పెట్టి రాకూడదు. నిన్ను నియమించిన చోటనే నీవు ఉండుము. అందుకే వీరు వారి సెంటర్‌లోనే ఉన్నారు. తల్లి జనాజ నమాజ్‌లో కూడ పాల్గొనలేక పోయారు.

తదుపరి ప్రస్తావన బషీరాబాద్ రాష్ట్రానికి చెందిన రషీద్ అహ్మద్ జమీర్ సాహిబ్ భార్య అయినా ముబారక బేగం సాహిబా గారిది. వారు కూడ కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. వారి తండ్రి గారైన బహవుల్ హక్ సాహిబ్ ద్వారా ఆమె కుటుంబంలోకి అహ్మదియ్యత్ ప్రవేశించింది, వారి తండ్రిగారు 1948లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి చేతిలో బైఅత్ చేశారు. ఆమె అసాధారణమైన లక్షణాలను కలిగి ఉంది. ఆమె క్రమం తప్పకుండా రోజువారీ ఐదు నమాజ్‌లతో పాటు తహజ్జుద్ నమాజ్‌ను కూడ చేసేవారు. ఆమె జమాత్‌కు నిస్వార్థంగా సేవ చేసిన ధర్మబద్ధమైన మరియు సద్గుణ మహిళ. ఆమెకు వివిధ హోదాల్లో జమాత్ సేవ చేసే అవకాశం లభించింది. ఆమె సదర్ లజ్నాగా కూడా పనిచేసింది. ఆమె దాదాపు తన జీవితమంతా జమాత్ సేవలో గడిపింది. ఆమె వందలాది మంది బాలబాలికలకు పవిత్ర ఖురాన్ నేర్పించింది. ఆమె ముసుగును చాలా జాగ్రత్తగా ధరించేవారు. అమ్మాయిలలో ఈ అలవాటును పెంపొందించింది. మానవాళికి సేవ చేయడంలో ఆమె చురుకుగా పాల్గొనేవారు. ఆమె పేదలు మరియు వితంతువుల అవసరాలను తీర్చేవారు. ఆమె చాలా మంది పేద మరియు అనాథ బాలికలకు పెళ్లిళ్లు చేయడానికి సహాయం చేసింది. ఆమె చాలా మంది అమ్మాయిలకు కుట్టుపని, అల్లికలను నేర్పింది. ప్రతి శుక్రవారం, ఆమె జుమా నమాజ్ కోసం రెండు గంటల ముందు మసీదుకు వెళ్లి మహిళల ప్రాంతాన్ని స్వయంగా శుభ్రం చేస్తుండేవారు. ఆ తర్వాత, ఆమె నఫిల్ నమాజ్‌లను చదువేవారు. ఆమె చాలా నమ్మకంగా మరియు విశ్వసనీయతగా నడుచుకునేవారు. ఆమె విశ్వసనీయత కారణంగా చాలా మంది మహిళలు తమ నగలు మరియు డబ్బును భద్రంగా దాచమని ఆమెకు అప్పగించేవారు. ఆమె ఎప్పుడూ ఎవరితోనూ గొడవ పడలేదు, అగౌరవంగా ప్రవర్తించలేదు. ఆమె చాలా ఉన్నతమైన నైతికతను కలిగి ఉండేవారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ దయతో, ఆమె ఒక మూసియా. ఆమె వసీయత్ పథకంలోకి ప్రవేశించినప్పుడు, ఆమె తన కుమార్తెలను కూడా చేర్చుకుంది. ఈ విధంగా, ఆమె తన గ్రామంలోని ఇతర మహిళలను కూడా వసియ్యత్ వ్యవస్థలో చేరమని ప్రోత్సహించింది. ఆమెకు భర్తతో పాటు కుమారుడు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. ఆమె సియెరా లియోన్‌లోని రకీమ్ ప్రెస్‌లో పనిచేస్తున్న మిషనరీ ఉస్మాన్ అహ్మద్ సాహిబ్ మరియు బుర్కినా ఫాసోలో సేవ చేస్తున్న మిషనరీ సాదత్ అహ్మద్ సాహిబ్‌కు అత్తగారు. ఈ మిషనరీలను వివాహం చేసుకున్న ఆమె కుమార్తెలిద్దరూ ఆమె చివరి క్షణాల్లో ఆమెతో ఉండలేకపోయారు. వారు పనిచేస్తున్నజమాఅత్‌లోనే వారు ఉన్నారు. ఆమె కుమార్తె ఆసిఫా సాహిబా ఇలా వ్రాసారు. "నా భర్త ఉస్మాన్ అహ్మద్ సాహిబ్‌తో కలిసి సియరా లియోన్‌లో సేవ చేసే అవకాశం నాకు లభించింది. క్షేత్ర స్థాయిలో సేవ చేయడం వల్ల మా అమ్మ అంత్యక్రియలకు హాజరు కాలేకపోయాను. అదే విధంగా, నా చెల్లెలు మరియం బుష్రా బుర్కినా ఫాసోలో ఉంది. ఆమె కూడ హాజరు కాలేదు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి ఓర్పు మరియు శక్తిని ప్రసాదించుగాకా!, మృతురాలిపై దయ మరియు క్షమాగుణంను కురిపించుగాకా!. ఆమె పిల్లల కోసం ఆమె ప్రార్థనలు నెరవేరును గాకా!.

ఆమీన్.

ప్రపంచంలో రెండు రకాల ఉనికిలు మనుగడలో ఉన్నాయని అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ షరీఫ్‌లో ఉదాహరణగా తెలిపాడు. మొదటి ఉనికి కేవలం తాత్కాలికమైనది మరియు సమయం సందర్భములను అనుసరించి వెలుగులోకి వస్తుంది. వాటిలో మానవ జాతికి చెందిన ఏ తెగకు ఎలాంటి నిజమైన ప్రయోజనం, లాభం ఉండదు. రెండవది ఈ ప్రపంచపు వ్యవస్థలో భాగమైనది. దాని వలన ప్రజానికానికి ఏదో ఒక విధమైన ప్రయోజనం మరియు లాభములు కల్గుతుంటాయి. ముందు ప్రస్తావించినవి ప్రపంచంలో నురుగు వలే పైకి ఎగురుతుంది. మరల అదే నురుగు వలే నేలపై కూలిపోతుంది. కాని తరువాత ప్రస్తావించినవి స్థిరముగా ఉంటాయి. వాటికి ప్రపంచంలో నిలకడ ఉంటుంది. ఈ క్రమంలోనే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. **అమ్మజబదు ఫయజ్‌హబు పుఫాఅన్ వ అమ్మ మా యన్‌ఫఉన్నాస ఫయమ్‌కుసు ఫిల్ అర్‌జి (అర్రాద్:18)** అనగా నురుగును పోలినటు వంటి వస్తువులు అప్పుడప్పుడు వస్తుంటాయి, పోతుంటాయి. కాని ప్రయోజనకరమైన వస్తువులు స్థిరముగా ఉంటాయి. ప్రపంచంలో వాటికి నిలకడ కూడ ఉంటుంది. ఈ సూత్ర ప్రాయంగా మనం పూర్వపు గ్రంథాలపై దృష్టిని కేంద్రీకరించినచో " ప్రపంచానికి ఏదో ఒక విధముగా ప్రయోజనకరమైన వాటిని అల్లాహ్ తాలా ఏదో ఒక కారణంతో వాటి స్థిరత్వమునకు కొన్ని ఏర్పాట్లను చేశాడనే ఆనంద ధాయకమైన దృశ్యం మనకు కనిపిస్తుంటుంది. ఎంతగా అంటే అతి సూక్ష్మమైన ప్రాణులను మరియు చులకనగా చూసే ఔషద మొక్కల జీవనాన్ని కొనసాగించు వ్యవస్థను ఏర్పాటు చేశాడు. అవి కనుమరుగు కాకుండ మరియు మొలకెత్తకుండా అడ్డుకునే వారదులన్నింటి నుండి కాపాడబడుటకు సృష్టియొక్క రహస్య హస్తము పనిచేస్తూనే ఉన్నది. పూర్వ గ్రంథాలను శ్రద్ధతో అధ్యాయనం చేసినచో " మానవజాతికి ఎంత ఎక్కువగా ప్రయోజనాత్మకమైన వస్తువులు ఉన్నాయో వాటిని అల్లాహ్ తాలా అంతే జాగ్రతగా రక్షించే ఏర్పాట్లను, పటిష్టమైన విశాల వ్యవస్థను ఏర్పాటు చేశాడు " అనే రహస్యము కూడ మనకు తెలుస్తుంది. ఖుర్‌ఆన్ షరీఫ్ ను రక్షించు వాగ్దానము కూడ ఈ కోవలోకి చెందినదే. అందుకే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. **ఇన్నా నహ్‌ను నజ్జల్‌న జ్జిక్‌ర వ ఇన్నా లహు లహాఫిజూన్** (హిజర్:10) అనగా దైవ గ్రంథమైన ఖుర్‌ఆన్ ఒక శాశ్వతమైన జ్ఞాపకంగా నిర్ధారించబడింది. అంతేగాకా దాని ద్వారా ప్రళయ దినము వరకు ప్రజలను మేల్కొలుపుతూ ఉండాలని అల్లాహ్ తాలా కోరుకుంటున్నాడు కావున అందుకే అల్లాహ్ తాలాయే స్వయముగా ఖుర్‌ఆన్‌ను కాపాడుతానని తెల్పినాడు. అంతేగాకా బహిర్గతముగా మరియు భావపరంగా రెండు విధాలుగా సురక్షితముగా ఉండునట్లుగా ఎల్లప్పుడు తగిన ఏర్పాట్లు చేస్తానని తెల్పినాడు. ఒక విధముగా చెప్పదలచినచో ఖుర్‌ఆన్ ను రక్షించు అంశంను " జికర్ " అనే చిన్న పేరులో పొందుపర్చినాడు.

ఇదే పరిస్థితి ప్రవక్తుత్వంనకు చెందినది. అల్లాహ్ తాలా ఎప్పుడైన ఈ ప్రపంచం అతి పెద్ద విపత్తుకు, అల్లరులు, అలజడులకు గురి అవుతున్నట్లుగా చూసినచో ఈ ప్రపంచాన్ని సంస్కరించాలని సంకల్పించుకుంటాడు. అలాంటప్పుడు అతడు ఒక వ్యక్తిని తనవైపు నుండి ప్రవక్త లేదా సందేశహరుడిగా ప్రకటిస్తూ అవతరింపజేస్తాడు. కాని ఈ ప్రవక్త కూడ ఒక మనుష్యుడే కాబట్టి మానవ మనుగడను అనుసరించి వారి జీవితం కూడ కొన్ని లెక్కించు సంవత్సరాల కంటే అధికముగా ఉండదు. ఇలాంటి పరిస్థితులలో అల్లాహ్ తాలా ఆ ప్రవక్త ఆకాంక్షను విజయవంతం చేయడం కోసం, తుది స్థాయి వరకు చేర్చడం కోసం అట్టి ప్రవక్త మృతి చెందిన తరువాత కూడ ఆ ప్రవక్త ప్రారంభించిన కార్యము తన సంపూర్ణ స్థాయికి చేరుకోవడం కోసం ఏదో ఒక విధానమును తప్పకుండా ఏర్పాటు చేయవలసి ఉంటుంది. అదే విధముగా అల్లాహ్ తాలా యొక్క ప్రవక్త అవతరణ ద్వారా ప్రారంభమయ్యే సంస్కరణ, ప్రపంచంలో స్థిరపడి, కొనసాగించబడుటకు ఒక దైవ వ్యవస్థను దానినే ఒక విధముగా ప్రవక్తుత్వ పరిపూర్ణతగా చెప్పబడునట్టి దానిని ఖిలాఫత్ అనే పేరుతో పిలువడం జరుగుతుంది. అంతేగాకా అల్లాహ్ తాలా యొక్క సాంప్రదాయ మేమనగా, ప్రతి వైభవంతుడైన ఒక ప్రవక్త తరువాత అతని కర్తవ్యమును పరిపూర్ణ స్థాయికి చేరవేయడం కోసం ఖలీఫాల పరంపరను స్థాపించుతాడు. ఈ ఖలీఫాలు స్వయముగా ప్రవక్తలు లేదా అవతారులుగా పిలువబడరు. కాని ప్రవక్తల నుండి బోధనలను మరియు శిక్షణలను పొంది వారి దైవకార్యమును అర్థం చేసుకునేవారు మరియు ఆ పరంపరను ముందుకు తీసుకవెళ్ళువారు అవుతారు. వారు దేవుని దైవవాణి ద్వారా నిలబడకున్నను వారు అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక ధర్మం మేరకు ప్రవక్త మృతిచెందిన తరువాత ఎవరినైతే అల్లాహ్ తాలా ఇట్టి బాధ్యతలను చేపట్టుటకు ఇష్టపడుతాడో వారే ఖిలాఫత్ అనే బాధ్యతను చేపట్టు విధముగా అల్లాహ్ స్వయముగా ఏర్పాట్లు చేస్తాడు.

# హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఉపన్యాసములు మరియు ప్రసంగాల నుండి ప్రయోజనాన్ని పొందు ప్రాధాన్యత మరియు శుభములు

**యా అయ్యుహల్లజీన ఆమనూ ఇస్తజీబూ లిల్లాహి వ లిర్రసూలి ఇజా దఆకుం లిమా యుహ్యీకుం (అన్ఫాల్:25)**

ఓ విశ్వాసులారా! అల్లాహ్ మరియు అతని ప్రవక్త మిమ్ములను బ్రతికించుటకు పిలిచినప్పుడు ఉపస్థితులగుడు.

**లిల్లజీన స్తజాబూ లిరబ్బిహిముల్ హుస్నా వల్లజీన లం యస్తజీబూ లహు లౌ అన్నలహు మ్మా ఫిల్ అర్జి జమీఅన్ వ్వ మిస్‌లహు మఅహూ లఫ్‌తదూ బిహీ ఉలాయిక లహుం సూఉల్ హిసాబ్ వమావాహుం జహన్నము వ బిఇసల్ మిహాద్ (అర్రఅద్: 19)**

అనగా: తమ ప్రభువు పిలుపును అనుసరించిన వారికి మేలు కలుగును. అతని పిలుపునను సరించని వారు, భూమి నందున్న దంతయు, దానికి సమానముగా ఇంకానున్నను దానిని ఒసంగితమ ప్రాణములను తక్కించుకొనుటకు వారు ప్రయత్నింతురు. చాలా దుర్గణన వున్నవారు వీరే. వారి నివాసము నరకము. అది ఎంతో నిష్ఠుర ప్రదేశము.

గౌరవనీయులైన సభాధ్యక్షుల వారు, ప్రముఖ శ్రోతలారా! ఈ భవదీయుడి ఉపన్యాస శీర్షిక " హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఉపన్యాసములు మరియు ప్రసంగాల నుండి ప్రయోజనాన్ని పొందు ప్రాధాన్యత మరియు శుభములు" గా నిర్ణయించబడింది.

శ్రోతలారా! మనం ఎంతో అదృష్టవంతమైన జమాఅత్‌కు చెందినవారము. అల్లాహ్ తాలా దయానుగ్రహాల వలన నేటి కాలంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదేశాల మేరకు ఇమాం మహ్దీ మరియు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను స్వీకరించు మరియు ప్రవక్తుత్వ విధానంలో కొనసాగునట్టి ఖిలాఫత్ పట్ల విధేయతను చూపుతూ ఫలితముగా వైభవంతమైన ఆధ్యాత్మిక మరియు బాహ్య శుభముల భాగ్యమును మనము పొందుతున్నాము. ఇమాం మహ్దీ అలైహిస్సలాం ఎంత గొప్ప స్వభావికులు అనగా వారిని గూర్చి అల్లాహ్ తాలా " వారు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ప్రతీక " అని తెల్పినాడు. కావున జుమా అధ్యాయంలో అల్లాహ్ తాలా ఈ విధముగా పేర్కొన్నాడు.

**హువల్లజి బఅస ఫిల్ ఉమ్మియీన రసూలన్ మ్మిన్‌హుం యత్‌లూ అలైహిం ఆయాతిహీ వయుజక్కీహిం వయుఅల్లిముహుల్ కితాబ వల్ హిక్‌మత వ ఇన్ కానూ మిన్ ఖబ్‌లు లఫీ జలాలిన్ మ్ముబీన్.**

అనగా : నిరక్షరాస్యులలో వారిలో నుండే ఒక గొప్ప ప్రవక్తను నియమించిన వాడే అతడు. అతడు వారికి అతని సూక్తులు చదివి వినుపించును. వారిని పవిత్రులుగా చేయును. వారికి గ్రంథము మరియు వివేకపు బోధనలను బోధించును. దీనికి ముందు వారు నిశ్చయముగా స్పష్టమైన దుర్మార్గములలో పడియుండిరి.

మరల తదుపరి సూక్తిలో ఇలా తెలిపాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి శుభప్రదమైన అవతరణ ఏ విధముగానైతే ఇస్లాం ప్రథమ కాలంలో జరిగినదో అదే విధముగా ఇస్లాం చివరి కాలంలో కూడ ప్రతీకగా అవతరించ బడుతారు. ఆ సమయంలో కూడ వారు ఈ పనులనే నెరవేర్చుదరు. కావున ఇలా తెలిపాడు.

**వ ఆఖరీన మిన్‌హుం లమ్మా యల్‌హఖూ బిహిం వహువల్ అజీజుల్ హకీం.**

అనగా వారిలో నుండే ఇంత వరకు వారితో కలియని ఇతరుల వైపు కూడ (ఇతనిని పంపెను) అతడు శక్తిమంతుడు, వివేక వంతుడు.

కావున ఒక విధముగా చెప్పదలచినచో ఇమాం మహ్దీ మరియు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి అవతరణ నిజానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణగానే భావించవచ్చును. ఇస్లాం ప్రారంభ కాలంలో అవతరించినప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేపట్టిన బాధ్యతలే ఇమాం మహ్దీ మరియు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బాధ్యతలుగా పేర్కొనబడ్డాయి. అనగా అల్లాహ్ యొక్క సూక్తులను చదివి వినిపించడం, మనస్సులను పవిత్రముగా చేయడం, ఖుర్‌ఆన్ బోధనలను మరియు అందులో పేర్కొనబడిన వివేకములను వివరించడం. గత పూర్వీకులు కూడ ఈ సూక్తిని విశ్లేషిస్తూ అవతరించబోవునట్టి మహ్దీలో ప్రవక్తలందరికి నాయకుడైన సల్లల్లాహు అలైహి వసల్లం గారి తేజస్సులు అంతర్లీనమై ఉంటాయి అని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే హజ్రత్ షా వలి ఉల్లాహ్ సాహెబ్ ముహద్దిస్ దిల్లి గారు తమ పుస్తకం అల్ ఖైరుల్ కసీర్‌లో ఇలా పేర్కొన్నారు.

అర్థం: హజ్రత్ షా వలీ ఉల్లాహ్ సాహెబ్ ముహద్దిస్ దిల్లి గారు ఒక భవిశ్యవాణి రూపంలో ఈ విధముగా పేర్కొన్నారు: " ప్రవక్తల నాయకులు సల్లల్లాహు అలైహి వసల్లం గారి తేజస్సులను తమలో అంతర్లీనం చేసుకొను హక్కును మసీహ్ మౌవూద్ కల్గియుండును. మసీహ్ మౌవూద్ అవతరించినప్పుడు ఒక సాధారణ సమాజీకుడిగానే అవతరించునని ప్రజలు భావిస్తున్నారు. కాని అలా కాదు. నిజానికి వారు ముహమ్మద్ (స) పేరు భావమును మరియు హుజూర్ (స) గారి స్వచ్ఛమైన ప్రతీకగా నిలిచెదరు. " **(జుమా ప్రసంగం హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా 5 ఏప్రిల్ 1985)**

శ్రోతలారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు వర్తమాన ఇమాం గారికి ఉండవలసిన ఏయే శక్తులను గూర్చి ప్రస్తావించారో వాటిలో ఒకటి అపారమైన విజ్ఞానం. అనగా అల్లాహ్ తాలా తాను అవతరింపజేయు నట్టి ఖలీఫాకు ధార్మిక మరియు ప్రాపంచిక విజ్ఞానం అపారముగా అనుగ్రహించును. వారు అలైహిస్సలాం ఈ విధముగా తెల్పుచున్నారు.

"మూడవ శక్తి అపారమైన విజ్ఞానం. ఇది ఇమాం కొరకు తప్పనిసరి. ఈ ప్రత్యేకత తప్పకుండా ఉండాలి. ఎందుకనగా ఇమాం అనే పదంలో ఉన్నటు వంటి భావము అన్ని వాస్తవికతలు, సత్యములు మరియు అభిమానంనకు కావలసిన అభిష్టము మరియు సత్యత, విధేయతలో ప్రగతని సాధించుటను కోరుకుంటుంది. అందుకే వారు తమ ఇతర శక్తియుక్తులన్నింటిని ఈ సేవలోనే ఖర్చు చేస్తుంటారు. అంతేగాకా ఎల్లప్పుడు **రబ్బిజిద్‌ని ఇల్‌మా** అనే దుఆ చేస్తూ ఉంటారు. ముందు నుండే అందుకు కావలసిన ఆసక్తి, కృషి పట్టుదల వారిలో ఉంటాయి. అందుకే అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారికి అపారమైన పరిజ్ఞానం లభిస్తుంటుంది. అంతేగాకా అతని కాలంలో మరేవరు కూడ ఖుర్‌ఆన్ భావాలను , మహత్యముల ప్రాధాన్యతలను, సత్య నిదర్శనంను వివరించు ప్రక్రియలో వారికి సమానులుగా ఉండరు. వారికి ఉన్నటు వంటి పరిజ్ఞానం ఇతరుల విజ్ఞానంను సరిచేయుటకు దోహద పడుతుంది. ఒకవేళ ఏదేని ధార్మిక విషయంలో ఎవరి అభిప్రాయమైన వారి అభిప్రాయానికి భిన్నముగా ఉన్నచో వారి అభిప్రాయమే సరైనదై ఉంటుంది. ఎందుకనగా సత్యప్రదమైన పరిజ్ఞానంను గ్రహించడంలో దివ్యతేజస్సు అతనికి సహాయం చేస్తుంది. అలాంటి కిరణాలతో ప్రకాశించునట్టి అట్టి తేజస్సు ఇతరులేవరికి అనుగ్రహించబడదు. **వ జాలిక ఫజులుల్లాహి యూతీహి వన్‌య్యాషౌ** .కావున ఏ విధముగానైతే ఒక కోడి కోడిగ్రుడ్లను తన రెక్కల క్రిందికి తీసుకొని వాటిని కోడి పిల్లలుగా చేస్తుందో , మరల ఏ విధముగానైతే ఆ పిల్లలను తన రెక్కల క్రిందికి తీసుకొని తన సామర్థ్యములను వాటిలోకి చేరవేస్తుందో అదే విధముగా ఈ వ్యక్తి కూడ తన ధార్మిక పరిజ్ఞానం ద్వారా తమ అనుచరులను వివేకవంతులుగా తీర్చి దిద్దుతారు. అంతేగాకా వారి నమ్మకం మరియు పరిజ్ఞానంను కూడ పెంపొందిస్తారు.

అంతేగాకా ఆ తోటకు అల్లాహ్ తాలా వైపు నుండి తోటమాలిగా నియమించ బడుతాడు. కావున ప్రతి ఆరోపణకు సమాధానం ఇవ్వడం, ప్రతి ఆరోపకుడి నోటిని మూయించడం అతని బాధ్యత అవుతుంది. కేవలం ఆరోపణలకు సమాధానం ఇవ్వడమే కాకుండా ఇస్లాం యొక్క విశిష్టతలను మరియు ప్రత్యేకతలను ప్రపంచం ముందు ప్రస్తావించడం కూడ అతని బాధ్యతయే అవుతుంది. కావున ఇలాంటి వ్యక్తి చాలా గౌరవించబడుటకు మరియు ప్రశంసించబడు హక్కును కల్గియుంటాడు. ఎందుకనగా అతని ఉనికి ద్వారా ఇస్లాం యొక్క సజీవత్వం బహిర్గతమవుతుంది. అంతేగాకా అతడు ఇస్లాంకు తలమానికంగా మరియు అతని దాసులందరిపై సత్యనిదర్శకుడిగా నిలుస్తాడు. కావున అతనిని వీడడం ఏ ఒక్కరికి కూడ అనుమతించ బడదు. ఎందుకనగా అతడు అల్లాహ్ తాలా యొక్క సంకల్పం మరియు అభిష్టం మేరకు ఇస్లాం గౌరవాన్ని కాపాడు మురబ్బిగా మరియు ముసల్మానులందరి సానుభూతి పరుడిగా, ధార్మిక మహత్యముల పరిదిని ఆధీనపర్చుకున్న వాడిగా నిలుస్తాడు. ఇస్లాం మరియు అవిశ్వాసం అనే ప్రతి ఓడరేవులలో అతడే సహాయకుడిగా నిలుస్తాడు. అతని పవిత్రమైన మనస్సుయే అవిశ్వాస స్వాభావంను దూరం చేస్తుంది. అతడు రేపటి ఆశాకిరణంగా మిగిలిన వారందరు అతని భాగాలుగా పనులు చేస్తుంటారు."

**(జరూరతుల్ ఇమాం, రూహాని ఖజాయిన్ సంపుటి 13, పేజీ 479-481)**

నేటి కాలంలో ప్రవక్తుత్వ విధానం ద్వారా వెలువడే ఆదేశాలు, ఉపదేశాలకు ఎలాంటి ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఉన్నది అనే విషయం దీని ద్వారనే తెలుస్తుంది.

ఇంతటి వైభవంతమైన ఖిలాఫత్ ను గూర్చి ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఈ ఖిలాఫత్ ప్రవక్తుత్వ విధానంపై కొనసాగుతుంది. ఈ పరంగా చూసినచో ఈ ఖిలాఫత్ దాని వైభవం మరియు స్థాయిలో ప్రవక్తుత్వ శుభములన్నింటిని కల్గియున్నది అర్థమవుతుంది.

హజ్రత్ అఖ్దస్‌మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఇట్టి ఖిలాఫత్‌ను అల్లాహ్ తాలా యొక్క ద్వితియ శక్తిగా పేర్కొంటూ జమాఅత్ ఈ క్రింది విధమైన శుభవార్తను అందించారు. " అల్లాహ్ తాలా దీని ద్వారా జమాఅత్‌కు అశేషమైన వైభవంతమైన శుభములను అనుగ్రహిస్తాడు. ఈ ఖిలాఫత్ ద్వారనే ఇస్లాం ప్రపంచ వ్యాప్తముగా విజయాన్ని సాధిస్తుంది. హుజూర్ (అ) ఇలా తెలిపారు.

"మీరు రెండవ శక్తిని చూడటము కూడ అనివార్యము. దాని రాక మీ కొరకు చాలా ఉత్తమమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయ దినము వరకు ఉండునది. నేను వెళ్ళేవరకు ఆ రెండవ శక్తి వెలువడదు. నేను వెళ్ళిన తరువాత అల్లాహ్ ఆ ద్వితియ శక్తిని మీ కొరకు పంపిస్తాడు. అది ఎల్లప్పుడు మీతోనే ఉండును. ఈ దైవ వాగ్దానం బరహీనే అహ్మదియ్యలో గలదు. ఆ వాగ్దానము నాకు సంబంధించినది కాదు. మీకు సంబంధించిన వాగ్దానమది. నేను నీ అనుయాయులు గల ఈ సంఘాన్ని ప్రళయ దినము వరకకు ఇతరులపై ఆధిక్యత ప్రసాదిస్తానని అల్లాహ్ తెలిపెను. " **(అల్ వసియ్యత్ పేజ :7)**

కావున అహ్మదియ్య ఖిలాఫత్ ఒక ద్వితియ శక్తి. దీని ద్వారా అల్లాహ్ తాలా ఖిలాఫత్ అభిమానులకు ప్రళయదినము వరకు ఇతరులపై ఆధిక్యతను ప్రసాదిస్తాను అని వాగ్దానం చేశాడు. ఈ ఆధిక్యతను సాధించుటకై మనకోసం ఒక నిబంధన గలదు. అదేమనగా మనం వర్తమాన ఖలీఫా గారి ఉపదేశాలను, ఆదేశాలను విధేయతతో కూడిన సంకల్పంతో ఆలకించి మనస్ఫూర్తిగా వాటిని ఆచరించవలెను. ఎందుకనగా ఇవి ఆకాశం నుండి వర్షించిన పాలను పోలియుండును. వీటిని గూర్చి వాటిని మనస్సులో మరియు మేధస్సులో పదిల పర్చుకోనుము అనే దైవవాణి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై అవతరించినది.

శ్రోతలారా! హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తాలా దైవవాణి ద్వారా ఇలా తెలిపాడు. " ఆకాశం నుండి పాలు వర్షిస్తున్నాయి. వాటిని పదిలపర్చుకొనుము. " **(తజ్‌కిర:558)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ దైవవాణిని వివరిస్తూ ఇలా తెలిపారు. యా అహ్మదు ఫాజతిర్రహ్మతి అలా షఫతీక కలామి ఉఫ్‌సహతు మిన్ లుదున్ని రబ్బేకరీం అనగా ఓ అహ్మద్ ! నీ పెదాల నుండి దైవవాణి (దైవ కరుణ) వెలువడుతున్నది. నీ వాక్యములు దేవుని వైపు నుండి విశ్లేషణలుగా మార్చబడ్డాయి.

ఇదే ఆ పాలు మరియు దైవ కరుణ. ఇవే నేడు ద్వితియ శక్తికి ప్రతీకలైన వారి నుండి మన వరకు చేరుతున్నాయి. **(తజ్‌కిర:558)**

ఈ ఆకాశ పాలు గత 125 సంవత్సరాలుగా మనపై ఇతరులపై వర్షిస్తూనే ఉన్నాయి. అహ్మదియ్య జమాఅత్ ప్రారంభమైన మొదటి ఖిలాఫత్ నుండి 5వ ఖిలాఫత్ వరకు గల చరిత్రను మనం చూసినట్లయితే మనకు స్పష్టముగా తెలియునట్టి విషయమేమనగా, ఈ వర్షం ప్రతి ఖిలాఫత్ కాలంలో వర్షించడమే కాకుండా, పరిస్థితులకు అనుకూలంగా ప్రపంచం మొత్తాన్ని ప్రయోజనాత్మకముగా తీర్చి దిద్దింది.

ఈ వర్షం విశ్వవ్యాప్తముగా వర్షించింది. అంతేగాకా ప్రాపంచిక రాజులకు కూడ మార్గదర్శకం చేసింది. వారికి రాజరికపు విధానాలను నేర్పించింది. ఇస్లామీయ బోధనలను అనుసరించి వారికి వారి బాధ్యతలను గూర్చి విడమర్చి చెప్పింది. మరోవైపు ప్రపంచపు ప్రతి వైజ్ఞానికుడిని అతడు అర్థశాస్త్రములో ప్రావీణ్యుడైనను, సామాజిక శాస్త్రములో ప్రావీణ్యుడైనను లేదా సామాన్య శాస్త్రములో ప్రావీణ్యుడైనను, లేదా వైద్య శాస్త్రములో ప్రావీణ్యుడైనను లేదా ఖగోళ శాస్త్రములో ప్రావీణ్యుడైనను, లేదా చారిత్రక ఘట్టాలలో ప్రావీణ్యుడైనను లేదా ధార్మిక శ్రాస్తములో ప్రావీణ్యుడైనను వారందరికి ఉత్తమమైన విధముగా మార్గదర్శకం చేసింది.

ప్రతి ఒక్కరి బలహీనతలను, తప్పిదాలను చూపెట్టింది. ఈ క్రమంలో చూసినచో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజి ద్వారా బరాహీనే అహ్మదియ్య ను బలపర్చుట అనే పుస్తకం, ఖుర్‌ఆన్ పాఠములు, వైద్యశాస్త్రముకు సంబంధించి వారి పుస్తకాలు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ అన్‌హు ద్వారా రాజకీయ నాయకులకు సలహాలు ఇవ్వడం, అర్థశాస్త్రముపై చేసిన ప్రసంగాలు, సామాన్య శాస్త్రములోని నిగూఢ అంశాలు, హుజూర్ రజి గారి దిబాచ తఫ్సీరుల్ ఖుర్‌ఆన్, తఫ్సీరే కబీర్, ఇస్లాం కా ఇఖ్తిసాది నిజాం, అహ్మదియ్యత్ అనగా నిజమైన ఇస్లాం, దావతుల్ అమీర్ వంటి అద్భుతమైన ప్రసంగాలు మరియు మహత్తరమైన రచనలు వెలువడినాయి.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ గారు బైతుల్లాహ్ నిర్మాణం యొక్క ఉద్దేశంను గూర్చిప్రపంచీకులకు మార్గదర్శకం చేయడం, ఆర్థిక పరమైన సమస్యలకు పరిష్కారం చూపడం కోసం ప్రసంగాలు చేయడం, పాకిస్తాన్‌కు చెందిన పాలకులు అహ్మదియ్య జమాఅత్‌కు వ్యతిరేకముగా ముస్లిమేతరులు అని చేసిన తీర్మాణంపై వారికి సమాధానాలు ఇవ్వడం, రాబోవు కాలంలో వెలువడే దుష్ప్రభావాలను గూర్చి చిత్రీకరించినట్లుగా నచ్చజెప్పడం. దానిని నేటి ఆ దేశ విజ్ఞానవంతులు కూడ అంగీకరించడం. ధార్మిక పరిజ్ఞానంనకు చెందిన ప్రచార, శిక్షణ ప్రసంగాలు మరియు ఉపన్యాసాలు. ప్రతీ అంశంను గూర్చి సూక్ష్మమైన విధముగా వివరణలు ఇవ్వడం. ఆ తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా గారు అధునాతనమైన సాంకేత పరిజ్ఞానంను గూర్చి ఖుర్‌ఆన్ కరీంలో పొందుపర్చిన అంశాలను వివరణాత్మకముగా తెలియజేయడం, ఈ క్రమంలో ప్రపంచీకుల ముందు ప్రశ్నోత్తర కార్యక్రమాల ద్వారా సంతృప్తి కరమైన సమాధానాలను అందించడం, హెూమియోపతికి చెందిన వైద్యంలో అపారమైన పరిశోధనలు. వాటి ద్వారా ప్రపంచానికి ప్రయోజనాత్మకమైన వైద్యంను అందించడం. నేడు హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇస్లామీయ చరిత్రపై పూర్తి ఆధారాలతో విశ్వాస భరితమైన జుమా ప్రసంగాలను ప్రసంగించడం, ప్రపంచదేశాలకు చెందిన పాలనాధిపతులకు లేఖలను వ్రాస్తూ, లెక్చర్లు ఇస్తూ ఇస్లామీయ బోధనల ద్వారా ప్రపంచ శాంతికి ప్రయత్నించడం. అదే విధముగా విశ్వాసభరితమైన విద్యా, విజ్ఞాన, ప్రచార మరియు వ్యవస్థీకృతమైన అంశాలపై జుమా ప్రసంగాల ద్వారా జమాఅత్ సభ్యులకు శిక్షణలు ఇవ్వడం. వారికి బైఅత్ యొక్క ఉద్దేశంను గూర్చి తెలియజేయడం. ఇవన్నియు కూడ ఆకాశం నుండి వర్షింపబడుచున్న పాలు. దీనిని గూర్చియే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంకు ఈ క్రింది విధముగా దైవవాణి అవతరించినది. ఆకాశం నుండి చాలా పాలు వర్షింపబడ్డాయి, వాటిని జాగ్రతపర్చుము. ఈ కరుణయే మొదటి శక్తికి ప్రతిరూపమైన ఉనికి పెదాల నుండి వెలువడినాయి. ఆ తరువాత నిరంతరం ద్వితియ శక్తి యొక్క ప్రతీకలైన మహోన్నతుల నుండి కూడ వెలువడుతూనే ఉన్నాయి.

శ్రోతలారా! అల్లాహ్ తాలా ఈ ఆధ్యాత్మిక శక్తులను ప్రథమ శక్తి మరియు ద్వితియ శక్తికి ప్రతీకలైన వారిపై రాత్రింభవళ్ళు అవతరింపజేయడమే కాకుండా, మన శారీరక మరియు ఆధ్యాత్మిక జీవితానికి తప్పనిసరి అని నిశ్చయించినాడు. అంతేగాకా విశ్వాసులకు ఈ విధముగా తెలిపాడు. ఎప్పుడైతే అల్లాహ్ మరియు అతని ప్రవక్త మీకు ఆధ్యాత్మిక జీవితాన్ని అందించుటకు పిలిచినచో వారి మాటలను శ్రద్ధతో వినండి!, ఆపై వారి పిలుపుకు సమాధానాలు కూడ ఇవ్వండి!. వారి మాటలను మీ మనస్సులో మరియు మేధస్సులో పదిలపర్చుకోండి. మరల ఇలా తెలిపాడు.

ఎవరైతే దేవుని వాక్యములను తూచ తప్పకుండా పాటిస్తారో వారి కొరకే ప్రయోజనమే ప్రయోజనం గలదు. ఎవరైతే ఆయా ఆదేశాలను పాటించరో వారు ఈ ప్రపంచంలో ఉన్నటు వంటి సంపదలన్నింటిని ఖర్చు చేసిన కూడ వారు దుష్ఫలితముల నుండి బయటపడలేరు. దురదృష్టం వారిని వెంబడించడమే కాకుండా

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

వారి వారసులను కూడ వెంబడిస్తూనే ఉంటుంది. (అర్రాద్:19)

కావున సోదరులారా!. వర్తమాన ఖలీఫా ఉపదేశాలను శ్రద్ధగా ఆలకించాలి. కేవలం ఆలకించడమే కాకుండా ఆలకించడం కోసం తపన పడాలి. ఈ తపనయే ప్రతి విశ్వాసికి చివరికి శాశ్వతమైన సౌభాగ్యమును మరియు మోక్షమును మరియు ప్రశాంతమైన జీవితానికి వారసులను చేస్తుంది. అంతేగాకా వారి సంతానం , సంతానపు సంతానం కూడ ఈ తీయటి చెలిమ నుండి ప్రయోజనాలను పొందుతూనే ఉంటాయి. వర్తమాన ఖలీఫా గారి ఉపదేశాల ప్రాధాన్యతను గూర్చి మనం హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు గారి ఒక ఉపదేశాన్ని ఎల్లప్పుడు దృష్టియందుంచుకోవాలి.

హుజూర్ రజి ఇలా తెలిపారు "అల్లాహ్ తాలా ఎవరినైతే ఖలీఫాగా ఎన్నుకుంటాడో అతనికి అట్టి కాలానికి సంబందించిన అన్ని రకాల విద్యలను అందిస్తాడు. అంతేగాకా తన స్వభావాలన్నింటిని అతనికి అనుగ్రహిస్తాడు. "

**(అల్‌ఫుర్ఖాన్, మే / జూన్ 1967, పేజి 37. ఖుత్బాతే మస్రూర్ సంపుటి 1)**

మరల ఇలా తెలిపారు. " ఖిలాఫత్ యొక్క అర్థమేమనగా, ఎప్పుడైతే వర్తమాన ఖలీఫా నోటి వెంట ఏదేని పదం వెలువడుతుందో అప్పుడే అన్ని రకాల స్కీంలను, సలహాలను, వ్యూహాలను ప్రక్కకు పడవేయవలెను. అంతేగాకా ఇకపై వర్తమాన ఖలీఫా నుండి ఆదేశించబడిన స్కీం లేదా ప్రణాళిక, వ్యూహం ప్రయోజన కరమైనదని అర్థం చేసుకోవాలి. ఎప్పటి వరకైతే ఈ స్ఫూర్తి జమాఅత్ సభ్యులలో జనించదో అప్పటి వరకు ప్రసంగాలన్ని వృధాగానే మిగిలిపోతాయి. స్కీంలు ప్రక్కన పడిపోతాయి, ప్రణాళికలు అన్నియు నిష్ప్రయోజనమై పోతుంటాయి. "

**(జుమా ప్రసంగం, జనవరి1936, అల్‌ఫజల్ జనవరి 31, 1936)**

కావున వర్తమాన ఖలీఫా గారి ఉపదేశాల విశ్వాసుల ప్రాణంగా భావించ బడుతుంది. ఆ ఉపదేశాలను ఆలకించడం, వాటికి అనుగుణముగా నడుచుకోవడమే వారి జీవితంగా మారిపోతుంది. అలా చేయడం వలనే విశ్వాసులకు శాశ్వతమైన జీవితం ప్రసాదించబడుతుంది. ఇందుకోసమే హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మన భారతదేశ ప్రజలకు నాలుగు సిద్ధాంతాల కార్యక్రమాన్ని సూచించారు. అందులోని ఒక సిద్ధాంతం మనం హుజూర్ అన్వర్ గారి జుమా ప్రసంగాన్ని ప్రత్యక్షముగా వీక్షించడం. మనతో పాటు మన పిల్లలకు కూడ వినిపించేలా చేయడం. హుజూర్ అన్వర్ గారి జుమా ప్రసంగాలను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దైవవాణుల మేరకు ఆకాశం నుండి వర్షింప బడుచున్న పాలుగా వర్ణించవచ్చును. అల్ హందులిల్లాహ్ ఈ పాలు ప్రతి శుక్రవారం విశ్వాసుల ఇళ్ళ వరకు చేరుకుంటున్నాయి. ఈ విషయంను గూర్చి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఒకానోక సందర్భములో ఈ విధముగా తెలిపారు.

" దీనిని అల్లాహ్ తాలా యొక్క ఉపకారంగా మనం చెప్పుకోవచ్చును. అతడు నేటి కాలంలో వేలాది మైళ్ళ దూరం ఉన్నప్పటికి ఎంటిఏ ద్వారా జమాఅత్ మరియు ఖిలాఫత్‌ను అనుసంధానం చేశాడు. అందుకే నా జుమా ప్రసంగాలను, ఇతర వివిధ కార్యక్రమాలను తప్పకుండా వినాలి. నేను సేకరించిన సమాచారం మేరకు కొంత మంది పదవి దారులు కూడ జుమా ప్రసంగాలను క్రమం తప్పకుండా వినడంలేదని తెలిసింది. ఈ జుమా ప్రసంగాలను సమయస్ఫూర్తికి అనుకూలంగా ఇవ్వడానికి ప్రయత్నించడం జరుగుతుంది. అందుకే మీకు మీరుగా ఎంటిఏతో ముడిపడుటకు తప్పకుండా ప్రయత్నించండి. తద్వారా ప్రపంచానికి అహ్మదియ్యా బోధనలను ఏకీకృత సమయంలో పరిచయం చేయవచ్చును." **(జుమా ప్రసంగం 27 సెప్టెంబర్ 2013, అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ 18 అక్టోబర్ 2013)**

ఈ జుమా ప్రసంగాలు అనేక అంశాలతో కూడి ఉంటాయి. కొన్ని సందర్భాలలో వాటిలో శిక్షణ మరియు ఉత్తమ సుగుణాలకు చెందిన అంశాలు ఉంటాయి. వాటిలో నమాజ్‌ల విధి విధానాలను గూర్చి నేర్పించడం జరుగుతుంది. నమాజ్‌లలో స్థిరత్వంను ఏర్పరుచుకొనుటకు తగిన ఉపదేశాలు ఉంటాయి. మస్జిద్‌ల ప్రాధాన్యత, వివిధ రకాల లక్షణాలు ఉదా॥ గర్వంను వదిలి వేయడం, మృదుత్వంను అలవర్చుకోవడం, సున్నితముగా సంభాషించడం, ఆతిథ్యం అందించడం వంటి సుగుణాల పద్ధతులను గూర్చి, సహనం వహించడంలోని ఉపయోగాలు, అల్లాహ్‌పై విశ్వాసం కల్గియుండడం అనగా, శాంతి సామర్యతలను స్థాపించడం, సోదరభావంను నెలకొల్పడం వంటి వాటి కోసం ఇస్లామీయ బోధనలు, ఖిలాఫత్‌ను గౌరవించు విధానం మరియు శుభములు, బైఅత్ ఉద్దేశం, విధేయత వలన లాభాలు, ఆర్థిక త్యాగాల ప్రాధాన్యత మరియు వాటి ప్రయోజనాలు, ప్రేమాభిమానాలను పెంపొందించడం, ఐకమత్యంతో జీవితాన్ని కొనసాగించడం కోసం తగిన బోధనలు, అల్లాహ్ తాలా సుగుణాల యొక్క విస్తారమైన భావజాలముల ప్రస్తావనలు, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గార్ల జీవితపు అద్భుతమైన కోణాల ప్రస్తావన. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంపై చేసే ఆరోపణలకు సమాధానాలు, అహ్మదియ్య జమాఅత్ యొక్క సిద్ధాంతాలు, విపత్కర సమయంలో అహ్మదియ్యా జమాఅత్ యొక్క వ్యవహార శైలి, ధార్మిక ప్రచారపు నేర్పులు, అంతర్జాతీయ్య అహ్మదియ్యా జమాఅత్ యొక్క ధన, ప్రాణ త్యాగాల విశ్వాస భరితమైన ప్రస్తావనలు. ప్రపంచ వ్యాప్తముగా నిర్వహించబడు వార్షిక బహిరంగ సభల విశ్వాస భరిత అంశాల ప్రస్తావనలు, జమఅత్ నిర్వాహణ పరమైన అంశాలను ఉద్దేశించి ప్రసంగాలు, ఉపన్యాసాలు, జమాఅత్ పదవి దారులకు విశ్వాస భరితమైన సూచనలు, దుఆల ప్రాధాన్యత, లాభాలు వంటివి ఉంటాయి.

జుమా ప్రసంగాల ద్వారనే కాకుండా ఈ ఆధ్యాత్మిక క్షీరం (పాలు) హుజూర్ గారి ఉపన్యాసాల రూపంలో కూడ ఉప్పొంగిపోతుంటాయి. వాటిలో హుజూర్ అన్వర్ గారు జమాఅత్ సభ్యులు మరియు ఇతరులకు ఏకకాలంలో ఇస్లాం మరియు అహ్మదియ్యత్ యొక్క అనుగ్రహాలను అందిస్తుంటారు.

ఈ జుమా ప్రసంగాలలో హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు వివిధ దేశాలకు చెందిన మేధావులను, నాయకులను ఉద్దేశిస్తూ ప్రసంగించిన ప్రసంగాలు కూడ ఉన్నాయి. ఆయా ప్రసంగాలలో హుజూర్ గారు వారికి ప్రపంచ శాంతిస్థాపనకు కృషి చేయాలని, ఐక్యమత్యాన్ని సృష్టించుటకు ఇస్లామీయ బోధనల దృష్ట్యా న్యాయము, ధర్మమును పాటించాలని, ఇందుకోసం అందమైన ఇస్లామీయ బోధనలను కూడ వివరించారు. ఈ జుమా ప్రసంగాలు అన్యులకు ప్రయోజనాలను చేకూర్చడంతో పాటు మన అహ్మదీయులకు కూడ అంతేస్థాయిలో ప్రయోజనాలను ఇస్తున్నాయి. కావున వాటిని మనం చదివి, వాటిని సరిగ్గా అర్థం చేసుకొని ఇతరుల వరకు ఆ బోధనలను చేరవేయుటకు ప్రయత్నించాలి.

హజ్రత్ అఖ్దస్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు:

" అల్లాహ్ తాలాకు ఖిలాఫత్‌తో ఒక అనుబంధం ఉన్నది. కాలానికి అనుకూలమైన అంశాలను అల్లాహ్ తాలా ఖలీఫాలకు తెలియజేస్తాడు. అదే విధముగా కాలానికి అనుకూలంగా జమాఅత్ అవసరాలను కూడ ఖలీఫాకు తెలియజేస్తుంటాడు. ఖలీఫాల దృష్టి ప్రపంచ వ్యాప్త అవసరాలపై ఉంటుంది. ఏయే ఏయే విజ్ఞానంల అవసరం ఉంటుందో వాటిని అల్లాహ్ తాలా ఖలీఫాలకు నేర్పిస్తుంటాడు. ఏ విధముగానైతే అల్లాహ్ తాలా స్వయముగా తన ఖలీఫాలకు తేజస్సును అనుగ్రహిస్తుంటాడో అదే విధముగా విజ్ఞానాన్ని అందిస్తుంటాడు. ఎంతటి స్థాయిగల పండితుడికైన ఆ విజ్ఞానం లభించదు. ఇది దేవుని అనుగ్రహం. అల్లాహ్ తాలాయే నేర్పిస్తుంటాడు. అల్లాహ్ తాలాకు తన ధర్మం యొక్క అవసరాలను గూర్చి అందరి కంటే ఎక్కువ అవగాహన ఉంటుంది. ఎవరికైతే అతడు బాధ్యతలను అప్పగిస్తాడో వారికి ఆయా అవసరాలను గూర్చి సమాచారంను అందిస్తుంటాడు. " **(జుమా ప్రసంగం, 26 ఫిబ్రవరి 1988, ఖుత్బాతే తాహిర్, సంపుటి 7, పేజి 109-110)**

అదే విధముగా మరల ఇలా తెలిపారు: " వర్తమాన ఖలీఫాకు అల్లాహ్ తాలా ఏయే ఏయే ధార్మిక పనులను గూర్చి తెలియజేస్తుంటాడో వాటిని వ్యక్తపరిచే విధానంను కూడ వారికి అనుగ్రహిస్తుంటాడు. వారు తెల్పే విషయాలలో నిజాయితి ఉంటుంది. ఇతరులు తెలిపే విషయాలలో నిజాయితి ఉండదు. అలాంటి ప్రభావం కూడ ఉండదు.

కావున ప్రతి ఖలీఫా వారి కాలానికి చెందిన పరిస్థితులకు అనుగణముగా హితోపదేశం చేస్తుంటారు. ఆ హితోపదేశాలు నిశ్చయముగా ఇతరుల హితోపదేశాల కంటే ఎక్కువ ప్రభావాన్ని కల్గియుంటాయి. అందుకు కారణం అల్లాహ్ తాలా ఏ బాధ్యతలను వారికి అప్పగించడం జరుగుతుందో స్వయముగా వాటి ఫలితాల దృష్ట్యా మరియు అల్లాహ్ తాలాతో వారికి ఉన్నటు వంటి అనుబంధం దృష్ట్యా ఖలీఫాకు తేజస్సును అనుగ్రహించడం జరుగుతుంది. "

**(జుమా ప్రసంగం 5 నవంబర్ 1991, ఖుత్బాతే తాహిర్ సంపుటి 10)**

ఈ సందర్భమును పురస్కరించుకొని నేను మరో విషయాన్ని కూడ తెలియ జేయాలను కుంటున్నాను. అదేమనగా మన అహ్మదీయులు కేవలం హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రసంగాలు, ఉపన్యాసాలనే ప్రాధాన్యతను కల్గియున్నవని భావించకుండా హుజూర్ అన్వర్ గారి ప్రశ్నోత్తర కార్యక్రమాలు, హుజూర్ అన్వర్ గారి సూచనలు అన్నియు కూడ మనకు ప్రాధానత్యను కల్గియున్నవని భావించాలి. వాటి ద్వారా కేవలం మనం మన వ్యక్తిగతమైన మరియు జమాఅత్ పరమైన శిక్షణ కార్యక్రమాలలో సహాయం

పొందడంతో పాటు ధార్మిక ప్రచారం దృష్ట్యా ఆయా ప్రశ్నోత్తర కార్యక్రమాలను శ్రద్ధతో ఆలకిస్తూ వాటిలోని ముఖ్యంశాలను నోట్ చేసుకోని, అందుకు అనుగుణముగా నడుచుకోవాలి. ఆ తరువాత వాటిని గూర్చి ప్రపంచానికి తెలియజేయడం కూడ మన అహ్మదీయులు తప్పనిసరి బాధ్యతగా భావించాలి.

ఈ ప్రశ్నోత్తర కార్యక్రమాలలో నమాజ్ మరియు ఉపవాసాల ప్రాధాన్యత మరియు ఇమాంను అనుసరించు ప్రాధాన్యత, ఆర్థిక త్యాగాల శుభములు, జమాఅత్ ఆంశాలకు చెందిన ఇతర విషయాలపై సంతృప్తికరమైన సమాచారం అందించ బడుతుంది. అదే విధముగా వర్తమాన ఖలీఫా ద్వారా అంతర్జాతీయ్య స్థాయిలో దేవుని దాసుల హక్కుల నెరవేర్చు దృశ్యాలు కూడ మనకు కనిపిస్తుంటాయి. అట్టడుగు స్థాయికి చెందిన మరియు ప్రాపంచిక పరంగా వెనుకబడిన జాతుల మనోభావాలను దృష్టియందుంచుకొని న్యాయం, ధర్మం ప్రకారంగా వారి హక్కులను చెల్లించుటకు తగిన మహత్తరమైన హితోపదేశాలు కూడ ప్రపంచీకుల చెవులను తాకినట్లుగా మనకు కనిపిస్తుంటాయి.

హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ జుమా ప్రసంగం 6 జూన్ 2014లో ఇలా తెలిపారు.

“ఖిలాఫత్ యొక్క ముఖ్యోద్ధేశాలలో ఒకటి దేవుని దాసులహక్కులను చెల్లించుట వైపు ఆసక్తిని కల్పించడం. వారి హక్కులను ఒప్పించడం, వాటిని స్థిరపర్చడం కోసం సామూహికముగా ప్రయత్నించడం, వాటిని చెల్లించుటకు ప్రయత్నింపజేయడం.

కావున ఈ ప్రోత్సహకాల ఫలితముగా ప్రపంచంలో వెలువడే విశ్వాస భరితమైన దృశ్యాలను మనం ప్రతి సంవత్సరం చూస్తూ వస్తున్నాము. ఈ సంక్షిప్త ఉపన్యాసంలో వాటినన్నింటిని ఇక్కడ ప్రస్తావించడం సాధ్యం కాదు.

శ్రోతలారా! ఈ భవదీయుడు ఇప్పుడు మీ ముందు ఒక విశ్వాస భరితమైన సత్యాన్ని ప్రస్తావించదలిచాడు. అదేమనగా వర్తమాన ఖలీఫా గారి జుమా ప్రసంగాలు మరియు ఉపదేశాలు కేవలం ప్రపంచ వ్యాప్తముగా ఒకేరకమైన అనుగ్రహాన్ని కురిపించడంతో పాటు నేటి కాలంలో కేవలం హజ్రత్ అఖ్దస్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఆధ్యాత్మిక శక్తియే ప్రపంచ ప్రజలందరిని ఒక్కతాటిపైకి తీసుకరాగలదు.

కొంచం ఆలోచించి చూడండి!. ప్రతి శుక్రవారం ప్రపంచంలో ఉన్నటు వంటి అన్ని ఖండాలకు చెందిన దేశాలలో నివసిస్తున్నటు వంటి ప్రజలు నల్లవారైనను, తెల్లవారైనను, ధనవంతులైనను, పేదవారైనను, విభిన్న భాషలను మాట్లాడేవారైనను, విభిన్న సామాజిక, సాంస్కృతికను కల్గియున్నవారైనను, మేధావంతులైనను, నిరక్షరాస్యులైనను, అందరు తమతమ ఇళ్ళలో వర్తమాన ఖలీఫా గారి జుమా ప్రసంగాన్ని ఆలకించుటకు కూర్చుంటారు. ఈ విధముగా ప్రపంచవ్యాప్తముగా ఐక్యత, కలిసికట్టుతనం వంటి అద్భుత దృశ్యాలు ప్రపంచం ముందు కనిపిస్తుంటాయి. సూర్యుడు తూర్పు దిక్కున ఉదయించడం నుండి ప్రారంభించి పశ్చిమ దిక్కున అస్తమించే వరకు మరియు చికటి పడే వరకు ప్రపంచం మొత్తం ఈ జుమా ప్రసంగాన్ని వింటుంది. కొంచం ఆలోచించి చూడండి. అహ్మదియ్య జమాఅత్ ఖలీఫా కాకుండా మరెవరి ప్రసంగాన్ని ఈ విధముగా ప్రపంచం మొత్తం విధేయతతో ఆలకిస్తుందో చెప్పండి. ఇది కేవలం అహ్మదియ్య జమాఅత్ ఖలీఫా గారి ప్రసంగం ఒక్కటే. శుభప్రదమైన ప్రతి శుక్రవారం, ఒక అంతర్జాతీయ్య ఆధ్యాత్మిక సమావేశంగా మనకు కనిపిస్తుంది. నిశ్చయముగా ఇది సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాతు వస్సలాం మరియు అహ్మదియ్య ఖలీఫాల సత్యతకు ఒక గొప్ప నిదర్శనం. ప్రపంచంలో ఇలాంటి ఉదాహారణ మరెక్కడైన ఉన్నచో మనకు చూపించమని మన చాలెంజ్. కాని ఎవ్వరు కూడ ఇలాంటి ఉదాహారణను చూపించలేరు.

ఇదియే గాకుండా అంతర్జాతీయ్య ఐక్యతకు చెందిన మరొక విశ్వాస భరిత సత్యమేమనగా, ఇలాంటి విశ్వాస భరిత సంఘటన ఇంతకు ముందు ప్రపంచంలో ఎన్నడు ఇలా జరగలేదు. అదేమనగా, హుజూర్ అన్వర్ గారి ప్రతి జుమా ప్రసంగంను ప్రపంచ వ్యాప్తముగా ఉన్నటు వంటి అహ్మదియ్య మస్జిద్‌లలో తదుపరి శుక్రవారం రోజున సారంశముగా వినిపించడం జరుగుతుంది. ప్రపంచ వ్యాప్తముగా ఉన్నటు వంటి అహ్మదియ్య జమాఅత్ మస్జిద్‌లలో తూర్పు దిక్కుకు చెందినవైనను, పశ్చిమ దిశలో ఉన్నవైనను, నల్లజాతికి చెందినవారివైనను, తెల్లజాతికి చెందినవారివైనను అన్ని దేశాలలో, అన్ని ఖండాలలో, అన్ని దీవులలో నివసించుతున్న అహ్మదీయులందరు తమ తమ మస్జిద్‌లలో, మిష్నన్ హౌజ్‌లలో హుజూర్ అన్వర్ గారి గత జుమా ప్రసంగంను తమ జుమా ప్రసంగంగా శ్రద్ధతో వింటూ ఉంటారు. ఆయా ఉపదేశాలను ప్రపంచ వ్యాప్త అహ్మదీయులు విన్నప్పుడు వాటికి అనుగుణముగా నడుచుకొనుటకు ముందుకు వస్తారు. అప్పుడు అంతర్జాతీయ్య స్థాయికి చెందిన శక్తి రూపంలో వర్తమాన ఖలీఫా దుఆలు, దైవ శక్తులు ఖలీఫాగారి సహాయ సహకారముగా మారుతాయి. అహ్మదీయులు అల్పసంఖ్యాకులైనను అన్ని రంగాలలో శుభములకు, సఫలీకృతముల కు చెందిన అద్భుత దృశ్యాలను ప్రపంచం చూస్తుంటుంది. ప్రపంచం ఇంతకు ముందు ఇలాంటి అంతర్జాతీయ్య ఐక్యతను ఎప్పుడైన చూసిందా?. ప్రపంచ ముస్లిములకైన ముస్లిమేతరులకైన ఇలాంటి అందమైన విశ్వవ్యాప్త ఐక్యత కనివిందు చేసిందా?. ఒకవేళ కనిపించనిచో మరి అందరు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి సురక్షితమైన కవచ కోటలోకి ప్రవేశించుటకు రండి!.

సత్యతతో మీరు నావైపునకు రండి!. ఇందులోనే మీకు శ్రేయస్సు గలదు!!.
నలువైపుల రాబంధులున్నాయి. నేనే మీకు సురక్షితమైన రక్షకుడను.

ఈ జుమా ప్రసంగాలు మరియు ఉపదేశాల వలనే ప్రపంచ వ్యాప్తముగా లక్షలాది మంది ప్రజలు ఇస్లాం యొక్క శాంతియుత బోధనలను స్వీకరించారు. అలాంటి అద్భుత సంఘటణలను గూర్చి హుజూర్ అన్వర్ గారు తమ జుమా ప్రసంగాలలో మరియు జమాఅత్ పత్రికలలో, సంచికలలో విశ్వాస భరితముగా ప్రచురించబడ్డాయి.

కావున అహ్మదీయులమైన మనం ఎంతో అదృష్టవంతులం. సత్యతో కూడిన ఈ ఆధ్యాత్మిక పిలుపు స్వీకరించు భాగ్యము మనకు లభించినది. అల్లాహ్ తాలా మనలను వర్తమాన ఖలీఫా ద్వారా ఒక అంతర్జాతీయ సమాజంగా తీర్చిదిద్దినాడు. అల్లాహ్ తాలా వర్తమాన ఖలీఫా ద్వారా మనకు ధార్మిక ప్రాపంచిక విజ్ఞాన సంపదను అనుగ్రహించాడు. అల్లాహ్ తాలా వర్తమాన ఖలీఫా ద్వారా ప్రపంచానికి ఇస్లాం యొక్క శాంతి యుత బోధనలను పరిచయం చేయించాడు. అన్యులకు ఈ బోధనల వైపు ఆకర్శింపబడు భాగ్యాన్ని అనుగ్రహించాడు. కావున ఈ కానుకను గౌరవముగా చూసుకోవాలి. ఆయా ఆదేశాలను చాలా శ్రద్ధతో వినాలి. అందుకు అనుగుణముగా ఆచరించాలి. తమ రాబోవు తరాల వారిని కూడ వాటిపై ఆచరించునట్లు చూడడం మన అందరి బాధ్యత. హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు.

“ ఖిలాఫత్‌తో ముడిపడి ఉండడం కోసం అల్లాహ్ తాలా నేటి కాలంలో తన అనుగ్రహంతో మనకు ఎం.టి.ఏ ను ఒక మాధ్యముగా మలిచాడు. అదే విధముగా అల్ ఇస్లాం వెబ్‌సైట్ కూడ ఉన్నది. కావున వీటితో కూడ ముడిపడి ఉండుటకు ప్రయత్నించాలి. ప్రతి అహ్మదీయుడికి, యువకుడైనను, పురుషుడైనను, స్త్రీ అయినను అనుబంధాన్ని పెంచుకొనుటకు ప్రయత్నించవలెను. జమాఅత్ వ్యవస్థలకు మరియు జమాఅత్ ఉపశాఖలకు కూడ ఇందుకై ప్రయత్నించవలెను. ”

**(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్, 30 ఆగష్టు 2013)**

అదే విధముగా హుజూర్ అఖ్దస్ ఇలా తెలిపారు:

“ మనలో ప్రతి ఒక్కరు తమను తాము పరిశీలించుకోవాలి. మనం ఏ స్థాయి మేరకు మనలో పవిత్ర మార్పును తెచ్చుకున్నాము?. మనం ఏ స్థాయి మేరకు మన పిల్లలను జమాఅత్‌తో అనుసంధానం చేయుటకు ప్రయత్నిస్తున్నాము. ఏ స్థాయి మేరకు మనం ఖుర్‌ఆన్ బోధనలకు అనుగుణముగా నడుచుకుంటున్నాము?. ఎలాంటి నడవడిక అనగా అన్యులు కూడ మనలను చూసి వీరు మనకంటే గొప్ప ముసల్మానులు అనేఅంతగా. ఇస్లాం వ్యతిరేకులు మన నడవడికను చూసి ఇస్లాం వైపు ఆకర్షించునట్లు ఉన్నాయా?. ఒకవేళ మనం ఈ ప్రామాణికాన్ని పొందినచో ఇన్షా అల్లాహ్ ఈ విషయాలు మనలను అల్లాహ్ తాలా సామీప్యతను పొందుటకు అర్హులను చేయును. ఫలితముగా మనం సంఖ్యా పరంగా కూడ అభివృద్ధి చెందుటకు దోహదపడుతుంది. జమాఅత్ వ్యతిరేకముగా ఉన్నటు వంటి వ్యతిరేకులు ఒక రోజు గాలిలో కలిసిపోతారు. అల్లాహ్ తాలా మీ అందరికి మరియు నన్ను కూడ విశ్వాసంలో మరియు నమ్మకంలో మిక్కిలి పటిష్టతను అనుగ్రహించుగాకా!. అనుక్షణం మీ అందరిని తమ సంరక్షణతో కాపాడుగాకా!. శత్రువుల ప్రతి ఎత్తుగడను మట్టిలో కలుపుగాకా!. ”**(జుమా ప్రసంగం 24 సెప్టెంబర్ 203, అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ 8 అక్టోబర్ 2013)**

చివరిలో చేయునట్టి దుఆ ఏమిటనగా, అల్లాహ్ తాలా మనందరికి హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఉపదేశాలను శ్రద్ధగా ఆలకించు మరియు అందుకు అనుగుణముగా ఆచరించు భాగ్యాన్ని కల్పించుగాకా! అదే విధముగా మన సంతానంను, వారి సంతానంను కూడ ఆయా ఆదేశాలకు అనుగుణముగా నడుచుకునుటకు తగిన ప్రయత్నం చేయు భాగ్యమును కల్గించుగాకా! ఆమీన్.

వ ఆఖీరుద్దావాన అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

# ఖిలాఫత్‌తో ఎందుకు ముడిబడి ఉండాలి?.

## (హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ గారు రజియల్లాహ్ అన్‌హు)

(1) ఎందుకనగా ఖిలాఫత్ ప్రవక్తుత్వపు విధానంలోని ఒక భాగం. ఇట్టి ప్రవక్తుత్వ విధానంను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు మరల ప్రపంచంలో పున: ప్రారంభించి మరియు అది కొనసాగునట్లు చేశారు.

(2) ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ కొన్ని రచనలలో తమ తదనంతరం ఖిలాఫత్ పరంపర కొనసాగుతుందని పేర్కొన్నారు.

(3) ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు పరమపదించిన సమయానికి జమాఅత్ సభ్యులందరు ఏకగ్రీవంగా హజ్రత్ నూరొద్దీన్ ఆఅజం రజియల్లాహ్ అన్‌హును ఖలీఫాగా ఎన్నుకోవడం అహ్మదియ్య జమాఅత్‌లో ఖిలాఫత్ వ్యవస్థ స్థాపించబడడం అల్లాహ్ తాలా అభిష్టం మేరకే అని నిరూపించబడుతుంది. అంతేగాకా ఈ ఖిలాఫత్ ఈ జమాఅత్‌లో ఇన్షా అల్లాహ్ ఎంతో ఉన్నతముగా, ఎంతో వైభవముగా ప్రళయ దినము వరకు కొనసాగుతుంది. కావున ఈ పరంపరతో ముడిపడి ఉండువారు ఎంతో అదృష్టవంతులు.

(4) ఎందుకనగా హజ్రత్ ఖలీఫతుల్ అవ్వల్ నూరొద్దీన్ ఆఅజం రజియల్లాహు అన్‌హు గారు తమ 6 సంవత్సరాల ఖిలాఫత్ కాలంలో తమ ప్రసంగాలలో పదే పదే ఖలీఫాను అల్లాహ్ తాలాయే ఎన్నుకుంటాడు అని, తనను కూడ అల్లాహ్ తాలాయే ఖలీఫాగా ఎన్నుకున్నాడని, తమరి తరువాత కూడ అల్లాహ్ తాలా ఖలీఫాలను ఎన్నుకుంటాడు అని బలపరుస్తూ తెలిపారు.

(5) ఎందుకనగా హజ్రత్ ఖలీఫ అవ్వల్ రజియల్లాహ్ అన్‌హు తమ మరణానికి కొన్ని రోజుల ముందు తమ తదనంతరం ఖలీఫాను ఎన్నుకోవాలని వసియ్యత్ చేశారు. ఆ సమయంలో ఉన్నటు వంటి జమాఅత్‌కు చెందిన ప్రముఖులు కూడ అట్టి వసియ్యత్‌ను అమలు పరుస్తాము అని అంగీకరించారు.

(6) ఎందుకనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా గారు తమ జననం కంటే పూర్వమే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు చేసిన భవిష్యవాణులన్నింటిని పూర్తిగావించారు. ఉదా॥ అతడు ధైర్యవంతుడు, అతని పేరు మహమూద్ అహ్మద్, అతని పేరు బషీర్ , అతడు త్వరత్వరగా పెద్దవాడగును వంటివి.

(7) ఎందుకనగా మనం ఎప్పుడైతే మనలను పరిశీలించుకుంటామో, అప్పుడు మనకు కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి దుఆల వలనే మనకు ఈ మేరకు ధార్మిక సేవ చేయు భాగ్యము లభిస్తుందని తెలుస్తుంది. అంతేగాకా ధార్మిక మరియు ప్రాపంచిక రంగాలలో కూడ ప్రగతిని సాదిస్తున్నామని తెలుస్తుంది. కాని మన చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి వ్యక్తులకు ఇలాంటి అవకాశం లభించడం లేదు. కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి దుఆలు వారి వారసుల కోసం చేసినవి, ప్రచురించ బడినవి తప్పకుండా అవి తమ అమోదిత సంకేతాలను ఎంతో స్పష్టముగా తప్పకుండా బహిర్గతం చేయవలసి ఉండెను. ఆ దుఆల ఆమోదితం నకు ఒక ఉదాహరణ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి నిలకడ, నిష్టాపరత, దైవభక్తి, ప్రార్థనలు, వ్యవస్థీకృత సామార్థ్యం, పటిష్టత, గౌరవం, నిర్మలత్వం, వీరత్వం, క్షమాగుణం, కృషి వంటి ఇతర అనే ప్రశంసనీయమైన సుగుణాలు, లక్షణాలు కల్గిఉండడం. అంతేగాకా హుజూర్ గారికి లభించే విజయాలు, సఫలీకృతములు.

(8) ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి భవిష్యవాణి అనగా “అతడు గుణగణాలలో, రూపురేఖలలో అతడు నిన్ను పోలినట్లుగా ఉండును” హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి వ్యక్తిత్వంతో పూర్తి గావించ బడింది.

(9) ఎందుకనగా ఇది దేవుని సాంప్రదాయం. అదే మనగా అన్ని కాలములలో అతడు తన దైవవాణి మరియు సువార్తల ద్వారా ఒక పవిత్రమైన సంఘాన్ని స్థాపించుతాడు. అట్టి సంఘానికి శుభములను చేకూర్చుతాడు. సహాయ సహకారములను అందిస్తాడు. అలాంటి ఒక సంఘము నేటి కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం స్థాపించినటు వంటి సంఘము. ఈ సంఘ వ్యవస్థను అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఖలీఫాల ద్వారా పటిష్టం చేశాడు.

(10) అహ్మదియ్య జమాఅత్ స్థాపన యొక్క ముఖ్యోద్దేశము ప్రపంచం మొత్తం ఇస్లాం ధర్మమును వ్యాపింపజేయడం. ఈ ఉద్దేశమును ఎంతో ఉత్సాహంగా ఎంతో నేర్పుగా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా ద్వారా అల్లాహ్ పూర్తి చేస్తున్నాడు.

(11) అల్లాహ్ తాలా యొక్క పవిత్రమైన గ్రంథపు వాస్తవాలు, ఆంతర్యములు పవిత్రులపై కాకుండా మరెవరిపై కూడ తెరుచుకోబడవు. నేటి కాలంలో హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలాపై అసంఖ్యాముగా తెరుచుకోబడుతున్నాయి. ప్రపంచంలో మరే మానవునిపై ఇంతగా తెరుచుకున్న ఉదాహరణలే లేవు. విశ్లేషణలను చదివి, చదివించుకొని, ఇతరుల నుండి విని, ఒక విశ్లేషణలు వ్రాయడం లేదా ఒకటి రెండు హాస్య కథనాలను వినిపించే పనులు చాలా మంది చేస్తుంటారు. కాని ఎవరైతే అల్లాహ్ పట్ల విధేయతను, అభిమానంను కల్గియుంటారో, ఎవరైతే దైవజనులుగా పరిగణించబడుతారో వారిపైనే అసంఖ్యాకముగా సత్యములు, ఆంతర్యములు తెరుచుకుంటాయి.

(12) ఎందుకనగా గత 23 సంవత్సరాలుగా మేము వీక్షిస్తున్నదేమనగా, హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారికి ప్రత్యర్థులుగా నిలిచిన వ్యక్తులు ఈ జమాఅత్ నుండి ఖిలాఫత్ వ్యవస్థను తీసివేయాలని ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో వారు హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహమూద్ అహ్మద్ అయ్యదహుల్లాహ్ తాలా గారి ఖిలాఫత్‌ను వ్యతిరేకిస్తూనే ఉన్నారు. అయినా కూడ వారు తమ ప్రయత్నంలో విఫలం చెందుతూనే , అపజయాలను ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇలాంటి వ్యక్తులు రాబోవు రోజులలో కూడ విఫలం చెందుతూనే, అపజయాలను ఎదుర్కొంటూనే ఉంటారు.

(13) ఎందుకనగా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి దుఆలు జమాఅత్ సభ్యుల పక్షంలో ప్రతి రోజు ఆమోదించబడుతూనే ఉన్నాయి. నేను లేఖలను పరిశీలించు కార్యమును కొంతకాలము చేపట్టాను. కావున ఈ ఆంశంను ఎంతో ఆనందముగా ఆస్వాదిస్తున్నాను. ప్రతి రోజు ఎన్నో లేఖలు హుజూర్ దుఆల ఫలితముగా మా ఫలాన లక్ష్యం నెరవేరింది. మా ఫలాన కోరిక తీరింది అని కృతజ్ఞతలు తెల్పుచూ వస్తుంటాయి.

(14) ఎందుకనగా నేను స్వయముగా నాపై మరియు నా కుటుంబ సభ్యులపై హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుస్సాని అయ్యదహుల్లాహ్ తాలా గారి అనేక దుఆలు ఆమోదించబడడాన్ని వీక్షించాను. మరేచోట లభించని ఎన్నో శుభములను కూడ పొందాను. ఈ సత్య జమాఅత్ 14వ రోజు నాటి పౌర్ణమిని పోలి ఉంటుంది కావున 14 సంఖ్యపైనే నేను నా ఈ వ్యాసాన్ని ముగిస్తున్నాను.

**(అల్ ఫజల్ ఖాదియాన్ దారుల్ అమాన్, 10 ఆగష్టు 1937)**

## ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్‌తోనే ముస్లిముల ఐక్యత, ప్రపంచ శాంతి స్థాపన సాధ్యమగును

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

وَاعۡتَصِمُوۡا بِحَبۡلِ اللّٰہِ جَمِیۡعًا وَّلَا تَفَرَّقُوۡا وَاذۡکُرُوۡا نِعۡمَتَ اللّٰہِ عَلَیۡکُمۡ اِذۡ کُنۡتُمۡ اَعۡدَآءً فَاَلَّفَ بَیۡنَ قُلُوۡبِکُمۡ فَاَصۡبَحۡتُمۡ بِنِعۡمَتِہٖۤ اِخۡوَانًا

(ఆలె ఇమ్రాన్:104) అనగా మీరందరు కలిసికట్టుగా అల్లాహ్ సూత్రమును పట్టుకొనుము. మీలో మీకు విభేదములుండరాదు. అల్లాహ్ మీకు చేసిన ఉపకారమును జ్ఞాపకమందుంచుకొనుము. మీరు పరస్పరము శత్రువులగానున్నప్పుడు అతడు మీ హృదయములను ప్రేమతో ఏకమొనర్చెను.

ఈ పవిత్ర సూక్తిలో ముస్లిం సమాజ ఐక్యత, ప్రపంచ శాంతి స్థాపన కొరకు అనుభవ పూరిత ఒక సూత్రమును అల్లాహ్ తఆలా తెలిపెను. అనగా మీరు ఏకము కాదలచినచో, మీరు పరస్పర విభేదములు, కలహములను విడిచి వర్గ పోరుతో మోక్షము పొందదలచినచో, మీరు స్వయముగా కూడ సుఃఖశాంతులతో యుంటూ ప్రపంచములో శాంతి, సంధికి నాయకులు కాదలచినచో దీనికి ఒక్కటే మార్గము గలదు. అదేమనగా మీరు అల్లాహ్ సూత్రమును గట్టిగా పట్టుకొనుము. ఇదే మిమ్ములను విభేదము, కలహము నుండి రక్షించును. మీ హృదయముల నుండి కోపము, అసూయ, పరస్పర శత్రుత్వ భావములను తొలగించి మీ హృదయములలో ఆప్యాయత, అనురాగ భావమును ఏర్పరచి మిమ్ములను సోదరులుగా మార్చివేయు మార్గము ఇదొక్కటే. తద్వారా మీ ఐక్యత కొనసాగును. మీలో జాతీయ, సామాజిక ఐక్యత ఏర్పడును. ఈ ఐక్యతయే ఏకైక సమాజము, ప్రపంచ శాంతి స్థాపనకు ఆధారమగును.

అల్లాహ్ సూత్రమనగా పవిత్రఖుర్ఆన్ ఇస్లాం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విధేయత, విశ్వాసుల సమూహమును అనుసరించుట అని పవిత్ర ఖుర్ఆన్ విశ్లేషకులు వెల్లడించినారు. కాని ఈ విషయములన్నిటితో పాటు వాస్తవానికి ప్రవక్తృత్వము, ఖిలాఫత్ ఉనికియే అల్లాహ్ సూత్రము. ఎందుకనగా ప్రవక్తృత్వము లేనిదే అల్లాహ్ శాసనము, దాని విధేయత సాధ్యము కాదు. విశ్వాసుల సమూహమును కూడ అనుసరించరాదు. ఆంహజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత ప్రవక్తృత్వ విధానముతో ఏర్పాటైన ఖిలాఫతే అల్లాహ్ సూత్రము. దాని ద్వారనే సమాజ ఐక్యత ముడిపడియున్నది.

హజ్రత్ అబూదర్ద రజియల్లాహు అన్హు ఇట్లు ఉల్లేఖించిరి.

"اِقۡتَدُوۡا بِالَّذِیۡنَ مِنۡ بَعۡدِیۡ اَبِیۡ بَکۡرٍ وَعُمَرَ، فَاِنَّہُمَا حَبۡلُ اللّٰہِ الۡمَمۡدُوۡدُ فَمَنۡ تَمَسَّکَ بِالۡعُرۡوَۃِ الۡوُثۡقٰی الَّتِیۡ لَا انۡفِصَامَ لَہَا۔"

(తఫ్సీర్ అద్దుర్రుల్ మన్సూర్ భాగము 1 పుట 584 ముద్రణ దారుల్ కుతుబుల్ ఇల్మియ్య బేరూత్)

అనగా నా తరువాత అబూబకర్ రజి, ఉమర్ రజిను అనుసరించుము. ఎందుకనగా వీరిద్దరు అల్లాహ్ పొడుగాటి త్రాళ్లు. వీరిద్దరిని అనుసరించిన వారు ఎన్నడు విరగని కడియంను పట్టుకున్నట్లే.

దీనితో స్పష్టమైనదేమనగా ప్రవక్తృత్వము తరువాత ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్ పరంపర ద్వారనే ముస్లిముల ఐక్యత, మానవ జాతి కొరకు ప్రపంచ శాంతి స్థాపన సాధ్యమగును.

ఇదొక చరిత్రాత్మక వాస్తవికత. అనగా మానవజాతికే మచ్చ తెచ్చిన అవిశ్వాసము, దుర్మార్గము అధర్మము, మార్గభ్రష్టము, హింస, దౌర్జన్యము తీవ్ర స్థాయికి చేరిన సమయములో అల్లాహ్ తఆలా క్రీ.శ. 610లో అరబ్‌లోని మహా నగరము మక్కాలో హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఇస్లాంను ప్రారంభించెను. అరబ్ జాతి మూర్ఖ, పశువుల లక్షణములు గల, సద్గుణములు లేమితనము, అన్ని రకాల దుష్ప్రవర్తనలు, నిర్లజ్జతపై గర్వము పడేవారు. అహంకారము, తిరుగుబాటు స్వభావము కలిగిన జాతిగా యుండెను. వారి బానిసత్వమును అవలంభించి, అల్లాహ్ సూత్రమును గట్టిగా పట్టుకున్నారు. కనుక వారి పరిస్థితి పూర్తిగా మారిపోయినది. వారు మూర్ఖుల నుండి మానవులు, మానవుల నుండి ప్రవర్తనలు గల మానవులు, ప్రవర్తనలు గల మానవుల నుండి దైవము గల వారిగా దైవము గల వారి నుండి దైవ స్వరూపులుగా మారిరి.

ఒకరు మరొకరి రక్త పిశాచులుగా యున్నవారు రక్త సంబంధములు కూడ తెల్లబడేలా పరస్పరం సోదరులుగా మారి పోయిరి. చిందర వందరమైన, అహంకారము గల జాతి శీశమును కరిగించిన గట్టిన గోడ వలె ఏకమైరి. అంతర్జాతీయ అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు సయ్యిద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో గొప్పగా ఇట్లనిరి.

کہتے ہیں یورپ کے ناداں یہ نبیؐ کامل نہیں ——— وحشیوں میں دیں کو پھیلانا یہ کیا مشکل تھا کار

پر بنانا آدمی وحشی کو ہے اک معجزہ ——— معنیٔ رازِ نبوّت ہے اسی سے آشکار

ఇంకను ఇట్లనిరి.

"అరేబియా ఎడారుల్లో ఒక విచిత్ర సంఘటన జరిగింది. వందల, వేల సంఖ్యలో మృతులు తిరిగి కొన్ని రోజులలోనే పునర్జీవితులైనారు. తరతరాల నుంచి అవినీతి పరులైన వారికి దివ్యమైన రూపం లభించింది. అంధులు తిరిగి చూడగలిగినారు. మూగవారి నాలుకల నుంచి దైవజ్ఞానం వెలువడింది. ప్రపంచంలో ఇలాంటి విప్లవాన్ని ఇంత వరకు ఏ కన్నూ చూడలేదు. ఏ చెవి వినలేదు. ఈ విచిత్రం మీకు తెలుసునా? ఇదంతా కటిక చీకటిలో ఒకడు చేసిన ప్రార్థనల వల్ల జరిగింది. అతడు సంపూర్ణముగా దేవుని ధ్యానంలో నిమగ్నుడై ప్రపంచంలో ఒక మహా విప్లవాన్ని తెచ్చి, ఒక నిరక్షరుడు, నిస్సహాయుడు అయిన వ్యక్తికి ఈ అద్భుత చర్య అసాధ్యమైనను అతడు దీన్ని సాధించినాడు."

(బరకాతుద్దుఆ - రూహాని ఖజాయిన్ సంపుటి 6 పుట 10,11)

మొదటి కాలపు గౌ॥ అనుచరులలో ప్రపూర్ణ జీవనుడు, స్వయంభువు, సర్వస్థితి కారణుడు ఏకైక అల్లాహ్ పట్ల సజీవ విశ్వాసము, నమ్మక నిధి కలిగియుండుటయే వారి ఆచరణ శక్తి రహస్యము. వారి విజయము, సఫలమునకు అసలు కారణము వారి ధార్మిక, ప్రవర్తన, ఆధ్యాత్మిక గొప్పతనమే. అల్లాహ్ సూత్రమును గట్టిగా పట్టుకోవడమే అన్నిటి కంటే గొప్ప విషయము.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము ప్రకారమే ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్‌నే ముస్లిములు ఆశ్రయించిరి. అప్పటి అతి ధృఢమైన ప్రభుత్వములైన ఈరాన్, రోమ్‌ను జయించినటువంటి ఐక్యత వారిలో ఏర్పడినది. ఖులఫాల పేరు వినగానే ఖైసర్, కిస్రాల వెన్నులో కూడ వణుకు పుట్టేది. వారి ఆదేశములను తూచ పాటించడం తమ కర్తవ్యముగా భావించేవారు. కాని కాలము గడుస్తున్న కొద్దీ ముస్లిములు తమ ఈ విశిష్టతలను వీడసాగినారు. ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్‌ను అంతమొందించినప్పుడు వారిలో బాహ్యాంతర క్షీణత మొదలైనది. ఖిలాఫతె రాషిదహ్‌లోని మూడవ ఖలీఫా హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అమరత్వము తరువాత ముస్లిం సమాజములో ప్రారంభమైన కుట్రల పరంపర తరువాతి ఐదు సంవత్సరములలో జరిగిన యుద్ధములు, రక్తపాతము వలన ఖిలాఫత్‌ను అంతమొందించినది. ఇస్లాం ప్రపంచము ఎంతటి విభేదమునకు గురైనదనగా ముస్లిం సమాజము వర్గముల రూపంలో ముక్కలైనది. వారి విశ్వాసములు, అభిప్రాయములు కూడ మారిపోయినవి.

రక్తపాతము, పరస్పర ద్వేషముల బాధాకరమైన పరంపర మొదలై నేటి వరకు తగ్గే సూచన లేదు. ఇటువంటి గాఢాంధాకార కాలము గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేసిరి. దానిని హుజైఫ రజియల్లాహు అన్హు ఇట్లు తెలిపిరి.

అనువాదము: "ప్రవకృత్వము అల్లాహ్ కోరినంత కాలము వరకు మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. అనంతరం ప్రవకృత్వ విధానములో ఖిలాఫతె (రాషిదహ్) ఏర్పడును. అల్లాహ్ కోరినంత కాలము వరకు అది మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. అనంతరం కఠినమైన రాజరికము ఏర్పడును. అల్లాహ్ కోరినంత కాలము వరకు అది మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. అనంతరం క్రూరమైన రాజరికము ఏర్పడును. అల్లాహ్ కోరినంత కాలము వరకు అది మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. ఆ తరువాత ప్రవకృత్వ విధానములో ఖిలాఫత్ ఏర్పడును. ఆ తరువాత వారు మౌనము వహించిరి".

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 5 పుట 404)

అనగా ముహమ్మదీయ సమాజములో ప్రవకృత్వ విధానముతో ఏర్పడు ఖిలాఫత్ రెండు కాలముల గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభవార్తనందించిరి. వాటి మధ్య కాలములో ప్రాపంచిక రాజరికము ఏర్పడును. మొదటి కాలపు ఖిలాఫత్ హజ్రత్ అబూబకర్ రజి ద్వారా ఏర్పడినది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరో భవిష్యవాణి الخلافة ثلاثون سنةً (మిష్కాత్:436) అనగా ఖిలాఫత్ 30 సంవత్సరములు నడుచును ప్రకారము 30 సంవత్సరముల తరువాత హిజ్రి 40వ సం॥లో హజ్రత్ అలి కరముల్లాహ్ వజ్‌హహు అమరత్వముతో ఈ ఖిలాఫతె రాషిదహ్ ముగిసినది. అనంతరం హిజ్రి 41వ సం॥ నుండి హజ్రత్ అమీర్ ముఆవియా రజి ద్వారా బనూ ఉమయ్యహ్ ప్రభుత్వము ఏర్పడినది. అనంతరం హిజ్రి 132 సం॥లో మర్వాన్ సాని తరువాత అబుల్ అబ్బాస్ అబ్దుల్లాహ్ బిన్ సఫాహ్ ద్వారా బనూ అబ్బాస్ ప్రభుత్వము ఏర్పడినది. దీని పరంపర హిజ్రి 656 సం॥ వరకు కొనసాగి అల్‌ముతసిమ్ బిల్లాహ్ హయాంలో ముగిసినది. ఈ విధముగా ఖిలాఫత్ రాజరికములో మారి క్రూర, కఠిన ప్రభుత్వముల ఒక సుదీర్ఘ, ఇబ్బందులతో కూడిన కాలమునుగడుపుచు ముహమ్మదీయ సమాజము ఈ చివరి కాలమునకు చేరినది. ఇందులో అల్లాహ్ తఆలా తన ప్రత్యేక నిర్ణయము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాంను పంపి మరొక్కసారి ప్రవకృత్వ విధానములో ఖిలాఫత్ పరంపరను హజ్రత్ ఇమామ్ మహ్దీ అలైహిస్సలాం మరణము తరువాత క్రీ.శ. 1908 లో స్థాపించెను. ఈ క్రమంలో ఏప్రిల్ 2003 సం॥ నుండి అహ్మదియ్య జమాఅత్ ఐదవ ఉత్తరాధికారి సయ్యద్నా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారున్నారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ మౌనముతో ముహమ్మదీయ సమాజములో ప్రవకృత్వ విధానములో ఏర్పడిన ఖిలాఫత్ ఈ ద్వితీయ కాలము శాశ్వతమైనదని సంజ్ఞ చేసినట్లు మా విశ్వాసము. అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ తమ రచన అల్ వసియ్యత్ పుట 7 లో ఇది శాశ్వతమైనదని శుభవార్తనిచ్చుచు ఇట్లనిరి.

"కనుక ఓ చిరంజీవులారా! అల్లాహ్ పద్ధతి ఆది నుండి కొనసాగుచున్నదేనగా అల్లాహ్ తఆలా రెండు పద్ధతులను చూపుచున్నాడు. తద్వారా వ్యతిరేకుల రెండు సంతోషములను తిరస్కరించి చూపును. ఇప్పుడు అల్లాహ్ తఆలా తన ప్రాచీన పద్ధతిని వీడుట సాధ్యము కాదు. కనుక నేను మీకు తెలిపిన ఈ విషయము వలన బాధ పడకుము. మీ హృదయములు ఆందోళన చెందకూడదు. ఎందుకనగా మీరు ద్వితీయ నిర్ణయమును దర్శించుట కూడ తప్పనిసరి. దాని రాక మీ కొరకు మంచిదే. ఎందుకనగా అది శాశ్వతమైనది. దాని పరంపర ప్రళయ దినము వరకు అంతము కాదు. నేను వెళ్లిపోనిదే ఆ ద్వితీయ సాంప్రదాయము రాలేదు. కాని నేను వెళ్లిపోయిన తరువాత అల్లాహ్ తఆలా ఆ ద్వితీయ సాంప్రదాయమును మీ కరకు తీసుకొచ్చును. అది సదా మీతోనే యుండును".

శ్రోతలారా! పవిత్ర ఖుర్‌ఆన్‌లోని నూర్ అధ్యాయపు ప్రవక్తృత్వ సూక్తిలోని దైవ వాగ్దానము, చివరి కాలములో ప్రవకృత్వ విధానములో ఖిలాఫత్ మరల ఏర్పడు గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశము మేరకు నేటి కాలములో ముస్లిం సమాజ ఐక్యత, కేంద్రీకము ఈ గొప్ప బహుమానముతోనే ముడిపడియున్న విషయము విదితమే. ఖిలాఫత్ వ్యవస్థ ఏర్పాటు, ధృఢత్వము తప్ప మరే ఇతర ప్రాపంచిక ఉద్యమము, ఉపాయము ముస్లిముల ప్రస్తుత క్షీణత, దుర్భర స్థితి, విభేదము, విచ్చలవిడితనమును దూరము చేయుటలో, ఇస్లాం వైభవము, విజయమును నిరూపించుటలో సఫలము కాజాలదు. ఇటువంటి కాలము గురించే భవిష్యవాణి రూపంలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఉపదేశము గలదు. దానిని హజ్రత్ హుజైఫ రజి ఉల్లేఖించినారు. ముస్లిముల క్షీణతను ప్రస్తావించుచు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి.

"పీడనముతో కూడిన సంధి కాలము వచ్చును. జమాఅత్ వర్గములకు గురి అగును. అప్పుడు మహా వైభవోపేతుడైన అల్లాహ్ ఖలీఫా అప్పుడు భూమిపై యుండి, నిన్ను వీపుపై కొట్టి, నీ ధనము తీసుకున్నను నీవు అతని మాట విని అతని పట్ల విధేయత వహించుము, ఎవరు లేకున్నచో వృక్షపు మొదలు పట్టుకొని యుంటూ మృతి చెందుము. (శాశ్వతముగా అందరితో విడిపొమ్ము)".

(ముస్తద్‌రక్ ఇమామ్ హాకిమ్ కితాబుల్ ఫితన్ అల్‌మలామిమ్ భాగము 4 పుట 432, 433)

ఇంకను ఇట్లనిరి.

فان رأيت يومئذ خليفة الله فى الأرض فالزمه وان نُهك جِسمُك وأُخذ مالُك

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 5 పుట 3,4)

అనగా ఇటువంటి విభేదము, క్షీణత సమయమున నీవు భూమిపై అల్లాహ్ ఖలీఫాను చూచినచో నీ శరీరమును, నీ ధనము లాక్కున్నా అతనితో గట్టి సంబంధము ఏర్పరచుకొనుము. అనగా ప్రాణ, ధన త్యాగము సమర్పించుచు ఆ దైవ వరమును గౌరవించుచు దానితో ముడియుండుము".

శ్రోతాలారా! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ హదీసులు ఒక గొప్ప భవిష్యవాణి కలిగియున్నవి. నేటి ఇస్లాం ప్రపంచ ఆందోళన, అశాంతి, వర్గ పోరు, పరస్పర రక్తపాతమును సూచించుచున్నవి. దీని ఏకైక చికిత్స ప్రవకృత్వ విధానములో ఏర్పడు ఖిలాఫత్‌తో కలిసియుండుటయే అని నిర్ణయించిరి. ఈ ఉద్దేశము కొరకే ముస్లిం ఉలమాలు, పండితులు, మేధావులు కూడ పదే పదే ముస్లిములకు ఈ విషయమును సూచించుచు వచ్చినారు.

ఇస్లాం మేధావి మౌలానా అబ్దుల్ మాజిద్ దరియాబాది ఇట్లు వ్యాఖ్యానించిరి.

"ఇంత విభేదము, వర్గ పోరు ఏర్పడినను ఇరాక్ ముఖము ఎటున్నది, సిరియా ముఖము ఎటున్నదో, ఈజిప్టు ఎటు, హిజాజ్ ఎటు, యమన్ గమ్యం ఏది, లిబనాన్‌ది ఏదో ఎవరికి ఆలోచన కలగడం లేదు. ఒక్క ఖిలాఫతె ఇస్లామియ నేడు యుండినచో ఇంత చిన్న చిన్న ముక్కలలో ముస్లిం రాజ్యమెందుకు విడిపోయేది. ఖిలాఫత్ రద్దు శిక్షణను తుర్కీ, ఇతర పాలకులు నేటి వరకు అనుభవించుచున్నారు. ఖిలాఫత్‌ను వీడి చిన్న చిన్న జాతుల ఏ రాగమును షైతాన్ ఊదినదో దానిని తమ ఆలోచనల నుండి తొలగించడం లేక పోతున్నారు".

(అఖ్బార్ సిద్ధె జదీద్ లఖ్నో క్రీ.శ. 1 మార్చి 19874)

మౌలానా సయ్యద్ అబుల్‌హసన్ అలి నద్వీ "15వ శతాబ్దిలో ఇస్లాం ప్రపంచ పది సూత్రముల కార్యక్రమము" శీర్షికన ఇట్లు వ్రాసినారు.

"ఏ ముస్లిం ఖిలాఫత్ అనివార్య సంస్థ, పవిత్ర వ్యవస్థను స్థాపించాలని ముస్లిములు ఆదేశించబడిరో దానినే నేడు వారు కోల్పోయినారు. దానిని పోగొట్టుకొనిన నష్టపరిహారమును విభిన్న రకాలుగా వారు చెల్లించుచున్నారు". (అఖ్బార్ తామీరె హయాత్ లఖ్నో క్రీ.శ. 25 అగస్టు 1988)

అహ్లె సున్నత్ వల్ జమాఅత్ అధికారిక పత్రిక "జిద్దో జహద్" లాహోర్ డిసంబర్ 1960 తేదీన ఇట్లు అభిప్రాయపడెను. "ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్ పరంపరను ముగించి ముస్లిములు తమ స్వార్థము కొరకు తమ పై అన్నిటికంటే పెద్ద దౌర్జన్యము చేసుకున్నారు. వెళ్లి గడ్డి తిని తమ కడుపు నింపుకొమ్మని ముస్లిం సమాజమును గొర్రెల వలె అరణ్యములోకి నెట్టినారు. ముస్లిములు వడిపోకుండా వారిని ఒక కేంద్రముపై కూడబెట్టే, ఒక లక్ష్యము నియమించి వారి సంస్థాపరమైన శక్తిని రక్షించేందుకు ఖిలాఫత్ ఏకైక మార్గముగా యుండెను".

"తన్జీమ్ అహ్లె హదీస్" వారపత్రిక లాహోర్ సంపాదకులు ఇట్లు వ్రాసిరి.

"జీవితములోని ఈ చివరి క్షణాలలో కదూ ఒక్క సారి ప్రవక్తృత్వ విధానములో ఏర్పడిన ఖిలాఫత్ దృశ్యమును చూచినచో ముస్లిం సమాజ అదృష్టము చక్కదిద్దే అవకాశము రావచ్చును. కలత చెందిన అల్లాహ్ మరల రాజీ పడవచ్చును. సుడిగుండములో చిక్కుకున్న ముస్లిం సమాజ ఈ పడవ బహుశ దాని పిడికిలి నుండి బయట పడి సురక్షిత ఒడ్డుకు చేరవచ్చును. లేనిచో ప్రపంచములోని ప్రతి అధికారమునకు సానుకూలంగా ప్రయత్నించినారు, కాని ఇస్లాం విజయము, పవిత్ర ఖుర్‌ఆన్ అధికారము కొరకు ఏమి చేసినారని అడుగును"

(తన్జీమ్ అహ్లె హదీస్" వారపత్రిక లాహోర్ 12 సెప్టెంబర్ 1969)

"ఇస్లామిక్ దావా సెంటర్" ఇట్లు వ్రాసెను.

"ముస్లిములు నేడు అన్ని విధాలా అవిశ్వాసుల అధీనములో యున్నారు. యుగోస్లావియాలో ముస్లిములు బహిరంగంగా హతమవడం లేదా ఇథోపియా, సోమాలియాలో కరువు, పాకిస్తాన్‌లో బహిరంగ రక్తపాతం లేదా కశ్మీర్ సమస్యలు కావచ్చును. ... నలు వైపులుగా ముస్లిములు నేడు ఆపదలో యున్నారు. ఈ సమస్యలన్నిటికి ఒక్కటే పరిష్కారము గలదు. అదే ఖిలాఫత్ స్థాపన. ఖిలాఫత్ స్థాపన, వారికి ఒక్క ఖలీఫా నియమితుడగుట ప్రపంచవ్యాప్త ముస్లిములందరి బాధ్యత. దానిని వీడుటను గొప్ప వైభవోపేతుడైన అల్లాహ్ నిషేధించెను. ఇది ఎటువంటి బాధ్యతనగా ఒక ముస్లిం ఇష్టము, అయిష్టముతో దీనికి సంబంధము లేదు. ఈ బాధ్యతను పూర్తి చేయుటలో నిర్లక్ష్యము, సోమరితనము, అశ్రద్ధ పనికిరాదు. అల్లాహ్ తఆలా ఖిలాఫత్‌కు ఎంత ప్రాధాన్యత ఇచ్చెననగా ఇందులో నిర్లక్ష్యము వలన అల్లాహ్ కఠినమైన శిక్ష విధించును". (నిదాయె ఖిలాఫత్ 29 సెప్టెంబర్-12 అక్టోబర్ 1992)

గౌ॥ శ్రో॥ ముస్లిం ఉలమాలు, మేధావులు ఖిలాఫత్ కోరిక వరకే పరిమితం కాక ఏదో ఒక రకంగా ముస్లిం సమాజములో ఐక్యత ఏర్పడాలని శత విధాలా ప్రయత్నములు చేసినారు. కాని అసఫలము, పరాజయము వారికి ఎదురైనది. వారి ప్రయత్నముల నిరాశ కలిగించిన ఫలితముల గురించి అల్లామా సయ్యద్ సులేమాన్ నద్వీ సమాజ ఐక్యతపై అనుభవాలను ప్రస్తావించుచు ఇట్లు వ్రాసిరి. "ముస్లిముల రాజకీయ విభేదము ఇప్పుడు దాగియున్న విషయము కాదు. మనము గతములో ముస్లిం లీగ్‌ను ఏర్పాటు చేసినాము. ఆ తరువాత ఖిలాఫత్‌ను ఏర్పాటు చేసినాము. మరల జమ్‌ఇయ్యత్‌ను నెలబెట్టినాము. అనంతరం ముస్లిం కాన్ఫరెన్స్‌ను స్థాపించినాము. ఆ తరువాత ఇహ్రార్ మైదానములోకి వచ్చినది. వారిలోని ప్రతి ఒక్కరు ముస్లిముల రాజకీయ ప్రతినిధిగా ప్రకటించుకున్నారు. ప్రతి ఒక్కరు జాతి మొత్తానికి వ్యాఖ్యాతగా ప్రకటించుకొనెను. ఇటువంటి స్థితిలో ఇప్పటి వరకు ముస్లిముల ఏ కార్యక్రమము కూడ ఆచరణకు నోచుకోలేదు, ఇక ముందు కూడ నోచుకోదు. ముస్లిములకు సంస్కరణ ఆహ్వానము ఇచ్చే ముందు ఈ చిక్కుముడులను ఓడించడం, విఫలం చేయవలసిన అవసరమున్నది. వాటిలోని కొన్నిటిని సమాధి చేయవలెను, మరి కొన్నిటి ఉద్దేశములను మార్చివేయవలెను. ఒక్క సంస్థను మాత్రమే కొనసాగించవలెను".

(రిసాలా మఆరిఫ్ సెప్టెంబర్ 1993)

యదార్థమేమనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము ప్రకారము ముస్లిముల విద్యావంతులు ఆకాశము క్రింద నీచమైన ప్రాణులుగా మారినప్పుడు వారితో సమాజ ఐక్యతను ఆశించుట అవివేకమగును. ఎందుకనగా హృదయములను కలుపుట, వారిలో పరస్పర ప్రేమానురాగము, ఆప్యాయత కల్పించుట, అనంతరం మొత్తం సమాజములో ఐక్యత, ఏకీభావమును సృష్టించుట అల్లాహ్ తఆలా అవతారులు, సందేశహరులు చేయుదురు. ఇందుకు అల్లాహ్ తఆలా పదునాలుగవ శతాబ్ద ఆరంభములో అల్లాహ్ ఖలీఫా మహ్దీ, మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపెను. ఆ మహా గొప్ప ఖలీఫాను اِجْمَعُوْا مَنْ فِی الْاَرْضِ مِنَ الْمُسْلِمِیْنَ لِیَجْتَمِعُوْا عَلٰی دِیْنٍ وَّاحِدٍ (తజ్కిరహ్:490) అనగా భూమిపై నున్న ముస్లిములందరిని ఒక్క ధర్మముపై సమావేశపర్చుమని ఆదేశించెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ప్రపంచములోని వివిధ ప్రాంతములలో అనగా యూరప్ అయినను, ఆసియాలో నివసించుచున్నను సత్యస్వభావము కలిగిన ప్రజలందరిని దైవ ఏకత్వము వైపు ఆకర్షించుట, అతని దాసులందరిని ఒక్క ధర్మముపై కూడబెట్టాలని అల్లాహ్ తఆలా ఆదేశించుచున్నాడు. ఇదే అల్లాహ్ తఆలా ఉద్దేశము. ఇందుకే నేను పంపబడినాను". (అల్ వసియ్యత్)

ఇదే విధముగా మరో చోట వారిట్లనిరి. "ఈ కాలపు సురక్షితమైన కోటను నేను. నాలో ప్రవేశించిన వాడు దొంగలు, దోపిడీదారులు, కఠినులు, క్రూరుల నుండి తన ప్రాణమును రక్షించుకొనును. కాని నా గోడల నుండి దూరముండదలచిన వానికి నలు వైపుల నుండి మరణము వచ్చే అవకాశమున్నది. అతని శవము కూడ సురక్షితముగా యుండదు". (ఫతహ్ ఇస్లాం:34)

కనుక నేడు ముస్లిం సోదరులకు మేము చెప్పదలచినదేమనగా ఐక్యతను స్థాపించు ఖిలాఫత్, ధర్మమును పూర్తి చేయగల ఖిలాఫత్, ఇస్లాం ద్వితీయ వైభవము, ఇస్లాం అంతర్జాతీయ విజయమునకు ఆధారమైన ఖిలాఫత్ మానవుని చేతుల మీద కాక అల్లాహ్ చేతుల ద్వారా స్థాపించబడినది. దానిని అహ్మదియ్య ఖిలాఫత్ రూపంలో అల్లాహ్ తఆలా ప్రారంభించెను. దీని నీడన నిలబడి ప్రస్తుత కాలంలో దజ్జాలీ కుట్రలు, కుతంత్రాల నుండి మోక్షము పొందవచ్చును.

సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహు తఆలా ఇట్లు ఉపదేశించిరి.

"మీ ఐక్యత ఖిలాఫత్‌తో ముడిపడియున్నదని గుర్తుంచుకొనుము. ఒక్క సమాజమును సిద్ధము చేయు కార్యము అహ్మదియ్య ఖిలాఫత్‌నకు అప్పగించబడెను. ఇది మరెవ్వరితో సాధ్యము కాదు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసలను ఏకైక సమాజముగా సిద్ధము చేయు కార్యమును ఈ కాలములో అల్లాహ్ తఆలా అహ్మదియ్య ఖిలాఫత్‌నకు అప్పగించెనని అల్లాహ్ ప్రమాణము చేసి ఈ మస్జిదులో ప్రకటించుచున్నాను. దీనితో సంబంధము తెంచుకున్న వ్యక్తి ఒకే సమాజము

నుండి తన బంధమును తెంచుకొనును. పుణ్యము పేరున చేసినను అతని ఏ ప్రయత్నము ఎన్నడు సఫలము కాదు". (ఖుత్బా జుమా 16 జూలై 1993 మస్జిద్ ఫజల్ లండన్)

మన ప్రస్తుత ఇమామ్ సయ్యద్నా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ వార్షిక ఇజ్తిమా 2016 సందర్భమున తన సందేశములో ఇట్లు తెలిపిరి.

"ఇప్పుడు మీరు ఖిలాఫత్‌తో ముడిపడి యుంటెనే ధార్మిక, ప్రాపంచిక ప్రగతి, అభివృద్ధి పొందగలరని సదా గుర్తుంచుకొనుము. దీని ద్వారా మీరు ఐక్యతతో యుండగలరు. మీలో పరస్పరం ప్రేమ వృద్ధి చెందును. ... వాస్తవానికి ఖిలాఫత్ అల్లాహ్ తఆలా తరపున అందించబడిన ఒక గొప్ప వరము. అల్లాహ్ తఆలాయే ఖలీఫాను నియమించును. ఇరు వైపుల ప్రేమను కూడ అల్లాహ్ తఆలాయే ఏర్పరచును. ఇతరులెవరైనా చూడదలచినచో అతనికి ఈ సాక్ష్యమే సరిపోవును. అనగా ప్రతి శుక్రవారము రోజున ఇటు లండన్‌లో నా ఖుత్బా జరుగుచుండగా అటు ప్రపంచవ్యాప్త అహ్మదీయులందరు పూర్తి ఏర్పాట్లతో టి.వి. ముందు కూర్చొని ఎమ్.టి.ఏ. ద్వారా ప్రత్యక్షముగా దానిని వింటుంటారు. ఇంకా గృహములలో, మస్జిదులలో ఖుత్బా గురించి చర్చించుకుంటారు. ఇలా తమ ధార్మిక, ఆధ్యాత్మిక ప్రగతికి తగు ప్రయత్నములు చేయుదురు. ఇస్లాం ఈ ఐక్యతనే తన విశ్వాసులలో పుట్టించదలచెను. ఈ ఉద్దేశము అహ్మదియ్య ఖిలాఫత్ ద్వారా అద్భుతంగా పూర్తగుచున్నది".

కనుక ప్రస్తుత కాలములో ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్ ద్వార మాత్రమే ప్రపంచ ముస్లిముల ఐక్యత, ముస్లిం సమాజనేకీబావము ముడిపడియున్నది. ఇక ముందు ప్రపంచ శాంతి స్థాపన కూడ అల్లాహ్ తఆలా ఏర్పాటు చేసిన ఖిలాఫత్‌పైనే ఆధారపడియున్నది. మేమి విషయమును ఎంతో గట్టిగా, నమ్మకముతో చెప్పగలము. ఎందుకనగా శాంతి స్థాపన కొరకు ప్రపంచములో నేటి వరకు చేయబడిన ప్రయత్నములన్నియు ఎన్నడు సఫలం కాలేదు. భవిష్యత్తులో కూడ ఈ ప్రయత్నములు ఐక్య రాజ్య సమితి స్థాయిలో జరిగినను, ప్రాంతీయ స్థాయిలో జరిగినను ఎన్నడు సఫలము కావు. ఎందుకనగా ప్రపంచములో శాంతి స్థాపన కొరకు చేయబడు ప్రతి కృషి స్వార్థము, అన్యాయము, అధికారమును కొనసాగించుటకు జరుగుచున్నది. వారి యుద్ధములు శాంతి స్థాపన కొరకు కాక వనరులను ఆక్రమించుకొనుటకు, తమ లాభముల రక్షణ, హద్దులు దాటి ప్రతీకారము తీర్చుకొనుట లేదా తమ వ్యతిరేకులను అవమానించి సర్వ నాశనం చేయుటకు జరుగుచున్నవి. వారి నాయకులు తమ గృహములో మాత్రము శాంతిని కోరుచున్నారు. కాని ఇతరుల గృహములలో రగిలిన అగ్ని పట్ల వారికి ఎలాంటి శ్రద్ధ లేనే లేదు.

ఈ పరిస్థితులకు అనుగుణంగా నేడు సంపూర్ణ న్యాయము, నిస్వార్థ మార్గదర్శనము చేయగల పిలుపు ఏదైనా యున్నదంటే అది అల్లాహ్ తఆలా ఈ కాలములో పంపిన న్యాయమూర్తి, నిర్ణయాధికారి పిలుపే. అతడు మాత్రమే న్యాయముతో విభేదాలను తీర్మానించును. ఏ చలాకీతనము, తెలివితేటలు తుదకు సత్య ప్రయత్నములు కూడ అంతర్జాతీయ సంక్షోభము నుండి ప్రపంచమును కాపాడుటలో సఫలము కాజాలవు. న్యాయమూర్తి, నిర్ణయాధికారి అయిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరువాత వారి పిలుపు ఇప్పుడు వారి ఉత్తరాకాధికారి పిలుపే. ఆ చెలిమ నుండే దాహము తీర్చుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తీసుకొచ్చిన ఆ కాంతితోనే చూచును. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా ఖిలాఫత్ స్థాపన వాగ్దానమును పూర్తి చేసినట్లే కేవలం ఖిలాఫత్ ద్వారనే ప్రపంచములో శాంతి స్థాపన అను ఈ వాగ్దానమును కూడ పూర్తి చేయునని మేము విశ్వసించు చున్నాము. ఒక ధార్మిక మార్గదర్శకుని అనర్థ కోరికగా మీరు దీనిని భావించవచ్చు. కాని ఈ విషయము పూర్తి అగునట్లు ప్రపంచము ఒక రోజు చూడునని నేను నమ్ముచున్నాను. ఇన్ షా అల్లాహ్." (ఖితాబ్ మన్‌హాయిమ్ జర్మని 2010)

ప్రస్తుత సంక్షోభము గురించి హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా వివిధ ప్రాంతములలో విభిన్న కోణములో ప్రపంచమునకు మార్గదర్శనము చేసిరి. శాంతి స్థాపన కొరకు ఇస్లామీయ బోధనలను స్పష్టము చేసినారు. ఈ సంక్షోభ కారణాలు, దీని పరిధి, దీని ఫలితములు, దీని నుండి మోక్షము పొందు మార్గములను వివరముగా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా తెలిపిరి. వారు కేవలం మార్గదర్శనము చేయడమే కాక ఆచరణాత్మక చర్యలు కూడ చేపట్టిరి. ఈ సంక్షోభము, దీని భయంకర ఫలితముల నుండి పదే పదే ప్రపంచ నాయకులను హెచ్చరించిరి. నేటికి నాలుగు సంవత్సరముల క్రితం 2012 సం॥ లో ప్రపంచ సంక్షోభము, అణు యుద్ధపు ప్రమాదముల గురించి తెలుపుటకు ప్రపంచ నాయకులకు ఉత్తరములు వ్రాసిరి. వీరిలో ఈరాన్, సవూది అరబ్, ఇస్రాయీల్, కెనడా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, అమెరికా, జర్మని నాయకులు కూడ యుండిరి. ఈ మార్గదర్శనము స్వార్థము కూడినది కాదు, భయముతో కాదు కేవలం ప్రజా శ్రేయస్సు, కరుణతో కూడినది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. "నేను ఏ ఏ నాయకులకు ఉత్తరములు వ్రాసినానో, వారు ఉత్తరములకు ప్రాధాన్యతనిస్తారా లేదో నాకు తెలియదు. వారి ప్రతిస్పందన ఎలా యున్నా. ఖలీఫా, ప్రపంచములోని లక్షల మంది అహ్మదీయుల ఆధ్యాత్మిక మార్గదర్శకునిగా ప్రపంచ భయంకర స్థితి గురించి మనోభావాలు, అభిప్రాయలను వారికి తెలుపుటకు ప్రయత్నించినాను. నా స్వంత భయము వలన నేనీ మనోభావాలను తెలుపక కేవలం ప్రజల పట్ల నిస్వార్థ ఆప్యాయత వలన తెలిపినానని స్పష్టము కావలెను. ఈ ప్రజా ప్రేమను మానవజాతులందరికి దయామయులుగా పంపబడిన ఆహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు ప్రతి నిజమైన ముస్లింలో పుట్టించి, పెంచెను". (పీస్ కాన్ఫరెన్స్ క్రీ.శ. 2012)

శ్రోతలారా! ప్రపంచ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రత్యేకంగా సీరియా, ఇరాక్, యమన్ తీవ్ర క్లిష్ట పరిస్థితుల దృక్పథంలో రష్యా, అమెరికా జోక్యము వలన మూడవ ప్రపంచ యుద్ధము మన తలలపై రుద్దబడుచున్నదని తెలుస్తున్నది. రష్యా, అమెరికా, యూరప్, సవూదియ, ఈరాన్, ఇతర వివిధ అరబ్ దేశములు సీరియా వాసుల ఆపదను పూర్తిగా మరచిపోయి తమ తమ స్వార్థముల కొరకు ఏదో ఒక వర్గమునకు సహకరించుచున్న విషయము కూడ ఒక బహిరంగ వాస్తవమే. సీరియా గురించి మార్గదర్శనము చేయుచు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి.

"సీరియాలో ఏమి చేయవలెను ? హింస, దౌర్జన్యము కొనసాగుచున్నట్లు ప్రపంచము చూచినచో, సీరియా ప్రజలు సహాయము కొరకు అలమటించుచున్నచో పొరుగు దేశములు కలిసి ఆ హింస, దౌర్జన్యమును నివారించవలెను. తమ స్వంత, రహస్య లాభములను పొందుటకు ప్రయత్నించే బదులు స్థానిక ప్రజల శాంతి, సంతోషమును మాత్రమే దృష్టిలో యుంచుకోవలెను. సీరియా పరిస్థితులలో ఏ చర్యలు చేపట్టవచ్చునో ఈ మధ్యనే ఇస్రాయీలి అధ్యక్షులు షమ్‌వూన్ పీర్స్ గారొక వివేకవంతమైన అభిప్రాయమును వెల్లడించిరి. వారిట్లనిరి. ప్రభుత్వమును తొలగించేందుకు యూరప్ దేశముల జోక్యము బదులు ఐక్య రాజ్య సమితి ఆధ్వర్యములో అరబ్ సైన్యముతో కూడిన శాంతి సైన్యము మాత్రమే పంపవలెను. ... ఇంకా వారిట్లనిరి. అరబ్ లీగ్ స్థానిక సంస్థ కూడ యున్నది. సీరియాలో న్యాయబద్ధమైన ప్రభుత్వము ఏర్పాటు చేయుటకు అది క్రియాశీల పాత్ర పోషించవలెను. వివేకంతమైన విషయము లేదా

అభిప్రాయము ఎక్కడి నుండి లభించినా తీసుకోవాలని ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధించినారు. ... కాని శాంతి మార్గములో స్వయాన అరబ్ దేశములలో గల పూర్తి లేదా పాక్షిక అన్యాయము ఒక పెద్ద అడ్డంకిగా మారినది. వారు కనీసం తమ పౌరుల పట్ల న్యాయముతో వ్యవహరించనప్పుడు ఇతర దేశములలో ఎలా న్యాయమును స్థాపించగలరు". (పీస్ కాన్ఫరెన్స్ 2013)

ఈ విశ్వవ్యాప్త సంక్షోభ ఫలితము ఎలా యుండుననే విషయాన్ని స్పష్టమైన పదాలలో హుజూరె అన్వర్ ఇట్లు తెలిపిరి. "ప్రపంచము ఎంతో వేగంగా ఒక ప్రపంచ యుద్ధము వైపు పరుగెడుచున్నదని నేను ఎన్నో సంవత్సరముల నుండి హెచ్చరించుచున్నాను. ... ఈ యుద్ధమును నివారించుటకు ఇప్పటికి మన దగ్గర కొంత సమయము గలదని నేను భావించుచున్నాను. నేనింతకు ముందు చెప్పినట్లు తమ స్వార్థములను వీడి నీతి, నిజాయితితో వ్యవహరించుటయే దీని పరిష్కారము. ఉగ్రవాద సంస్థలకు ఆర్థిక, ఇతర మార్గముల ద్వార సహాయమును నిలుపుదల చేయవలసిన అవసరమున్నదని గట్టిగా చెప్పినాను. కాని ఈ కోణంలో పూర్తిగా కృషి చేయబడుచున్నదని చెప్పలేము. ఇప్పుడే వాల్ స్ట్రీట్ జనరల్‌లో ఒక నివేదిక ప్రచురితమైనది. చాలా భారీ మోతాదులో ఇరాక్ కేంద్ర బ్యాంక్ నుండి వేలంలో దాయిష్ డాలర్లను పొందుచున్నది. ఈ డాలర్లు అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ నుండి నేరుగా ఇరాక్ చేరుచున్నవి. .... ఇదే విధముగా వివిధ దర్గములు నూనె కొనుగోలు చేయడమే కాక తుదకు ప్రభుత్వములు కూడ దాయిష్ నుండి నూనె కొనుగోలు చేయుచున్నట్లు అందరికి తెలిసిన విషయమే. ఈ వ్యాపారము ఎందుకు ఆగలేదు ? ఇటువంటి వ్యాపారము గురించి కఠినమైన ఆంక్షలు ఎందుకు విధించలేదు ? నూనె కొనుగోలు చేసేటప్పుడు ప్రవర్తనల సూత్రములను విస్మరించుచున్నారని అర్థమగుచున్నది". (పీస్ కాన్ఫరెన్స్ 2016)

గౌ॥ శ్రోతలారా! ప్రస్తుత భయంకరమైన పరిస్థితులు చాలా వేగంగా మూడవ ప్రపంచ యుద్ధమును ఆహ్వానించుచున్నాయని గత అనేక సంవత్సరముల నుండి హుజూరె అన్వర్ ప్రపంచానికి సూచించుచున్నారు. ఇప్పుడైతే ప్రపంచము మూడవ ప్రపంచ యుద్ధము వైపు వెలుచున్నదని వివిధ సైన్య, రాజకీయ నాయకులు కూడ అంగీకరించుచున్నారు. సీరియాలో భూ సైన్యమును దింపడం మూడవ ప్రపంచ యుద్ధమునకు కారణము కావచ్చునని ఈ సంవత్సరం ఫిబ్రవరిలో రష్యా హెచ్చరించినది. ఇంగ్లాండ్ పత్రికలు కూడ ఇప్పుడు మూడవ ప్రపంచ యుద్ధమును ప్రస్తావించుచున్నాయి. మూడవ ప్రపంచ యుద్ధమును నివారించుటకు హుజూరె అన్వర్ ఇచ్చిన సలహాలలో చాలా ముఖ్యమైనది ఏమనగా ఇస్లామీయ సూత్రముల అనుసారము ప్రపంచములో న్యాయము, నిజాయితిని స్థాపించుట. నీతి, నిజాయితిని ఎలా స్థాపించాలి, ఇస్లాం దీని గురించి ఎటువంటి పరిష్కారమును చూపినది అను విషయమును హుజూరె అన్వర్ గత సంవత్సరం జాపాన్ పర్యటన సందర్భంగా టోక్యోలో చేసిన ఉపన్యాసములో ఇస్లాం ఈ మారగ్దర్శక సూత్రములను ప్రస్తావించినారు.

"భౌగోళిక, రాజకీయ, ఆర్థిక, సహజ వనరులను ఆక్రమించుటకు యుద్ధము చేయుట ఎట్టి పరిస్థితిలో సమంజసము కాదని ఇస్లాం బోధించును. యుద్ధ కాలములో నేరమును బట్టి శిక్ష యుండవలెను, కాని హద్దులు దాటకూడదని అన్నహ్ల్ అధ్యాయములోని 127వ సూక్తిలో పవిత్ర ఖుర్ఆన్ తెలిపెను. యుద్ధము తరువాత క్షమించుట, సహనము పాటించుట అధిక మేలైన విషయమని పవిత్ర ఖుర్ఆన్ సూచించెను. ఇంకా రెండు దేశముల మధ్య సంబంధములు బెడిసికొట్టి యుద్ధ సన్నాహాలు జరుగుచున్నప్పుడు ఒక పక్షము శాంతిని కోరినచో ఆ ప్రతిపాదనను వ్యతిరేక పక్షము తప్పక అంగీకరించాలని అన్ఫాల్ అధ్యాయములోని 62వ సూక్తిలో సూచించెను. అల్లాహ్‌పై నమ్మకముంచుకోవలెను. ఇటువంటి స్థితిలో దాని ఉద్దేశము, వినమ్రత గురించి అనుమానించక శాంతియుతంగా పరిష్కరించుకొనుటకు ప్రయత్నించాలని పవిత్ర ఖుర్ఆన్ సూచించెను. ... అల్‌మాయిదహ్ అధ్యాయములోని 9వ సూక్తిలో అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. ఏ జాతి శత్రుత్వము కూడ మిమ్ములను నీతి, నిజాయితితో కూడిన సూత్రముల నుండి దూరము చేయుటకు కారణము కాకూడదు. ఎంతటి కష్టతరమైన పరిస్థితులు ఎదురైనను న్యాయబద్ధమైన సూత్రములను పాటించాలని ఇస్లాం బోధించును. వాస్తవానికి న్యాయము ద్వారనే సంబంధములు మెరుగై యుద్ధ కారణాలను ముగించవచ్చును. ... శాంతి స్థాపన కొరకు ఒక మహా గొప్ప సూత్రము అల్ హుజరాత్ అధ్యాయములోని 10వ సూక్తిలో ప్రస్తావించబడెను. అనగా దేశములు లేదా పక్షముల మధ్య వివాదము ఏర్పడినచో మూడవ పక్షము ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుటకు కృషి చేయవలెను. ఏకాభిప్రాయము కుదిరిన తరువాత ఏదేని పక్షము ఒప్పందమును ఉల్లఘించినచో ఇతర దేశములు కలిసి, అనివార్యమైనచో శక్తిని ఉపయోగించి కూడ క్రూరున్ని నివారించవలెను. కాని క్రూరుడు శాంతించగానే అనవరసముగా అతన్ని ఇబ్బంది పెట్టక ఒక స్వతంత్ర దేశము, సమాజము వలె అభివృద్ధి చెందనివ్వవలెను. నేటి కాలములో ఈ సూత్రము ప్రత్యేకంగా పెద్ద శక్తులు, ఐక్య రాజ్య సమితి వంటి అంతర్జాతీయ సంస్థలకు ఎంతో ముఖ్యము. వారీ విషయములను పాటించినచో ప్రపంచములో నిజమైన శాంతి, న్యాయమును స్థాపించవచ్చును. అనవసర ఆందోళనలు వాటంతట అవే అంతమైపోవును". (ఖితాబ్ టోక్యో 2015)

మరల ఇట్లనిరి. "ఇస్లాం సూత్రానుసారము మొత్తం ప్రపంచమును సంఘటితం చేయుటకు మనము కృషి చేయవలెను. ఆర్థికంగా ప్రపంచమును సంఘటితం చేయవలెను. వ్యాపారము, లావా దేవీల పరంగా ప్రపంచమును సంఘటితం చేయవలెను. ప్రయాణము గరించి స్వతంత్రత, ప్రస్థానము గురించి ఏకాభిప్రాయము, కార్యాచరణ రూపొందించవలెను. అనగా విభేదముల బదులు ఐక్యత ఏర్పడేందుకు దేశములు పరస్పరం సహకరించుకోవలెను. ఇలా చేసినచో అతి త్వరలో ప్రస్తుత వివాదములు అంతమై వాటి బదులు శాంతి, పరస్పర గౌరవము ఏర్పడిటన్లు మీరు చూచెదరు. కాని న్యయబద్ధంగా వ్యవహరించుట, ప్రతి దేశము తన బాధ్యతను గ్రహించుట తప్పనిసరి". (ఐరోపా పార్లమెంట్‌తో ఉపన్యాసము 2012)

నేడు ప్రపంచములో శాంతి గురించి ఇస్లాం సూత్రములను ప్రవేశపెట్టి ప్రపంచమునకు సరియైన మార్గదర్శనము చేయు అనుగ్రహము ఎవరికైనా లభించుచున్నదంటే అది కేవలం అహ్మదియ్యా జమాఅత్ ఐదవ ఖలీఫా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా గారికే లభించుచున్నది. వారు తమ దైవ ప్రసాదిత వివేకము, దూరదృష్టితో శాంతి స్థాపన కొరకు రాత్రింబవళ్లు కృషి చేయుచున్నారు. ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాపత్ ద్వారనే భవిష్యత్తులో ప్రపంచములో శాంతి స్థాపించబడినట్లు ప్రపంచము చూడునని మా నమ్మకము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో గొప్పగా ఇట్లనిరి.

آگ ہے پر آگ سے وہ سب بچائے جائیں گے　　جو کہ رکھتے ہیں خدائے ذوالعجائب سے پیار
اب اسی گلشن میں لوگو راحت و آرام ہے　　وقت ہے جلد آؤ اے آوارگانِ دشت خار

అనగా అగ్నియే కాని మహిమలు గల అల్లాహ్‌ను ప్రేమించువారందరు ఆ అగ్ని నుండి రక్షింపబడుదురు. ఇక ఈ తోటలోనే ప్రజలకు సుఃఖ సంతోషాలు లభించును. ఓ మార్గభ్రష్టులారా! ఇంకా గడువు యున్నది. కనుక తొందరగా రాగలరు.

وآخر دعونا ان الحمد للہ رب العلمین

# ఖిలాఫత్ వ్యవస్థ పట్ల విధేయత, దాని శుభములు

మన జీవిత ఉద్దేశము "మేము విన్నాము, మేము విధేయత వహించినాము", వినుము, విధేయత వహించుము అని మనము పదే పదే వినియున్నాము.

పవిత్ర ఖలీఫాల ఉపదేశము, సున్నత్ (పద్ధతి) ని అనుసరించమని ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు ఉపదేశమిచ్చిరి. హదీసులో ఇట్లు గలదు.

వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నా ఆదేశమిట్లు గలదు. అల్లాహ్ భీతిని అవలంభించుము. మీ అధ్యక్షుడు హబషి బానిస అయినను అతని మాటను వినుము, విధేయత వహించుము. ఎందుకనగా నా తరువాత మీలో ఎవరైనా బ్రతికియున్నచో చాలా పెద్ద విభేదమును చూచు కాలము వచ్చును. కనుక మీరు ఆ సున్నితాల్లిలిలి పరిస్థితులలో నా, నాచే చే మార్గదర్శనము పొందిన పవిత్ర ఖలీఫాల పద్ధతిని అనుసరించుము. దానిని పట్టుకొనుము. దంతములతో గట్టిగా పట్టికోవలెను.

(ముస్నద్ అహ్మద్ సంపుటి 4 పుట 126, అబూదావూద్ కితాబుస్సున్నహ్)

దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"అల్లాహ్ అతని ప్రవక్త, నాయకుల విధేయత వహించుము. విధేయత ఎటువంటి విషయమనగా నిజమైన హృదయముతో వహించినచో హృదయములో ఒక కాంతి, ఆత్మలో ఒక అభిరుచి, కాంతి ఏర్పడును. విధేయత అవసరమున్నంత ఆసనాల అవసరం లేదు. కాని నిజమైన విధేయత తప్పనిసరి. ఇదే ఒక కష్టమైన విషయము. విధేయతలో తమ మనసు కోరికను బలిదానమివ్వవలెను. ఇది లేనిదే విధేయత వహించరాదు. మనసు కోరికే పెద్ద పెద్ద ఏకారాధకుల హృదయములో విగ్రహము కావచ్చును. అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిమ్ మీద ఎంతటి శుభము యుండెను. వారెంతగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విధేయతలో లీనమైన జాతిగా యుండిరి. విధేయత సూత్రములను పాటించనిదే ఏ జాతి, జాతిగా అనిపించదు, ఏ సమాజముతో ఐక్యత స్ఫూర్తి ఏర్పడదు".

(తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మవూద్ (అ). అన్నిసా అధ్యాయము సూక్తి 60 సంపుటి 2 పుట 246)

ఇంకా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు దీని గురించి ఇట్లనిరి.

"ఖిలాఫత్ భావమేమనగా ఖలీఫా నోటి నుండి ఒక మాట వెలువడగానే అప్పుడు సకల పథకములు, సమస్త ప్రతిపాదనలు, ప్రణాళికలన్నిటిని పారవేయవలెను. ఖలీఫా తరపున వెలువడిన ఆదేశపు పథకము, ప్రతిపాదన, ప్రణాళిక మాత్రమే లాభదాయకమగును. ఈ స్ఫూర్తి జమాఅత్‌లో ఏర్పడనంత వరకు ఖుత్బాలన్నియు వృథా, పథకములన్నియు నిరర్థకం, ప్రణాళికలన్నియు విఫలమగును".

(ఖుత్బా జుమా 24 జనవరి 1936)

ఇక నేనిప్పుడు ఖలీఫతుల్ మసీహ్ ఉపదేశములను ప్రవేశపెట్టెదను. ఇన్ షా అల్లాహ్. తద్వారా వర్తమాన ఖలీఫా సంపూర్ణ విధేయత వలన కలిగే ప్రయోజనమేమిటో మనకు తెలియును.

**భాగము - 1**

హుజూరె అన్వర్ ఇట్లనిరి.

1) వర్తమాన ఖలీఫా మాటలను వినే ఉత్సాహము, వాటిని పాటించుట మీ మొదటి ప్రాధాన్యత కావలెను.

2) ఈ సంబంధ శుభముతో మీకు ప్రార్థన ఉత్సాహము కలుగును.

3) యుక్తవయస్సు అనగా యవ్వనము పవిత్ర వాతావరణములో గడిసిపోవును.

4) సామాజిక దుష్టత్వముల నుండి సురక్షితముగా యుందురు. ఈ శుభప్రదమైన వ్యవస్థతో సంబంధము వలన మీలో సత్కార్యములలో అహమహమిక స్ఫూర్తి ఏర్పడును.

5) మీరు వివిధ ప్రజా సేవ కార్యక్రమాలలో పాల్గొనగలుగుతారు.

6) మీకు గహా గొప్ప అభివృద్ధి లభించును. మీ విషయములను ప్రోత్సహించబడును.

7) ఖిలాఫత్ శుభప్రద వ్యవస్థతో సబంధము కలిగియున్న ఫలితముగా మీ ధర్మము కూడ చక్కబడును. పరలోకము కూడ చక్కబడును.

8) మీకు ప్రాపంచిక విజయములు కూడ లభించును.

9) అన్నిటికంటే మించిన విషయమేమనగా మీరు ఆధ్యాత్మికతలో ప్రగతి చెంది, అల్లాహ్ తఆలా ప్రీతిని పొందెదరు. (ఖుద్దాముల్ అహ్మదియ్య ఇజ్తిమా భారత్:15.10.2010)

**భాగము - 2**

ఖిలాఫత్ శుభప్రదమైన వ్యవస్థతో ప్రయోజనము పొందుటకు మనపై గల బాధ్యత గురించి హుజూరె అఖ్దస్ ఇట్లు ఉపదేశించిరి.

1) ఖిలాఫత్‌తో తమ సంబంధమును దృఢపరచుటకు స్వయముగా కూడ కృషి చేయుము. తమ సంతానమును కూడ ఖిలాఫత్‌తో ప్రేమ, విధేయత గురించి ఉపదేశించుచుండుము. ఖిలాఫత్ ప్రాముఖ్యత పాఠము వారికి బోధించుచుండుము.

2) ఈ శుభప్రదమైన వ్యవస్థతో సంబంధము మీ జీవితములను పవిత్రము చేయును.

3) మీ సంతానము కూడ సత్కార్య మార్గములపై పయనించును. (లజ్న భారత్ ఇజ్తిమా 1.10.2010)

హుజూరె అఖ్దస్ ఇంకను ఇట్లనిరి.

1) ఈ విషయములన్నిటిని దృష్టియందుంచుకొని నా ఉపన్యాసములు, జుమా ప్రసంగాల పరంగా తమ ప్రణాళికలను రచించుము.

2) జీవితమంతా దీనిని ఆచరించుటకు ప్రయత్నించుము.

3) మీ ప్రతి కోరిక, ప్రతి ప్రణాళిక ఇమామ్ ఇష్టానుసారముండవలెను.

4) ఎల్లప్పుడు

**భాగము - 3**

మనము వర్తమాన ఖలీఫా విధేయత వహించుచున్నామా లేదా ? దీనిని పరిశీలించుటకు గల పద్ధతేమిటి ?

ఈ విషయము గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి. ఇట్లు ఉపదేశించిరి.

1) ఇమామ్, ఖలీఫా అవసరమేమనగా విశ్వాసి ప్రతి అడుగు అతని అడుగులపై వేయును.

2) తమ ఇష్టము, కోరికలను అతని ఇష్టము, కోరిక అనుసారము చేయును.

3) తన ఆలోచనలను అతని ఆలోచనల ప్రకారము చేయును.

4) తన సంకల్పములను అతని సంకల్పముల ప్రకారము చేయును.

5) తన ఆశలను అతని ఆశయముల మేరకు చేయును.

6) తమ గొప్పతనములను అతని గొప్పతనముల ప్రకీరము చేయును.

7) హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఇట్లు ఉపదేశించిరి.

ఈ స్థానములో విశ్వాసి నిలిచినచలో అతనికి సఫలము, విజయము తథ్యము.

(అల్‌ఫజల్ 4.9.2013)

**భాగము - 4**

వర్తమాన ఖలీఫా విధేయతను జమాఅత్‌లో జారీ చేయుటకు ఒక మురబ్బి, ముబల్లిఘ్ చాలా గొప్ప పాత్ర పోషించును. ప్రతి మురబ్బి, ప్రతి ముఅల్లిమ్ వర్తమాన ఖలీఫా ఇచ్చిన కార్యాచరణను పాటించుటకు కృషి చేసినచో అతని ఆదర్శములు, ఉపదేశముతో ఇన్ షాఅల్లాహ్ జమాఅతులలో ఖలీఫా విధేయ పెరుగుచుపోవును.

హుజూరె అఖ్దస్ ఇట్లనిరి.

1) కొందరు మురబ్బీలు చాలా విభిన్న రూపములో ఈ కార్యమును నిర్వహిస్తారు.

2) నా ఖుత్బా విషయములను వ్రాసుకుంటారు.

3) అనంతరం తమ పాఠములలో, తమ సమావేశములలో వారము మొత్తం

ఏదో ఒక విషయమును తీసుకొని చెప్పతుంటారు. తద్వారా దాని ప్రభావము జమాఅత్‌పై కూడ పడును.

4) పాఠము విని మా ధార్మిక వద్యావగాహన పెరిగినదని చాలా మంది నాతో వ్యక్తపరుస్తారు.

5) ఫలానా కార్యమును చేయు పద్ధతి మాకు తెలిసినది.

6) మన సోమరితనము దూరమగును.

**భాగము - 5**

నేటి కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములు గలవు. ఎమ్.టి.ఏ. యున్నది. ఎమ్.టి.ఏ.లో వర్తమాన కలీఫా ఖుత్బాలు వినుచున్నారు. ఇవన్ని యున్నను ముబల్లిఘీన్, పదవిదాలకు వారి బాధ్యతల గురించి హుజూరె అన్వర్ ఇట్లు తెలిపిరి.

కాని ఈ విషయములను తీసుకొని పదవిదారులు కూడ, ఇతర బాధ్యులు కూడ తమ పాఠములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైమిస్సలాం ఒక పంక్తిని వినిపించినారని కూర్చున్నచో.

2) ప్రజలు వర్తమాన కలీఫా ఖుత్బా వింటున్నారు. అందుకే పదే పదే వ్యక్తిగతంగా కూడ వివిధ సమావేహులలో కూడ ఆయా విషయములను గుర్తు చేయవలసిన అవసరం లేనిచో

3) గుర్తు చేయించవలసిన అవసరం లేదనుట పొరపాటగును.

4) వర్తమాన ఖలీఫా ఉపదేశముతో ప్రబావితం కానప్పడు మా ఉపదేశముతో ఎలా ప్రభావితమైతారనే ఆలోచన కలుగుట కూడ పొరపాటే.

5) గుర్తు చేయుట చాలా అనివార్యము.

6) ఏది ఏమైనప్పటికి సహాయముల అవసరముండును. ఈ సహారాగా మారుట బాధ్యుల కర్తవ్యము.

7) కొందరు స్వయముగా కూడ నచ్చచెప్పటకు ప్రయత్నిస్తారు. మేము ఖుత్బాను రెండు సార్లు లేదా మూడు సార్లు వినగా అప్పడు అంశమును అర్థము చేసుకొన్నాము.

**భాగము - 6**

ముబల్లిఘీన్, ముఅల్లిమీన్‌లకు సూచనిలిచ్చుచు హుజూరె అన్వర్ ఇట్లు ఆదేశించిరి.

జమాఅత్‌ను ఖిలాఫత్‌తో జోడించుటకు ఎంత ప్రయత్నము చేయాలో అంత చేయడం లేదని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి పేరున నేనింతకు ముందు కూడ ఒక సారి చెప్పినాను.

2) నేను చెప్పిన తరువాత ఇప్పడు సమావేశములలో ఉపన్యాసములైతే మొదలైనాయి.

3) వర్తమాన ఖలీఫా మాటలను విని, వాటిని ఆచరించుటకు ప్రయత్నించాలనే విసయమును గట్టిగా నొక్కి చెప్పాల్సిన అవసరమున్నది.

4) ఖిలాఫత్‌తో తమ సంబంధమును పెంచుకొనుము.

5) ఈ విషయమును అర్థము చేసుకొనువారు తమ స్థితులలో అసాధారణ మార్పును భావింతురు.

6) వివాహము సందర్భమున ఖర్జూరములు పడాలని ప్రజలు తమ కొంగులను పరచుకొన్నట్లే పరచుకోవలెను. (కొన్ని చోట్ల ఖర్జూరములు పంచిపెట్టుతారు. ప్రజలు తమ కొంగులను పరచుకుంటారు)

7) ఇదే విధముగా జమాఅత్ సంస్కరణ కొరకు వర్తమాన ఖలీఫా ఏమి చెప్పినా దానిని వినవలెను. జమాఅత్ సభ్యులకు పదే పదే గుర్తు చేయవలెను. తుదకు అతి తక్కువ తెలివి గల వ్యక్తి కూడ అర్థము చేసుకోవలెను. ధర్మమును సరిగ్గా ఆచరించుటకు మార్గము పొందవలెను.

(ఖుత్బా జుమా 29 మే 2015)

**భాగము - 7**

హుజూరె అఖ్దస్ ఈ ఆదేశమును పాటించుటకు భారత దేశ ముబల్లిఘీన్, మఅల్లిమీన్ల కొరకు ఒక ప్రణాళిక రూపొందించబడినది. దానిని హుజూరె అఖ్దస్ ఆమోదించినారు. (WTT. 7064/19.6.205)

ఈ ప్రణాళికలోని ఒక భాగమిట్లు గలదు.

1) హుజూరె అఖ్దస్ జుమా ఖుత్బాలు, ఇతర ప్రసంగాలను వినుటకు ముబల్లిఘీన్, ముఅలిమీన్లు బాధ్యలుగా చేయవలెను. ఇదే విధముగా హుజూరె అఖ్దస్ తరగతు (ఎమ్.టి.ఏ.లో ప్రసారమగు జామిఅ తరగతులు, వాఖిపీనె నౌ తరగతులు, విద్యార్థులతో) తీసుకున్న తరగతుల నుండి పూర్తిగా లబ్ది పొందవలెను. బదర్ పత్రికలో ప్రచురితమైన హుజూరె అఖ్దస్ పర్యటనలు, సమావేశముల నివేదిక ముబల్లిఘీన్లు/ ముఅల్లిమీన్లు క్రమం తప్పకుండా పఠించవలెను.

ఈ భాగములోని ఒక ముఖ్యమైన కోణము.

2) "కేవలం చదవడం లేదా వినడం సరిపోదు. ఆయా ఉపదేశములలోని ముఖ్యమైన విషయాలను తమ డైరీలో వ్రాసుకొనుట కూడ వారి బాధ్యత అగును.ఆ డైరీ సమయానుసారము పరిశీలించబడును".

భారత దేశ ముబల్లిఘీన్లు, ముఅల్లిమీన్లు ఈ ఆదేశమును పాటించుటకు, ప్రతి రోజు తమదినచర్యను పరిశీలించుకొంటూ ఈ ఆదేశమును పాటించుచున్నారని ఆశించుచున్నాము. ఇన్ షాఅల్లాహ్.

**భాగము - 8**

ఇదే విధముగా హుజూరె అఖ్దస్ మరో ముఖ్యమైన ఉపదేశమేమనగా వర్తమాన ఖలీఫా ఉపదేశములను జమాఅత్ సభ్యుల ఎదుట గుర్తు చేయవలెను. దీనిని పాటించుటకు ఒక ప్రణాళిక రూపొందించబడెను. దానిని హుజూరె అఖ్దస్ ఆమోదించినారు. (WTT.8569/17.8.2013)

(పుట 15) ఈ సంవత్సరం జమాఅత్‌లో పదవిదారుల ఎన్నికల సంవత్సరముగా యుండెను.

ఎన్నికలు జరిగిన తరువాత ఇది మొదటి వార్షిక సభ. కనుక జ్ఞాపకము చేయుటకు హుజూరె అఖ్దస్ గారి ఈ ఆమోదించబడిన ప్రణాళికను ప్రవేశపెట్టుచున్నాను.

సమస్త కేంద్ర పదవిదారులు/జమాఅత్ పదవిదారులు/ముబల్లిఘీన్లు, ముఅల్లిమీన్లు తమ కొరకు ఒక వ్యక్తిగత డైరీని రూపొందించవలెను. ఇందులో హుజూరె అఖ్దస్ ఆదేశములు, ఖుత్బాలు, ఉపన్యాసములు, బదర్ పత్రికలో ప్రచురితమగు పర్యటనల నివేదికల ముఖ్యమైన విషయములను వ్రాసుకోవలెను. హుజూరె అఖ్దస్ ఆదేవములు ఎల్లప్పడు గుర్తుండుటకు అప్పడప్పడు తన డైరీని చదవవలెను.

2) జమాఅత్ పదవిదారులు, ముబల్లిఘీన్లు, ముఅల్లిమీన్లు జమాఅత్ సభ్యులతో సమావేశము ఏర్పాటు చేసినప్పడు తమ డైరీలో వ్రాసుకున్న హుజూరె అఖ్దస్ ముఖ్యమైన ఆదేశములను జమాఅత్ సభ్యులకు తెలుపవలెను. పదే పదే వాటిని జమాఅత్ మీటింగ్/డిస్కసన్, జమాఅత్ సభ్యులతో వ్యక్తిగత భేటీల సందర్భమున గుర్తు చేయుచుండవలెను.

ఈ విధముగా వర్తమాన ఖలీఫా ఆదేశముల మేరకు జమాఅత్ పదవిదారులు పదే పదే హుజూరె అఖ్దస్ ఆదేశములను జమాఅతులలో గుర్తు చేయువారగుదురు. ఇన్ షా అల్లాహ్.

3) కేంద్ర పదవిదారులు, ఉపశాఖల పదవిదారులు కేంద్రము నుండి జమాఅతులను పర్యటించుటకు వెళ్లినప్పడు తమ డైరీలో వ్రాసుకున్న హుజూరె అఖ్దస్ ఆదేశములను కార్యవర్గ సభ్యులతో సమావేశము జరిగినప్పడు జమాఅత్ మీటింగ్‌లలో పదవిదారులు, జమాఅత్ సభ్యులకు శ్రద్ధ కలిగించవలెను. ఆశయముల మేరకు జమాఅత్ సభ్యుల సంస్కరణ చాలా గొప్పగా చేపట్టవచ్చును.

ఇన్ షా అల్లాహ్. పదవిదారులు రాబోవు 2017 సం॥లో ఈ సంవత్సరం కంటే ఎక్కువ ఈ గుర్తు చేయు, ప్రణాళికపు పాటించుతారని గట్టి నమ్మకము గలదు. ఇన్ షా అల్లాహ్

వర్తమాన ఖలీఫాతో పూర్తిగా లబ్ది పొందుటకు కేవలం ముబల్లిఘీన్లు లేదా జమాఅత్ పదవిదాఉలు మాత్రమే డైరీ వ్రాయడం కాదు ప్రతి అహ్మదీ ఒక డైరి పెట్టుకోవలెను. అందులో వర్తమాన ఖలీఫా ఖుత్బాలు, ఉపన్యాసములు, తరగతుల ముఖ్య విషయములను వ్రాసుకొని వాటిని పదే పదే చదువుకొంటూ తమ తాము పరిశీలించుకోవలెను. తద్వారా ఆధ్యాత్మిక ప్రగతి చెందగలరు. ఇన్ షాఅల్లాహ్.

హజ్రత్ ముస్లిహ్ మౌవూఀ రజి ఇట్లనిరి. తమ ఇష్టము, తమ కోరికలు, తమ ప్రణాళికలు, తమ సంకల్పములు, తమ పదములను వర్తమాన ఖలీఫా ఇష్టము, కోరికలు, ప్రణాళికలు, సంకల్పములు, ఋూవయముల మేరకు చేసుకొను వ్యక్తి.

మనమందరము ప్రయత్నించి ఒక డైరిని మేన్‌టేన్ చేసినచో, పదే పదే ఆ డైరీని పదివిచనచో, తమ ఆత్మ పరిశీలన చేసుకున్నచో ఇన్

షాఅల్లాహ్ హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి ఆదేశములను పాటించుటకు మంచి అనుగ్రహము మనకు లభించును. ఇన్‌షా అల్లాహ్.

**భాగము - 9**

ప్రతి రోజు ఇటువంటి డైరీని మేన్‌టేన్ చేయుటకు మన మబల్లిఘీన్లు లేదా జమాఅత్ పదవిదారులు కొంత ఆందోళన చెందవచ్చును. అందుకే ఈ ఆందోళనను దూరము చేయుటకు నేను మీ ముందు హుజూరె అఖ్దస్ నోట వెలువడిన పదములలోనే హుజూరె అఖ్దస్ గారి ఒక ప్రియమైన ఉపదేశమును వినిపించదలచినాను. దీని ద్వారామనందరికి ప్రోత్సాహము లభించును. ఇన్ షా అల్లాహ్.

హుజూరె అఖ్దస్ ఇట్లనిరి. "వర్తమాన ఖలీఫా ఖుత్బాలు లేదా ఏదేని ఉపన్యాసము ఏదైనను దానిలోని విషయములను వ్రాసుకొనుము. వాటిని పరిశీలించుము, వాటిని తమ జీవితముల భాగములుగా చేసుకొనుము. జమాఅత్‌నకు కూడ తెలుపుము".

**భాగము - 10**

మనకు లభించుచున్న సేవ అవకాశము అల్లాహ్ తఆలా అనుగ్రహముతో వర్తమాన ఖలీఫా ప్రతినిధిగా సేవ చేయు అవకాశము లభించుచున్నట్లు మనమందరము అనగా కేంద్ర పదవిదారులు, జమాఅత్ పదవిదారులు, ముబల్లిఘీన్లు గట్టిగా గుర్తుంచుకొనుట మన కర్తవ్యము.

అందుకే దీని హక్కును చెల్లించుటకు శతవిధాలా కృషి చేయవలసిన అవసరమున్నది. దీని గురించి హుజూరె అఖ్దస్ ఇట్లనిరి.

వర్తమాన ఖలీఫా పిలుపును ముందుకు అందించువారు మీరు.

వర్తమాన ఖలీఫా స్పష్టమైన తీర్పు వెలువడించిన చోట తమ తెలివి తటలకు హద్దులు నిర్ణయించుకోవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. అభిప్రాయ స్వేచ్ఛకు చాలా ప్రాముఖ్యత గలదని ప్రపంచమనును. కాని అభిప్రాయ స్వేచ్ఛ ప్రపంచ శాంతిని సర్వనాశనం చేయుచున్న చోట ఆ అభిప్రాయ స్వేచ్ఛను హద్దులు దాటనివ్వకూడదని మేమంటున్నాము.

ఈ విధముగా ధార్మిక విద్యలో కూడ వర్తమాన ఖలీఫా ద్వారా నిర్ణయములు వెలువడించిన చోట మనము మన వివేకము, ఆలోచనలకు హద్దులు నిర్ణయించవలెను.

అప్పడే మీరు శాంతియుతంగా యుండగలరు. అప్పడే మీకు రక్షణ లభించును. మీకు హక్కులు లభించును.

**భాగము - 11**

జమాఅత్‌ల నుండి పదవిదారులు ఈ సంవత్సరం మజ్లిసె శూరా (అభిప్రాయ సలహా మండలి) లో ప్రతినిధులుగా ఎన్నికైన సభ్యులు సభలో ఉపస్థితులైయున్నారు. ఈ కోణంలో అనగా శూరా పరంగా మనందరిపై పడుచున్న బాధ్యతల గురించి నేను కొన్ని విషయాలను చెప్పదలచినాను. మన బాధ్యతల గురించి హుజూరె అఖ్దస్ ఇట్లనిరి.

"Remember that Khalifathul Masih is not obliged to accept your recommendations. Having received the approval and comments from Khalifathul Masih the very first duty is to send these approvals and guidelines to all the local Jama'aths for implimentation."

మజ్లిసు శూరా 2016లో హుజూరె అఖ్దస్ ఆమోదించిన విషయములను కేంద్రము నుండి భారత దేశములోని ప్రతి జిల్లా అమీర్ గారికి, లోకల్ అమీర్ గారికి, జమాఅత్ సదర్లకు పంపబడెను. పదే పదే జ్ఞాపకం కూడ చేయించనైనది. వార్షిక సభ సందర్భమున లోకల్ జమాఅత్ బాధ్యతలను కూడ ప్రస్తావించుట అనివార్యమని నేను భావించినాను. ఎందుకనగా వర్తమాన జమాఅతులతో ఏమి ఆశించుచున్నారో ప్రతి అహ్మదీ తెలుసుకోవలసిన అవసరమున్నది. తద్వారా ఈ విషయములో సంపూర్ణ రీతిలో వర్తమాన ఖలీఫా విధేయత వహించవచ్చును.

**భాగము - 12**

**విద్యను పెంచుకొను విషయము**

ఆబిద్ ఖాన్ గారిట్లు తెలిపిరి. హుజూరె అఖ్దస్ వార్షిక సభ ఇంగ్లాండ్‌నకు వెళ్లేందుకు తమ సూట్‌కేసు స్వయముగా సన్నద్ధం చేసుకుంటుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను లోపల సర్దుకొంటుండిరి. పుస్తకములను లోపల పెట్టుచు ఆబిద్ ఖాన్ గారి వైపు చూస్తూ హుజూరె అఖ్దస్ "ఈ రోజులలో నేను నా విద్యను పెంచుకుంటున్నానని' అనిరి.

చూడండి ఎంత నిరాడంబరత. ఖలీఫతుల్ మసీహ్ విద్య ఎంతో విశాలంగా యుండును. ప్రతి క్షణం అల్లాహ్ తఆలా మార్గదర్శనములో జీవితము గడుపుతారు. కాని తమ విద్యను పెంచుకొనుటకు ప్రతి రోజు సమయము కేటాయించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకమును చదువుతారు.

సామాన్య అహ్మదీయులమైన మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, వారి ఖలీఫాల పుస్తకములు, ఎమ్.టి.ఏ. ప్రసారాలు, వెబ్ సైట్‌లోగల కార్యక్రమాల నుండి ప్రయోజనము పొందు అవసరము ఎంతైనా యున్నది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను చదవగలరని పదే పదే హుజూర్ మనకు ఆదేశించుచున్నారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకమును పంక్తులను సమకూర్చి సిద్ధము చేయబడిన పుస్తకము essence of islam సంపుటి ఒకటి నుండి 5 వరకు పేరుతో ముద్రించబడెను. ఇది ప్రతి గృహములో యుండవలెను. ఉర్దు రాని వారు పదే పదే దానిని చదువవలెను. తద్వారా ఆధ్యాత్మికతలో ప్రగతి చెంది అల్లాహ్ తఆలా కృపానుసారము అల్లాహ్ సామీప్యమును పొందుతారు. ఇన్ షా అల్లాహ్.

అల్లాహ్ తఆలా కృపానుసారము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకము మరాహీనె అహ్మదియ్య భాగము 1,2,3 మరియు 4 ఆంగ్లములో ప్రచురితమైనవి. అల్‌హందులిల్లాహ్.

చివరలో హుజూరె అఖ్దస్ గారి ఒక ముఖ్యమైన ఉపదేశముతో నేను నా ఉపన్యాసమును ముగించెదను.

హుజూరె అఖ్దస్ ఇట్లనిరి. "ఖిలాఫత్ నిశ్చముగా అల్లాహ్ తఆలా తరపున ఒక వరము. వర్తమాన మాటలను సమినా ఈ అతానా విన్నాము, పాటించినాము అను స్ఫూర్తితో ఆచరించుటయే దీనికి కృతజ్ఞత తెలిపినట్లుండును. ఎందుకనగా వర్తమాన ఖలీఫా ప్రార్థన కూడ విధేయత గొప్ప ప్రామాణికము గల వారి పట్ల ఎక్కువ ఆమోదించబడునను విషయము కూడ యదార్థమే".

హుజూరె అఖ్దస్ ఇట్లనిరి. వర్తమాన ఖలీఫా ఉపదేశములను విని తక్షణమే వాటిని ఆచరించడం మొదలు పెట్టండని నేను కూడ మీకు సూచించుచున్నాను. (అన్సార్ ఇజ్తిమా భారత్ 2016)

వర్తమాన ఖలీఫా పట్ల పూర్తి విధేయత వహించే అనుగ్రహము అల్లాహ్ తఆలా మనందరికి కల్పించుగాక! ఆమీన్.

**భాగము - 13**

**అతిథుల గౌరవ మర్యాదలు పాటించుట**

1) జల్స సాలానా సందర్భమున హుజూరె అఖ్దస్ అతిథులకు చాలా మర్యాదలు చేస్తారు. 2015లో తమ జాతిలో చాలా గౌరవు గల ఇషాంతి కింగ్ గారు ఘనా నుండి లండన్ సభకు వచ్చి యుండిరి.

2) కింగ్ వార్షిక సభ వేదిక నుండి ఉపన్యసించవలసి యుండెను. కాని ఒక ఇబ్బంది ఎదురగుచుండెను. కింగ్ వ్యక్తిగత ప్రోటోకాల్ ప్రకారము వారు వేదిక మీద కూడ తమ బూట్లను విడవలేరు. వేదికపైన నామజ్ చదువుతాము. కనుక వేదికపైన బూట్లను ధరించరాదు.

3) కింగ్ కొరకు విడిగా ఒక మైక్రోఫోన్ ఏర్పాటు చేసినచో వేదికపై రాకుండానే కింగ్ తన బూట్లను ధరించియే ఉపన్యాసము చేయవచ్చునని నిర్వాహికులు భావించిరి.

4) నిర్వమకులు ఈ విషయమును తెలుపగా కింగ్ మనోభావాలను దెబ్బతీయకూడదని హుజూరె అఖ్దస్ భావించిరి. కనుక హుజూరె అఖ్దస్ ఒక ప్రియమైన, వివేకవంతమైన మార్గమును సూచించిరి.

5) హుజూరె అఖ్దస్ నిర్వహకులకు ఇట్లు సూచించిరి. వేదిక మెట్ల నుండి వయాస్ వరకు ఒక తాత్కాలికంగా కార్పెట్ వేయండి. తద్వారా కింగ్ బూట్లను ధరించియే నడిచి రాగలడు. ఉపన్యాసము చేయగలడు. ఉపన్యాసము తరువాత ఆ కార్పెట్‌ను తొలగించవచ్చును. ఇలా చేసినచో కింగ్ మనోభావాలకు దెబ్బ తగలదు. నమాజ్ కొరకు కూడ పరిశుభ్రత యుండవచ్చును.

**(బుక్ షాప్‌ల పరిశీలన)**

బుక్ షాప్‌లను పరిశీలించే సందర్భమున హుజూరె అఖ్దస్ ఇంగ్లాండ్ అమీర్, ఇంచార్జి బుక్ షాప్‌ను "కష్తి నూహ్" మరియు హుజూరె అఖ్దస్ పుస్తకము వరల్డ్ క్రైసెస్ అండ్ పాథ్ వే టు పీస్‌ను క్రొత్తగా డిజైన్ చేసినారు కదా ? దాని క్రొత్త కవర్ రిడిజైన్ ఎలా యున్నదని అడిగిరి..

వారి అభిప్రాయమును హుజూర్ విన్న తరువాత ఇట్లనిరి. "నేను స్వయముగా ఈ రెండు పుస్తకముల కవర్ డిజైన్ చేసినాను".

3) దీనితో మనము చాలా నేర్చుకోవాల్సి యున్నది.

(అ) హుజూరె అఖ్దస్ ఈ పుస్తకమును డిజైన్ చేసినారని హుజూరె అఖ్దస్ ముందే తెలిపినచో వర్తమాన ఖలీఫాతో అభిమానము ఆ డిజైన్‌ను ప్రశంసిచేవారు.

(ఆ) హుజూరె అఖ్దస్ నిరాడంబరత వలన ఇతరుల అసలు అభిప్రాయమును వినదలచిరి.

(ఇ) ఖిలాఫత్ శుభములను చూడండి. వర్తమాన ఖలీఫా ప్రతి దశలో మార్గదర్శనము చేయుచున్నారు. కవర్ డిజైన్‌లో కూడ. అల్‌హందుల్లాహ్.

1) ఆబిద్ ఖాన్ గారు తన ఒక సంఘటనను ఇట్లు తెలిపిరి. వారి గృహములోని ఒక పెద్ద సీసా కిటికి పొరుగు బాలలు ఫుట్ బాల్ ఆడుచుండగా పగులగొట్టిరి. 2) పొరుగింటి వారి కొడుకు ఆబిద్ ఖాన్ గారి భార్యతో క్షమాపణ కోరెను. తన కొడుకు పాకెట్ మనీ నుండి కట్ చేసి ఆ సీసా డబ్బులు ఇస్తానని వాగ్దానమే చేసెను. 3) వారు క్షమాపణ కోరి డబ్బులు ఇస్తానని వాగ్దానము చేసినందున ఆబిద్ ఖాన్ గారు సంతోషంగా యుండిరి. 4) ఆబిద్ ఖాన్ గారు ఈ సంఘటనను మొత్తం హుజూరె అఖ్దస్ కు వినిపించిరి. ఈ సంఘటనను పూర్తిగా వినన తరువాత ఆబిద్ ఖాన్ గారితో హుజూరె అన్వర్ ఇట్లనిరి.

"మీరు ఆ బాలునితో లేదా ఆ కుటుంబముతో ఒక్క పైసా కూడ తీసుకోకూడదు".

అనంతరం హుజూరె అన్వర్ మరల ఇట్లనిరి. "మీరు తమ పొరుగువారికి, ఆ బాలునికి ఇట్లు చెప్పండి. ఇస్లాం అందరిని ప్రేమించుమని, ఇతరుల హక్కులు చెల్లించాలని ఇస్లాం మాకు బోధించును. తమ హక్కును త్యాగము చేయుము, ఇతరులకు ప్రత్యేకంగా పొరుగువారికి లాభము కలిగించుమని ఇస్లాం మాకు నేర్పించును. తమ పొరుగింటి వారికిట్లు చెప్పమని మరల హుజూరె అఖ్దస్ సూచించిరి. "తమ పొరుగింటి వారి ప్రేమ గురించి మనకు ఇస్లాం నేర్పిన ప్రకారము నేను మీతో డబ్బులు తీసుకోవడం అసాధ్యము". (సీసా పగులగొట్టిన డబ్బులు)


8) మరల ముజూరె అఖ్దస్ ఇట్లనిరి. "తమ పొరుగువారికి చెప్పము. ఇతరులకు సహకరించుట, వారితో సత్ప్రవర్తనతో వ్యవహరించుట ఇదే ఇస్లాం. మీడియాలో చూచుచున్నది, వినునది ఇస్లాం కాదు".

(9) మరల హుజూరె అఖ్దస్ ఇట్లనిరి. అయినను డబ్బులిచ్చుటకు వారు పట్టుబట్టినచో ఇట్లనుము. ఏదేని చారిటీలో ఇవ్వండి. ఒక అవసరమున్న వ్యక్తి అవసరము పూర్తి అగును.

(10) ఆబిద్ కాన్ ఈ విషయమంత తన పొరుగువారికి చెప్పగా వారు చాలా ఆనందపడి, ఎంతో ప్రభావితమైనారు.

(11) ఆబిద్ ఖాన్ గారు తమ పొరుగింటి వారి స్పందనను హుజూరె అఖ్దస్‌నకు తెలుపగా హుజూరె అఖ్దస్ ఇట్లనిరి. "ఇలాగే ప్రచారమునకు ద్వారములు ఏర్పడును".

وآخر دعوانا ان الحمد للہ رب العلمین



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)


**(2వ పేజీ తరువాత)**

కాని ...అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికంలో మార్గదర్శనం కోసం, అంధాకారముల నుండి ప్రజలను కాపాడడం కోసం అవతరింప జేసిన వారిని వీరు స్వీకరించుటకు సిద్ధముగా లేరు. గోప్యమైన అన్యారాధనలో మునిగి పోయారు. ఉత్తమ గుణగణాల ఆనవళ్ళు కూడ కనిపించడం లేదు. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చివరి పంక్తి సదా మనలో చైతన్యం కల్పించవలెను. అదేమనగా ప్రపంచములో పాపములు, నేరములు, అశాంతి వ్యాపించినప్పుడు, సద్గుణములు అంతమైనప్పుడు అల్లాహ్ తఆలా ప్రాచీన పద్ధతి మేరకు మన ఈ సంస్థ ఏర్పడెను. ఇటువంటి సమయములో అల్లాహ్ తఆలా తన ప్రియున్ని పంపి క్రొత్తగా ధర్మమును పునరుద్ధరించును. మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించి తమలో ఈ మార్పులు చేసుకోననిచో చాలా విచారకర విషయము. అల్లాహ్ తఆలా ఖిలాఫత్‌తో ముడిపడివున్న విషయములు, పనులు చేయాలని సూచించిన వాటి ప్రకారము మనము మన జీవితము గడుపుటకు ప్రయత్నించుచున్నామా లేదా అని మనము సదా ఆత్మ పరిశీలన చేసుకోవలెను. మన ఆరాధనలు ఎట్లున్నవని మనము చూడవలెను. మన నమాజుల స్థాపన ఎట్లున్నది. మన మాటలు, పనులు అన్యారాధనతో దూరమున్నవా లేవా, మన త్యాగముల ప్రామాణికములెట్లున్నవి, మన విధేయత ప్రామాణికములెట్లున్నవి? అల్లాహ్ తఆలా అతని ప్రవక్త ఆశించిన విధముగా మనము ఆయా ప్రమాణములను పొందుచున్నామా లేదా? ఈ కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమ సంస్థలో చేరిన వారి పట్ల ఆశించుచున్న ప్రమాణములను చేరుకొనుటకు మనము ప్రయత్నించు చున్నామా లేదా. ఆరాధనలు, ప్రార్థనల గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము ఇట్లు గలదు.

హజ్రత్ అబూహురైర (రజి) ఇలా ఉల్లేఖించిరి: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. ప్రళయ దినమున అన్నిటి కంటే ముందు నమాజ్ గురించి ప్రశ్నించబడును. ఇది ఒప్పుగా తేలినచో అతడు సఫలమగును. అతడు మోక్షము పొందును. ఈ లెక్క సరిగా లేనిచో అతడు విఫలమై, నష్టము పొందును. ఒకవేళ అతని ఫర్జ్ నమాజ్‌లలో ఏవైన తగ్గుదల ఉన్నచో నా దాసుడు ఏమైన నవాఫిల్ సల్పినాడా లేదా చూడండి అని అల్లాహ్ తాలా ఆదేశించును. ఒకవేళ నవాఫిల్ ఉన్నచో వాటి ద్వారా ఫర్జ్ నమాజ్‌లను పూర్తి చేయమని అల్లాహ్ తాలా ఆదేశించును. ఈ విధముగా అతని ఇతర కార్యముల పరిశీలన జరుగును. వాటని పరీక్షించడం జరుగును. ప్రార్థనకు ఇంతటి ప్రాధాన్యత గలదు. ఇది రమజాన్ మాసం అయినందున ప్రతి ఒక్కరికి నమాజ్‌ల వైపు, మస్జిద్‌ల వైపు ప్రత్యేక శ్రద్ధ ఏర్పడుచున్నది. కాని ఇవి రమజాన్ మాసం వరకే ప్రత్యేకించబడిన అంశాలు కావు. అల్లాహ్ తాలా కేవలం రమజాన్ మాసపు నమాజ్‌లను గూర్చియే ప్రశ్నించదు. పూర్తి జీవితంలో సల్పవలసిన నమాజ్‌లను గూర్చి ప్రశ్నించును. ఇది ఎంతో విచారించ దగిన విషయం.

తన దాసులపై అల్లాహ్ తాలా అమితమైన కరుణను కల్గి ఉన్నాడు. ఫర్జ్ నమాజ్‌లలో ఏవేని తగ్గుదల ఉన్నచో నవాఫిల్ ద్వారా వాటిని పూర్తి చేయును. మానవ స్వభావం వలన మానవునిలో కూడ ఆటుపోట్లు ఏర్పడుతుంటాయి. కొన్ని సందర్భాలలో వాటి హక్కులను చెల్లించనిచో జీవితంలో ఆచరించిన నవాఫిల్ ద్వారా అల్లాహ్ తాలా ఆయా ఫర్జ్‌లను పూర్తి చేయును.

మరొక ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించినట్లు నేను విన్నానని హజ్రత్ జాబిర్ రజియల్లాహు అన్‌హు ఉల్లేఖించిరి. నమాజును వీడిన వ్యక్తి అన్యారాధన, అవిశ్వాసమునకు దగ్గరగును. ఇది చాలా భయానక స్థాయి. అల్లాహ్ తఆలాకు అతి అయిష్టమైనది అన్యారాధన. అన్యారాధనను అల్లాహ్ తఆలా క్షమించదు. ఇటువంటి నేరమునకు పాల్పడి మనము అల్లాహ్ తఆలా బహుమానమైన ఖిలాఫత్‌తో ప్రయోజనము పొందగలమా. పొందనే పొందలేము.

నమాజ్ ఎట్లుండవలెను, దీని వాస్తవికత ఏమిటి, స్ఫూర్తి ప్రమాణమేమిటి అను విషయమును తెలుపుచు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

కొందరు మస్జిదులకు కూడ వస్తారు, నమాజులు కూడ చదువుతారు, ఇస్లాం ఇతర సూత్రములను కూడ పాటిస్తారు. కాని అల్లాహ్ తఆలా సహాయ, సహకారము వారికి లభించదు. వారి ప్రవర్తనలు, అలవాట్లలో ఎటువంటి స్పష్టమైన మార్పు కనిపించదు. నమాజ్ సల్పువారి అలవాట్లలలో, అభిరుచులలో ఒక స్పష్టమైన మార్పు రావలెను. ఫలితముగా వారి నమాజ్‌లు నామమాత్రమైనవి గావని తెలయును.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9 Thursday, 09 - 16 MAY - 2024 Issue No 19 - 20

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

ఎందుకనగా దైవాదేశములను పాటించుట ఒక బీజము వలె వుండును. దాని ప్రభావము ఆత్మ, బీజము వలె ఉండును, కావున దాని ప్రభావం ఆత్మపై పడును. ఏ విధముగానైతే విత్తనమును విత్తినచో అది ముందుగా మొలకెత్తి ఆ తరువాత మొక్కగా మారును. అదే విధముగా మన ఆత్మపై, శరీరముపై మన ఆలోచనల, ఆచరణల బాహ్యా ప్రభావం తప్పకుండా పడును. ఒక వ్యక్తి పంటను విత్తినప్పుడు ఎంతో కష్టపడి విత్తనములు విత్తును. ఒకవేళ ఒకటి రెండు నెలలలో ఆ పంటకు పూత వంటివి రానిచో ఆ విత్తనాలు నాసిరకమైనవని అర్థమవుతుంది. ఆరాధనల స్థితి కూడ ఇలాగే ఉండును. ఒక వ్యక్తి దేవున్ని ఏకేశ్వరుడని విశ్వసించినప్పుడు, నమాజ్‌లు సల్పినప్పుడు, ఉపవాసములు పాటించినప్పుడు చూడడానికి దైవాదేశములను తూచ తప్పకుండా పాటించునట్లు కనిపించునప్పుడు దేవుని సహాయ సహకారములు అతనికి లభించనప్పుడు అతడు విత్తిన విత్తనం నాసిరకమైనదని భావించవలెను. కావున ఈ విషయాన్ని మనము ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. తమ ఆచరణల, తమ నడవడికల నత్ప్రవర్తనల ద్వారా అల్లాహ్ సామీప్యనంను పొందుటకు ఎల్లప్పుడు కృషి చేయవలెను. ఒకవేళ మనలో పరివర్తనం వస్తున్నచో మన నమాజ్‌లు మనకు లాభమును చేకూర్చుతున్నాయి. మనము అల్లాహ్ సామీప్యంనకు దగ్గరవుచున్నామని అర్థం. ఒకవేళ బాహ్యా పరిణామాలలో మార్పులు లేకున్నచో మన నమాజ్‌లు మనకు ఎలాంటి ప్రయోజనంను చేకూర్చడం లేదని అర్థం. అంతేగాక మనము దేవుని సామీప్యం నుండి దూరముగా ఉన్నామని అర్థం.

నమాజ్ వాస్తవికతను తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నమాజ్ వాస్తవానికి దుఆయే. దైవ స్మరణ, దైవ వైభవము, దైవ పవిత్రత, క్షమాపణ, దురూద్‌తో పాటు అతి వినయముతో కొనసాగును. మీరు నమాజ్ చదివినప్పుడు అజ్ఞానుల వలే కేవలం మీరు అరబీ భాషలోనే దుఆలు చేయకుము. అనగా అరబీ భాష మీ మాతృ భాష కాదు. అరబీ అర్థం కానివారు కేవలం అరబీ పదాలనే ఉచ్చరిస్తూ కూర్చోకండి. ఎందుకనగా అలా చేసినచో హృదయ పరివర్తనం జరుగదు. దుఆ చేయువారి హృదయం పరివర్తనం చెందు విధముగా వారి హృదయం పరివర్తనం చెందదు. అందుకు గల కారణం వారి దుఆలు, వారి నమాజ్‌లు కేవలం నామ మాత్రమమై ఉండును. వాటిలో ఎలాంటి వాస్తవికత ఉండదు. కాని మీరు నమాజ్ సల్పునప్పుడు కేవలం దైవ శాసనము ఖుర్ఆన్, ప్రవక్త వాక్కులు అయిన నిర్ణీత దుఆలను యాచించుము, వాటిని అర్థం చేసుకొనుము. వాటి భావాన్ని గుర్తుంచుకొనుము. తద్వారా మీ మనస్సుపై కూడ వాటి ప్రభావం పడును. తరువాత ఇతర దుఆలన్ని తమ భాషలో వినమ్రతతో యాచించుము. తద్వారా ఈ వినయము, యాచన మీ హృదయమును ప్రభావితం చేయును. కొందరు స్వయముగా కొన్ని దుఆలను సిద్ధం చేసుకున్నారు. ఇతరుల దుఆలను గుర్తు చేయడం జరుగుతుంది. మరల వారిట్లనిరి. మీరు మీ ఇతర దుఆలను మీ మాతృ భాషలోనే మనస్సు చలించునట్లుగా యాచించుము. ఫలితముగా మీ హృదయాలపై అట్టి వినయ, విధేయత ప్రభావం చూపును. మరల వారిట్లు తెల్పిరి: నమాజ్‌లో ఎంతటి వైభవము గలదనగా దీని వలన ఆకాశము మానవుని పై వాలును. అల్లాహ్ సామీప్యము లభించును. నమాజ్‌ను పూర్తి నియమములతో పాటించు వాడు నేను చనిపోయినానని భావించును. అతని ఆత్మ కరిగిపోయి దైవ ఆస్థానములో పడిపోవును. ఏ గృహములో ఇటువంటి నమాజ్ సలుపబడునో ఆ గృహము ఎన్నటికి నాశనము కాదు.

హదీసులలో ఈ విధముగా గలదు. ఒకవేళ నూహ్ (అ) కాలములో నమాజ్ ఉన్నచో వారు ఏనాడు నాశనమయ్యేవారు కాదు. మరల వారిట్లు తెల్పిరి. హజ్ యాత్ర కూడ నిబంధనతో కూడి ఉన్నది. కొన్ని నిబంధనల ప్రకారం హజ్ యాత్ర చేయడం జరుగుతుంది. అందరిపై ఈ సూత్రమును విధిగావించబడలేదు. అదే విధముగా ఉపవాస దీక్షను కొనసాగించుటకు నిబంధనలు గలవు. అనగా అనారోగ్యులు, ప్రయాణికులపై ఇది విధిగావించబడలేదు. ప్రయాణికులు తరువాత రోజులలో పూర్తి చేయవచ్చును. కాని కొందరు అనారోగ్యులు శాశ్తముగా ఉపవాస దీక్షను పాటించు శక్తి కల్గి ఉండరు. జకాత్ కూడ నిబంధనతో కూడి ఉన్నది. ధనము ఉన్న వారే జకాత్ చెల్లించ వలసి ఉండును. కాని నమాజ్‌కు ఎలాంటి నిబంధన లేదు. మిగితా సూత్రములన్ని సంవత్సరానికి ఒక్కసారియే విధి గావించబడినవి. కాని నమాజ్ మాత్రం ప్రతి రోజు 5 పర్యాయములు విధిగావించబడినవి. అందుకే పూర్తి శ్రద్ధతో నమాజ్ సల్పనప్పుడు దాని శుభములు కూడ మనకు లభించవు. వాటి నుండి చేకూరవలసిన ప్రయోజనం చేకూరదు. అనగా నమాజ్‌ల నుండి. అంతేగాకుండా మీరు నాతో చేసిన బైఅత్ కూడ ఎలాంటి ప్రయోజనంను చేకూర్చదు. కావున మనము పొందవలసిన ప్రామాణికము ఇది.

అన్యారాధన నుండి దూరముండుమని అల్లాహ్ తఆలా మరల ఆదేశించెను. దీని గురించి ఒక కథనము గలదు. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు తమ సమాజములో అన్యారాధన గురించి అనుమానముండెను.ఒక హదీస్‌లో ఈ విధముగా గలదు. అబాదా బిన్ నశ్యా షదాద్ బిన్ ఓస్‌ను గూర్చి ఇలా విధముగా తెలిపెను. వారు రోధించసాగిరి. మీరు ఎందుకు రోదించుచున్నారని వాస్తవమును అడిగి తెలుసుకోగా, వారు ఇలా సమాధానమిచ్చిరి. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద విన్న ఒక విషయం నాకు గుర్తుకు వచ్చినది. అందుకోసమే నేను రోదించసాగాను. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పుచుండగా విన్నాను. నేను నా సమాజంను గూర్చి అన్యారాధన మరియు లోగుట్టు కోరికలను గూర్చి భయపడుచున్నాను. అందుకు నేను ఓ రసూలుల్లాహ్! నీవు మీ తరువాత మీ సమాజం అన్యారాధనకు అలవాటునా అని ప్రశ్నించితిని. అందుకు హుజూర్ సల్లల్లాము అలైహి వసల్లం అవునని సమాధానమిచ్చిరి. ఆఁ నా సమాజం సూర్య చంద్రులను, నక్షత్రాలను, రాళ్ళను వంటి వాటిని పూజించదు కాని తమ ఆచరణలను ఇతరులకు చూపించుటకు చేయుదురు. మోసం చేయుదురు. కల్పితాలు అధికమైపోవును. నాటకీయ పరిణామములు ఏర్పడును. తమ ఆచరణలలో, కోరికలలో రహస్యముండును. ఒకవేళ వారిలో ఎవరైనా ఉపవాసదీక్షను పాటిస్తూ ఉదయంను పొందినచో ఒకవేళ అతనికి ఆ ఉదయపు వేళ ఏదేని మనోవాంచ ప్రేరేపించినచో అతడు అట్టి వాంచ కోసం ఉపవాస దీక్షను విడనాడి తన వాంచను తీర్చుకొనుటకు ప్రాధాన్యత నిచ్చును. ఉపవాసదీక్ష గురించి ఏ మాత్రం ఆలోచించడు. చూడడానికి ఉపవాస దీక్షను పాటిస్తున్నవాడుగా ఉండును. గత జుమా ప్రసంగంలో నేను ఇలాంటి ఒక సంఘటనను గూర్చి వివరించాను. తల్లిదండ్రుల కోసం ఉపవాస దీక్షను పాటించెదరు. మధ్యాహ్నవేళ హోటల్‌లో భోజనం చేయుదురు. సాయంత్రం నిక్షేపంగా కుటుంబ సభ్యులతో కలసి కూర్చొని ఇఫ్తార్ చేయుదురు. వారిని మించిన ఉపవాసకులు ఎవరు లేనట్లుగా వారు నటించెదరు. ఇది కొందరి పరిస్థితి. ఇక్కడి పత్రికల వారు కూడ ఇలాంటి వారిని గూర్చి వ్యాసాలు ప్రచురిస్తాయి. ఇది చాలా భయంకరమైన పరిణామం. ఒకవేళ మనము క్షుణ్ణముగా పరిశీలించినచో లోగుట్టు అన్యారాధనకు అనేక అంశాలు మన ముందుకు వచ్చును. మన మనోవాంచల వలనే కొన్ని సందర్భాలలో మన నమాజ్‌లు మన నుండి దూరమైపోతుంటాయి. మన ఉపవాసాలు కూడ ప్రాపంచిక సాకుల వలన మిగిలిపోతుంటాయి. ఒక నవయువకుడు నన్ను కలసి ఈ విధముగా తెలిపెను. నేను పిజా వ్యాపారం చేస్తుంటాను. కావున పిజా రుచిని నేను తప్పకుండా చూడవలసి ఉంటుంది. అందుకోసమే నేను ఉపవాసం ఉండలేక పోవచున్నాను. లేదా కొన్ని ఉపవాసాలను విడిచి పెట్టవలసి ఉంటుంది. ఇలాంటి వారి కొరకు ఇన్నాలిల్లాహి చదవడం తప్ప మరేమి చేయలేము. అహ్మదీయులమైన మన నుండి ఇలాంటి తప్పిదాలు జరుగకూడదు. ఇలాంటి విషయాలు విన్నప్పుడు వారికి ఏ విధమైన ఆలోచనలు వస్తాయో తెలియదు గాని నాకు మాత్రం చాలా సిగ్గుగా అనిపిస్తుంది. అల్లాహ్ తాలా అనుగ్రములను పొందగలమనే వాగ్దానము చేయుచున్నారు కాని అతని ఆదేశాలను ఆచరించుటలో వెనుకడుగు వేచున్నారు. ఇలా ఉన్నచో వారి వాగ్దానములు అసత్యమైనవి ఉండును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లనెను. وَيَغْفِرُ مَا دُوْنَ ذٰلِكَ అనగా ప్రతి పాపము క్షమించబడును. కాని అన్యారాధన క్షమించబడదు. కనుక అన్యారాధన నుండి దూరముండుము. దానిని నిషేధిత వృక్షముగా భావించుము.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz